# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 260, | పేజీలు -12 | ఆదివారం - 27 - జూలై - 2025 | వెల రూ.2/-

PUBLISHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,





### రష్యా చమురుపై ఈయూ ఆంక్షలు...
## భారతీయ షిప్పింగ్ కంపెనీలపై ఎఫెక్ట్ !

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం

రష్యాను ఆర్థికంగా బలహీనపరిచేందుకు ఈయూ చర్యలు

రష్యాను ఏకాకిని చేయాలనే ప్రయత్నం

## థాయిలాండ్ తో ఘర్షణ...
## కాల్పుల విరమణకు పిలుపునిచ్చిన కాంబోడియా




థాయిలాండ్, కంబోడియా మధ్య ఘర్షణలు

కంబోడియాలో 13 మంది, థాయిలాండ్ లో 15 మంది మృతి

ఇరు దేశాల మధ్య రాకెట్ దాడులు, ఫిరంగి కాల్పులు

ఐక్యరాజ్యసమితిలో వాడీవేడిగా చర్చ

## విద్యార్థుల ఆత్మహత్యలపై కదిలిపోయిన సుప్రీంకోర్టు..

### నివారణకు సంచలన మార్గదర్శకాలు




- దేశంలోని ప్రతి 100 ఆత్మహత్యలలో 8 మంది విద్యార్థులు
- ఆత్మహత్యల నివారణకు 15 సమగ్ర మార్గదర్శకాలు విడుదల చేసిన సుప్రీంకోర్టు
- ఎన్‌సీఆర్బీ 2022 డేటా ఆధారంగా జారీ
- విశాఖపట్నంలో 'నీట్' విద్యార్థి ఆత్మహత్యపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశం

### గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు..
## ప్రమాణ స్వీకారం




గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రి వర్గ సభ్యుల సమక్షంలో బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ఆయనతో ప్రమాణం

## అత్యంత విశ్వసనీయ
# నేతగా ప్రధాని మోదీ

## PM Modi Remains
### The Most Trusted Leader in The World

'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే

ఈ సర్వేలో అత్యంత విశ్వసనీయ నేతగా మోదీకి అగ్రస్థానం

మోదీకి దాదాపు 75 శాతం మంది మద్దతు

ఈ జాబితాలో దక్షిణ కొరియాకు చెందిన లీ జే-మ్యుంగ్ కు రెండో స్థానం




ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీకి మరో అరుదైన గుర్తింపు లభించింది. ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ నేతగా ఆయన నిలిచారు. 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో భారతీయులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నేతగా ప్రధాని మోదీ మొదటిస్థానంలో నిలిచారు. దాదాపు 75 శాతం మంది మద్దతుతో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా మోదీ ప్రపంచ జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఈ విషయాన్ని బీజేపీ నేత అమిత్ మాలవీయ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడిస్తూ మిగతా..2లో




### వారికి ఈ దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది..

కార్గిల్ అమరవీరులకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాళులు

కార్గిల్ యుద్ధం జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు

కార్గిల్ అమరవీరులకు నివాళు లర్పిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ట్వీట్

యుద్ధంలో వారి త్యాగం, మన సాయుధ దళాల అచంచల సంకల్పానికి నిదర్శనమన్న రాజ్‌నాథ్




### తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు

### బ్రాండ్ ఏపీ ప్రమోషన్ ద్వారా
# పెట్టుబడుల సాధనే లక్ష్యం




సింగపూర్ వెళుతున్న సీఎం చంద్రబాబు బృందం

చంద్రబాబు వెంట లోకేశ్, నారాయణ, టీజీ భరత్

ఐదు రోజుల పాటు సింగపూర్ లో పర్యటన

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం (జులై 26) రాత్రి 11 గంటలకు హైదరాబాద్ నుంచి సింగపూర్ పయనం అయ్యారు. ఈ పర్యటనలో సీఎం చంద్రబాబు వెంట మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, పి.నారాయణ, ఉన్నతాధికారులు కూడా పాల్గొంటారు. బ్రాండ్ ఏపీ ప్రమోషన్ ద్వారా పెట్టుబడుల సాధన కోసం చంద్రబాబు బృందం సింగపూర్ లో 5 రోజుల పాటు పర్యటించనుంది. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రముఖ సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు, ఇండస్ట్రియలిస్టులతో భేటీ కానున్నారు. సింగపూర్ లో తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమానికి కూడా చంద్రబాబు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి సింగపూర్, మలేషియా, ఇండోనేషియాలోని తెలుగు పారిశ్రామికవేత్తలు హాజరుకానున్నారు. ఫిలిప్పీన్స్, థాయ్ లాండ్ నుంచి కూడా వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నారు. మిగతా..2లో




### మరింతగా దిగజారిన ఏపీ ఆర్థిక స్థితి..
## వైఎస్ జగన్ ఆందోళన

ఆదాయాలు లేకపోగా శరవేగంగా అప్పులు పెరుగుతున్నాయ్




ప్రభుత్వ విధానాలతో ఏపీ అప్పుల్లో కూరుకుపోయింది

మొదటి త్రైమాసికంలో రాష్ట్రంపై ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది




### ఢిల్లీలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఓఎస్డీల పరస్పర దాడి..?

- కర్ణాటక భవన్‌లో సీఎం ప్రత్యేక అధికారి మోహన్ కుమార్, డిప్యూటీ సీఎం శివకుమార్ ఓఎస్డీ మధ్య ఘర్షణ
- తనను షూతో కొట్టాడని శివకుమార్ ఓఎస్డీ ఆరోపణ

### రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే 'తెలంగాణ జాగృతి' ఊరుకోదు: కవిత




లంగాణ యాసను హేళన చేసిన వ్యక్తికి నంది అవార్డు ఇవ్వడాన్ని నిరసించామని వెల్లడి

కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందన్న కవిత

నేర్చుకుంటూ, మార్చుకుంటూ వెళ్లే వాడే నాయకుడు అవుతాడన్న కవిత




### భద్రాచలం వద్ద 32 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం

ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో క్రమంగా పెరుగుతున్న నీటిమట్టం

## 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీకి మరో అరుదైన గుర్తింపు లభించింది. ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ నేతగా ఆయన నిలిచారు. 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో భారతీయులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నేతగా ప్రధాని మోదీ మొదటిస్థానంలో నిలిచారు. దాదాపు 75 శాతం మంది మద్దతుతో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా మోదీ ప్రపంచ జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఈ విషయాన్ని బీజేపీ నేత అమిత్ మాలవీయ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడిస్తూ హర్షం వ్యక్తం చేశారు. "కోట్లకు పైగా భారతీయులచే ప్రేమించబడ్డ, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిచే గౌరవించబడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి మార్నింగ్ కన్సల్ట్ గ్లోబల్ లీడర్ అప్రూవల్ ట్రాకర్‌లో అగ్రస్థానంలో నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక రేటింగ్ పొందిన, అత్యంత విశ్వసనీయ నాయకుడు. బలమైన నాయకత్వం, ప్రపంచ గౌరవం, భారత్ సురక్షితమైన చేతుల్లో ఉంది" అని ఆయన రాసుకొచ్చారు. ఇక, ఈ జాబితాలో దక్షిణ కొరియాకు చెందిన లీ జే-మ్యుంగ్ 59 శాతం మంది మద్దతుతో రెండో స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలే (57 శాతం), కెనడా ప్రధాని మార్క్ కార్నీ (56 శాతం) తర్వాతి స్థానాల్లో నిలిచారు. కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44 శాతంతో ఎనిమిదో స్థానంలో ఉన్నారు.

## ఢిల్లీలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్
# ఓఎస్డీల పరస్పర దాడి..?



కర్ణాటక: కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ల ఓఎస్డీలు ఇటీవల ఢిల్లీలో పరస్పరం దాడి చేసుకున్నట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి మార్పు అంశం కర్ణాటక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రిని అని సిద్ధరామయ్య చెబుతుండగా, కాంగ్రెస్ అధిష్ఠానం ఏం చెబితే అదే తనకు శిరోధార్యం అని డీకే శివకుమార్ చెబుతున్నారు. ఈ సమయంలో మరో కీలక విషయం వెలుగు చూసింది. ఇటీవల ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల ప్రత్యేక అధికారులు పరస్పరం దాడి చేసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. సిద్ధరామయ్య వద్ద ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్న మోహన్ కుమార్ అనే అధికారి తనను షూతో కొట్టినట్లు శివకుమార్ వద్ద పనిచేసే ఓఎస్డీ ఆంజనేయ ఆరోపించారు. షూతో కొట్టి పార్టీ నేతల ముందు తన గౌరవానికి భంగం కలిగించారని, అందుకే అతడిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. మోహన్ కుమార్ గతంలోనూ పలువురు ఉన్నతాధికారులతో దురుసుగా ప్రవర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని రెసిడెంట్ కమిషనర్ ఇమ్‌కోంగ్ల జమీర్ వెల్లడించారు. ఆంజనేయనే తనతో దురుసుగా ప్రవర్తించారని సీఎం ఓఎస్డీ మోహన్ కుమార్ ఆరోపిస్తున్నారు. ఆయనే తన ఛాంబర్‌లోకి వచ్చి బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. అయితే ఈ ఘర్షణకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని కార్యాలయంలోని ఔట్ సోర్సింగ్ సిబ్బంది తొలగించినట్లుగా తెలుస్తోంది. ఇరువురు అధికారుల మధ్య జరిగిన ఘర్షణ అంశం తన దృష్టికి రాలేదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. ఏం జరిగిందో పూర్తి వివరాలు తెలుసుకున్నాక మాట్లాడుతానని తెలిపారు.

# మరింతగా దిగజారిన ఏపీ ఆర్థిక స్థితి.. వైఎస్ జగన్ ఆందోళన

తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలనలో దిగజారిన ఆర్థిక పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారిందని గణాంకాలతో సహా పేర్కొన్నారాయన.

కాగ్ విడుదల చేసిన మంత్లీ కీ ఇండికేటర్ ప్రకారం.. రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం ప్రమాదంలో ఉందని వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు. ఆ నివేదికలో.. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ వనరులు (పన్నులు, పన్నేతర ఆదాయాలు) అత్యంత మందగమనం చూపించాయని అన్నారాయన. జీఎస్టీ, సేల్స్ టాక్స్ ఆదాయాలు గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే తక్కువగా ఉన్నాయని తెలిపారు.

ఆదాయాలు లేకపోగా శరవేగంగా అప్పులు పెరుగుతున్నాయ్

ప్రభుత్వ విధానాలతో ఏపీ అప్పుల్లో కూరుకుపోయింది, మొదటి త్రైమాసికంలో రాష్ట్రంపై ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది, ఏపీలో ఆర్థిక స్థిరత్వం, నిర్వహణ సరిగా లేదేలేదు

విభజనతో మొదలైన సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది, ఏపీలో అవినీతి విపరీతంగా పెరిగిపోయింది, ఖజానాకు రావాల్సిన ఆదాయం రాకుండా పోతోంది, , పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయం తగ్గిపోయింది, గతేడాది మొదటి త్రైమాసికంతో పోలిస్తే ఈ ఏడాది.. జీఎస్టీ ఆదాయాలు, అమ్మకపు పన్ను ఆదాయాలు తక్కువగా ఉన్నాయి, కొన్ని శాఖల్లో అత్యంత అధ్వాన్నమైన వృద్ధిరేటు ఉంది, రాష్ట్ర సొంత ఆదాయాలు కేవలం 3.47 శాతం మాత్రమే పెరిగాయి, కేంద్రం నుంచి వచ్చే ఆదాయాలతో సహా మొత్తం ఆదాయాలు 6.14 శాతం మాత్రమే పెరిగింది, అప్పులు మాత్రం మూడు నెలల్లో ఏకంగా.. 15.61శాతం వేగంతో పెరిగాయి, ఇది ఏపీపై ఆర్థిక ఒత్తిడికి సంకేతం అని జగన్ అన్నారు. అలాగే.. చంద్రబాబు ప్రభుత్వం ఖర్చులు, సొంత ఆదాయాలపై కాకుండా అప్పులపై ఆధారపడుతున్నాయని, ఇది ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదకరంగా మారిందని జగన్ అభిప్రాయపడ్డారు.

వైఎస్సార్‌సీపీ హయాంలో అప్పులపై చంద్రబాబు చేసిన తప్పుడు లెక్కల ప్రచారం(రూ.14 లక్షల కోట్లంటూ..) గురించి తెలిసిందే. అంతేకాదు.. ఆ సమయంలో ఏపీ మరో శ్రీలంక అయిపోతోందంటూ గగ్గోలు పెట్టారాయన. అయితే మొత్తంగా జగన్ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో చేసిన అప్పులు రూ.3,39,580 కోట్లు మాత్రమేనని కూటమి ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. ఇంకోవైపు.. ప్రతీ మంగళవారాన్ని అప్పుల వారంగా మార్చేసుకున్న చంద్రబాబు, కేవలం 12 నెలల్లోనే 1,37,546 లక్షల కోట్ల అప్పు చేయడం విశేషం.

## బ్రాండ్ ఏపీ ప్రమోషన్ ద్వారా
# పెట్టుబడుల సాధనే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి



ఫిలిప్పీన్స్, థాయ్ లాండ్ నుంచి కూడా వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఏపీ ఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి 1,500 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ భారీ సదస్సుకు సింగపూర్ లోని వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఏపీ నిరుద్యోగ యువతకు దేశంలోనే కాకుండా వివిధ దేశాల్లో ఉద్యోగ అవకాశాలపై ఈ సదస్సులో చర్చించనున్నారు. వివిధ దేశాల తెలుగు వారిని ఏపీ అభివృద్ధిలో భాగస్వాములను చేయడంపై చర్చించనున్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలుగు పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలను సీఎం చంద్రబాబు కోరనున్నారు. పలు దేశాలకు ఏపీ నుంచి ఎగుమతులను పెంచడానికి ఎన్నారైల ద్వారా ప్రణాళికలపై చర్చించనున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలపై చర్చించనున్నారు. సీఎం చంద్రబాబు బృందం సింగపూర్ పర్యటనలో భాగంగా... స్పోర్ట్స్, పోర్ట్స్ సహా వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను సందర్శించనున్నారు.

## రష్యా చమురుపై ఈయూ ఆంక్షలు...
# భారతీయ షిప్పింగ్ కంపెనీలపై ఎఫెక్ట్ !

రష్యా-ఉక్రెయిన్: యూరోపియన్ యూనియన్ (ఈయూ) రష్యా చమురుపై విధించిన ఆంక్షలు భారతీయ షిప్పింగ్ కంపెనీలపైనా, భారతీయ నౌకా కెప్టెన్లపైనా ప్రభావం చూపుతున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)కి చెందిన ఇంటర్‌షిప్పింగ్ సర్వీసెస్ హబ్ అనే షిప్పింగ్ కంపెనీకి చెందిన భారతీయ విభాగం ఈ ఆంక్షల వల్ల ప్రభావితమైంది. అంతేకాకుండా, క్రూడ్ ఆయిల్ ట్యాంకర్ కెప్టెన్ అభినవ్ కమల్‌పై కూడా ఈ ఆంక్షలు దెబ్బ పడింది. రష్యా క్రూడ్ ఆయిల్ లేదా పెట్రోలియం ఉత్పత్తులను రవాణా చేసే నౌకలకు కెప్టెన్ అభినవ్ కమల్ మెటీరియల్, సాంకేతిక మరియు ఆర్థిక సహాయం అందించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి ఈయూ ఆంక్షలు ఎదుర్కొన్న ఏకైక భారతీయ పౌరుడు ఆయనే. ఇక, ఇంటర్‌షిప్పింగ్ సర్వీసెస్ హబ్ సంస్థ రష్యన్ వ్యాపార కార్యకలాపాల్లో పాల్గొన్న నౌకలకు ఆశ్రయం కల్పించిందని ఆరోపణలు ఎదుర్కొంటోంది. యూరోపియన్ యూనియనేతర సంస్థలు ఇప్పటికీ ఇంటర్‌షిప్పింగ్ సర్వీసెస్ హబ్‌తో వ్యాపారం చేయగలిగినప్పటికీ, ప్రపంచ సముద్ర రంగం మరియు యూరోపియన్ యూనియన్‌ల మధ్య విస్తృత సంబంధాల కారణంగా కెప్టెన్ కమల్ గణనీయమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ ఆంక్షల కారణంగా అతను ఈయూ అనుబంధ నౌకలకు సేవలను అందించడం లేదా స్వీకరించడం కుదరదు. ఈయూ ఆంక్షలు నయారా ఎనర్జీ లిమిటెడ్ అనే భారతీయ రిఫైనరీ కార్యకలాపాలపై కూడా ప్రభావం చూపడం ప్రారంభించాయి. ఈ రిఫైనరీలో రష్యన్ సంస్థ రోస్‌నెఫ్ట్ కి 49.13 శాతం వాటా ఉంది. షిప్పింగ్ ఆపరేటర్లు నయారా ఎనర్జీతో ఉత్పత్తుల ఎగుమతులు మరియు ముడి చమురు దిగుమతులకు సహకరించడానికి వెనుకాడటంతో, కొన్ని రవాణాలు రద్దయ్యాయి. అయితే, భారతదేశం ఇతర దేశాలు విధించిన ఏకపక్ష ఆంక్షలను ఇప్పటికీ తిరస్కరిస్తోంది.

## రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే
## 'తెలంగాణ జాగృతి' ఊరుకోదు: కవిత

కుత్బుల్లాపూర్: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నట్లు చెప్పారు. కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని అన్నారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించుకోవడమే లీడర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. "ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి. తల్లి గర్భంలో నుంచి ఎవరూ నాయకత్వ లక్షణాలతో పుట్టరు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందుకెళ్లేవాడే నాయకుడవుతాడు తప్ప.. మూస పద్ధతిలో కొనసాగేవాడు నాయకుడు కాలేడు. సామాజిక స్పృహ కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ 11 స్థానంలో ఉందని ఓ సర్వేలో తేలింది. తోటివారి గోప్యతకు, మర్యాదకు భంగం వాటిల్లకుండా పదునైన విమర్శలు చేయడం నేర్చుకోండి. పక్కవాడిని తిడుతున్నారంటే కంటెంట్ లేనట్లు అర్థం. మహాత్మాగాంధీ ఎప్పుడూ ఎమ్మెల్యేగానో, ఎంపీగానో లేరు. కానీ, ఇప్పటికీ ఆయన్ని గుర్తు చేసుకుంటాం. తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరికి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉంది. సాంస్కృతిక నేపథ్యం లేకుండా ఏ జాతీ మనుగడ సాధించలేదు. సాంస్కృతిక నేపథ్యం లేని జాతి.. పునాది లేకుండా కట్టిన బిల్డింగ్ లాంటిది. తెలంగాణ జాతికి అద్భుతమైన నేపథ్యం ఉంది. దానిని పరిరక్షించేందుకే 'జాగృతి' పని చేస్తుంది. తెలంగాణ ఉద్యమ కాలంలో యాసను అవహేళన చేసిన ఓ వ్యక్తికి నంది అవార్డు ఇవ్వడాన్ని నిరసించిన ఒకే ఒక సంస్థ తెలంగాణ జాగృతి. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యక్తులైనా, ఎంత పెద్ద సమస్య అయినా ఎదురొడ్డి నిలిచిన సంస్థ ఇది. తెలంగాణ రాకముందు రాష్ట్రం కోసం పని చేశాం. వచ్చిన తర్వాత ప్రజల అభివృద్ధి కోసం పని చేశాం. రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే తెలంగాణ జాగృతి ఊరకోబోదు" అని కవిత అన్నారు.

# థాయిలాండ్ తో ఘర్షణ... కాల్పుల విరమణకు పిలుపునిచ్చిన కాంబోడియా

ఢిల్లీ: కంబోడియా మరియు థాయిలాండ్ మధ్య సరిహద్దు ప్రాంతంలో జరిగిన ఘర్షణల్లో మృతుల సంఖ్య పెరుగుతుండడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఈ నేపథ్యంలో కంబోడియా తక్షణ కాల్పుల విరమణకు పిలుపునిచ్చింది. కంబోడియా తక్షణ మరియు బేషరతు కాల్పుల విరమణను కోరుతోందని, దీర్ఘకాలంగా కొనసాగుతున్న వివాదానికి శాంతియుత పరిష్కారం కోసం చూస్తోందని ఆ దేశ వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఘర్షణలు ప్రాథమికంగా ప్రెయా విహార్ మరియు ప్రసాత్ తా మ్యూన్ థామ్ దేవాలయాల చుట్టూ కేంద్రీకృతమయ్యాయి, ఇరు దేశాలు పరస్పరం రాకెట్లు మరియు ఫిరంగి దాడులు చేసుకున్నాయి. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ఈ ఘర్షణలపై చర్చ జరగ్గా... కంబోడియా విచక్షణారహిత మరియు అమానవీయ దాడులు చేసిందని థాయిలాండ్ ఆరోపించింది. అయితే, కంబోడియా రాయబారి థాయిలాండ్ వాదనను తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. తాము సంయమనం పాటిస్తున్నామని, దౌత్య మార్గాల ద్వారానే సమస్య పరిష్కారం కావాలని కోరుకుంటున్నామని నొక్కి చెప్పారు. ఘర్షణల కారణంగా కంబోడియాలో ఎనిమిది మంది సైనికులతో సహా కనీసం 13 మంది మరణించారు. 35,000 మందికి పైగా ప్రజలు తమ ఇళ్లను వదిలి వెళ్ళవలసి వచ్చింది. థాయిలాండ్‌లో 15 మంది మరణించారు... 46 మంది గాయపడ్డారు. సరిహద్దు ప్రాంతాల నుంచి 138,000 మందికి పైగా ప్రజలను తరలించారు. మే నెలలో కంబోడియా సైనికుడు చంపబడిన తర్వాత చెలరేగిన ప్రస్తుత సంక్షోభం, సుదీర్ఘకాలంగా సాగుతున్న వివాదానికి కొనసాగింపు అని చెప్పాలి. 2008 మరియు 2011 మధ్య గతంలో కూడా ఘోరమైన ఘర్షణలు జరిగాయి. 11వ శతాబ్దపు ప్రెయా విహార్ హిందూ దేవాలయంపై కంబోడియా సార్వభౌమత్వాన్ని 1962 అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు ధృవీకరించినప్పటికీ, అది వివాదానికి కేంద్ర బిందువుగా ఉంది.

## విద్యార్థుల ఆత్మహత్యలపై కదిలిపోయిన సుప్రీంకోర్టు..
# నివారణకు సంచలన మార్గదర్శకాలు

ఢిల్లీ: దేశంలోని విద్యా సంస్థల్లో ఆందోళనకరంగా పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టేందుకు సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, మద్దతు అందించేందుకు ఉద్దేశించిన 15 సమగ్ర మార్గదర్శకాలను సర్వోన్నత న్యాయస్థానం తాజాగా జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు స్కూళ్లు, కళాశాలలు, కోచింగ్ సెంటర్లు, విశ్వవిద్యాలయాలు, శిక్షణ అకాడమీలు, హాస్టళ్లు సహా అన్ని విద్యా సంస్థలకూ వర్తిస్తాయి. విద్యా ఒత్తిడి, పరీక్షల భయం, సంస్థాగత మద్దతు లోపం వల్లే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

తప్పనిసరి మానసిక ఆరోగ్య కౌన్సెలింగ్

"విద్యా సంస్థల్లో తప్పనిసరి మానసిక ఆరోగ్య కౌన్సెలింగ్, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలు, నియంత్రణ పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి" అని సుప్రీంకోర్టులోని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా బెంచ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా "పరీక్షల సమయంలో, విద్యా సంవత్సరం మార్పు సమయంలో చిన్న బ్యాచ్‌లకు ప్రత్యేక కౌన్సెలర్లు లేదా మెంటార్లను నియమించాలి. వారు గోప్యంగా మద్దతును అందించాలి" అని కోర్టు ఉద్ఘాటించింది.

కీలక మార్గదర్శకాల వివరాలు:

సుప్రీంకోర్టు జారీ చేసిన 15 మార్గదర్శకాలలో ముఖ్యమైనవి:

మానసిక ఆరోగ్య శిక్షణ: బోధన, బోధనేతర సిబ్బంది అందరూ సంవత్సరానికి రెండుసార్లు తప్పనిసరి మానసిక ఆరోగ్య శిక్షణ పొందాలి. ఈ శిక్షణలో మానసిక సహాయం, ఒత్తిడి సంకేతాల గుర్తింపు, స్వీయ-హాని సందర్భాల్లో స్పందన, సరైన సహాయానికి రిఫరల్ ప్రక్రియలపై దృష్టి ఉంటుంది. వివక్ష రహిత విధానం: విద్యార్థులతో సున్నితంగా, సమగ్రంగా వ్యవహరించేలా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. ఫిర్యాదుల కమిటీ: లైంగిక వేధింపులు,



ర్యాగింగ్, ఇతర ఫిర్యాదులను పరిష్కరించేందుకు అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలి. బాధిత విద్యార్థులకు తక్షణమే మానసిక-సామాజిక మద్దతు అందించాలి. సెన్సిటైజేషన్ కార్యక్రమాలు: తల్లిదండ్రులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులకు మానసిక ఆరోగ్య సాక్షరత, భావోద్వేగ నియంత్రణ, జీవన నైపుణ్యాలను విద్యా కార్యకలాపాల్లో భాగంగా చేర్చాలి. సూసైడ్ హెల్ప్‌లైన్: టెలి-మానస్ వంటి జాతీయ సూసైడ్ హెల్ప్‌లైన్ నంబర్లను హాస్టళ్లు, తరగతి గదులు, సాధారణ ప్రాంతాలు, వెబ్‌సైట్లలో పెద్ద అక్షరాలతో స్పష్టంగా ప్రదర్శించాలి.

వెల్‌నెస్ రికార్డులు: విద్యార్థుల మానసిక ఆరోగ్య రికార్డులను అత్యంత గోప్యంగా నిర్వహించాలి.

ఎన్‌సీఆర్బీ డేటా ఆధారంగా..

ఈ మార్గదర్శకాలు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్బీ) 2022 డేటా ఆధారంగా జారీ చేయబడ్డాయి. 2022లో దేశవ్యాప్తంగా నమోదైన 1,70,924 ఆత్మహత్యలలో 13,044 విద్యార్థులవి. అంటే ప్రతి 100 ఆత్మహత్యలలో 8 మంది విద్యార్థులు ఉన్నారని ఎన్‌సీఆర్బీ నివేదించింది. 2001లో ఈ సంఖ్య 5,425గా ఉండగా, 2022లో 2,248 మంది విద్యార్థులు పరీక్షలలో విఫలమైన కారణంగా ఆత్మహత్య చేసుకున్నారు. ఈ గణాంకాలు విద్యా సంస్థల్లో ఉన్న సిస్టమాటిక్ లోపాలను స్పష్టంగా సూచిస్తున్నాయని కోర్టు పేర్కొంది.

### ఆంధ్రప్రదేశ్ కేసు నేపథ్యం

ఈ చారిత్రాత్మక తీర్పు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో 'నీట్'కు సిద్ధమవుతున్న 17 ఏళ్ల విద్యార్థిని 2023 జూలై 14న ఆత్మహత్య చేసుకున్న కేసు సందర్భంగా వెలువడింది. ఆమె తండ్రి సీబీఐ దర్యాప్తు కోరగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2024 ఫిబ్రవరి 14న ఆ దరఖాస్తును తిరస్కరించింది. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన తండ్రి ఫిర్యాదుతో కోర్టు ఇప్పుడు సీబీఐ దర్యాప్తుకు ఆదేశించింది. సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 , 141 ప్రకారం ఈ మార్గదర్శకాలను జారీ చేసింది. పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభలు తగిన చట్టం రూపొందించే వరకు ఇవి చట్టంగా అమలులో ఉంటాయి. ఈ మార్గదర్శకాలు, సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ రవీంద్ర ఎస్ భట్ నేతృత్వంలోని విద్యార్థుల మానసిక ఆరోగ్య జాతీయ టాస్క్ ఫోర్స్ పనిని మరింత బలపరుస్తాయని కోర్టు తెలిపింది.

## కార్గిల్ విజయ్ దివస్ ..
## అమరవీరులకు వాయుసేన నివాళులు

ఢిల్లీ: కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు భారత వాయుసేన ఘనంగా నివాళులర్పించింది. కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియోను రూపొందించింది. ఆ వీడియోను వాయుసేన తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకుంది. అమరవీరుల ధైర్యం, త్యాగం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొంది. 1999 మే - జులై మధ్య భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. ముజాహిదీన్ల ముసుగులో నియంత్రణ రేఖ దాటి భారత భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన శత్రు సైన్యాలు కార్గిల్‌లో ఖాళీగా ఉన్న కీలక స్థావరాలను వశం చేసుకున్నాయి. వీరి ఆక్రమణను తెలుసుకున్న భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్'ను ప్రారంభించింది. భారత సైన్యం ఎదురుదాడికి పాక్ సైన్యం బెంబేలెత్తి తోకముడిచి పారిపోయింది. పాక్ సైన్యాన్ని తరిమికొట్టినట్లు జులై 26న భారత సైన్యం ప్రకటించింది. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటూ అమరవీరులకు నివాళులర్పిస్తున్నారు.

## 'దేశానికి రక్షణ కల్పించండి..
## మీ సమస్యలతో మేం పోరాడుతాం'

ఢిల్లీ: భారతదేశ చరిత్రలోనే తొలిసారిగా సైనికుల కుటుంబాలకు న్యాయసహాయం అందించనున్నారు. 'నల్సా వీర్ పరివార్ సహాయతా యోజన 2025' పేరుతో ఈ కొత్త కార్యక్రమం ద్వారా భారతీయ సైనికులకు సాయం చేయనున్నారు. సొంత ఊళ్లకు దూరంగా దేశం కోసం సేవలందిస్తున్న సైనికులు, తమ కుటుంబ సభ్యులు కొన్నిసార్లు స్థానికంగా న్యాయపరమైన వివాదాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. దాంతో దేశం కోసం సుదూర ప్రాంతాల్లో పోరాడుతున్న సైనికులు స్వగ్రామాలకు రావడం కష్టంగా మారుతుంది. అలాంటివారికి, తమ కుటుంబ సభ్యులకు న్యాయసేవ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సూర్యకాంత్ శ్రీనగర్‌లో జరిగిన కార్గిల్ విజయ్ దివాస్ సదస్సులో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తర్వాత ఈమేరకు నిర్ణయం తీసుకోవడం సైనికులకు ఎంతో వెసులుబాటు కల్పిస్తుందని నమ్ముతున్నారు. ఈ ఆపరేషన్ సమయంలో సాయుధ దళాలు చేసిన త్యాగాలను చూసి తీవ్రంగా చలించిపోయానని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. న్యాయవ్యవస్థ వారి శ్రేయస్సుకు మరింత ప్రత్యక్షంగా దోహదపడే మార్గాలను అన్వేషిస్తుందన్నారు. అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. సైనికులు విధుల్లో ఉన్నప్పుడు అపరిష్కృత ఆస్తి వివాదాలు, కుటుంబ కలహాలు, భూ సమస్యలు, ఇతర చట్టపరమైన విషయాల నుంచి ఉపశమనం కలిగించేలా న్యాయసేవ అందిస్తారు. సైనికులు వృత్తిపరమైన కారణాలతో కోర్టుకు హాజరు కాలేకపోయినా, కోర్టులో కుటుంబాలకు ప్రాతినిధ్యం వహించడానికి నల్సా రంగంలోకి దిగుతుంది. ఇండియన్ ఆర్మీ, బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, ఐటీబీపీ, ఇతర పారామిలటరీ బలగాలు దీని పరిధిలోకి వస్తారు. ప్యానెల్ లాయర్లు, పారాలీగల్ వాలంటీర్లకు సులభంగా అందుబాటులో ఉండేలా రాష్ట్రాల్లోని సైనిక్ వెల్ఫేర్ బోర్డులను ఏర్పాటు చేస్తారు. కేసు పురోగతిని పర్యవేక్షించడానికి, సకాలంలో పరిష్కారాన్ని నిర్ధారించడానికి వీరు తోడ్పాటు అందిస్తారు.

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తాయని కేటీఆర్ భయపడుతున్నారు: సీఎం రమేశ్

హైదరాబాద్: బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీలో రూ.1,660 కోట్ల రోడ్డు పనులు ఇచ్చారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించడం తెలిసిందే. దీనిపై సీఎం రమేశ్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో తనకు సీఎం రేవంత్ రెడ్డి భారీ నామినేషన్ వర్క్ ఇచ్చారంటూ కేటీఆర్ మాట్లాడుతున్న దాంట్లో నిజం లేదని సీఎం రమేశ్ స్పష్టం చేశారు. తనపై చేస్తున్న అసత్య ఆరోపణల పట్ల బహిరంగ చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిపై బురద చల్లడం కోసం తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తాయన్న భయం కేటీఆర్ లో కనిపిస్తోందని అన్నారు. ఏపీలో జగన్ కు ఇంటి పోరు ఉన్నట్టే, కేటీఆర్ కు కూడా ఇంటి సమస్య ఉన్నట్టుందని సీఎం రమేశ్ వ్యాఖ్యానించారు. నాడు కవిత జైల్లో ఉన్నప్పుడు కేటీఆర్ ఢిల్లీలో నా ఇంటికి వచ్చిన సంగతి... కేసులు ఎత్తివేస్తే బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేస్తామని చెప్పిన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు.

## భద్రాచలం వద్ద 32 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం

హైదరాబాద్: తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు భారీగా వచ్చి చేరుతుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శనివారం ఉదయం ఏడు గంటల సమయానికి గోదావరి నీటిమట్టం 32.5 అడుగులకు పైగా నమోదైంది. నీటిమట్టం పెరుగుదల కారణంగా స్నాన ఘట్టాల వద్ద మెట్లు వరద నీటిలో మునిగిపోయాయి. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహం కొనసాగితే భద్రాచలం వద్ద నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దుమ్ముగూడెం మండలం పరిధిలోని పర్ణశాల వద్ద నార చీరల ప్రదేశానికి వరద నీరు చేరడంతో పర్యాటకులను అనుమతించడం లేదు. చర్ల మండలంలోని తాలిపేరు జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. భద్రాచలం పట్టణంలోకి స్లూయిజ్‌ల ద్వారా వరద నీరు ప్రవేశించకుండా నిరోధించడానికి అధికారులు మోటార్లను ఏర్పాటు చేశారు.

## గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు.. ప్రమాణ స్వీకారం

గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు శనివారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రి వర్గ సభ్యుల సమక్షంలో బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యులతో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు ఎంపీలు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు పలువురు టీడీపీ నేతలు హాజరయ్యారు.

## అశోక్ గజపతిరాజు గారికి శుభాకాంక్షలు: నారా లోకేశ్

అమరావతి: సీనియర్ రాజకీయవేత్త, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా హాజరయ్యారు. దీనిపై లోకేశ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. శనివారం గోవా గవర్నర్ గా పూసపాటి అశోక్ గజపతిరాజు గారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను. అశోక్ గజపతిరాజు గారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపాను. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గోవా సీఎం ప్రమోద్ సావంత్ గారిని కూడా మర్యాదపూర్వకంగా కలిశాను" అంటూ లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.

## వారికి ఈ దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది..

ఢిల్లీ: కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కార్గిల్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా ఒక సందేశాన్ని విడుదల చేశారు. దేశాన్ని రక్షించడం కోసం అత్యంత కఠినమైన పరిస్థితుల్లో అసాధారణ ధైర్యసాహసాలు, ధృఢ సంకల్పంతో పోరాడి ప్రాణాలర్పించిన వీర జవాన్లకు నివాళులర్పిస్తున్నానని ఆయన అన్నారు. కార్గిల్ యుద్ధంలో వారి త్యాగం, మన సాయుధ దళాల అచంచల సంకల్పానికి నిదర్శనమని కొనియాడారు. దేశం ఎల్లప్పుడూ వారికి రుణపడి ఉంటుందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

## తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

హైదరాబాద్: తెలంగాణలో శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇక, ఆదిబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆ రెండు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, నిర్మల్, నిజామాబాద్, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. దీంతో ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్టు తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## బలహీనవర్గాల వ్యతిరేకిని బీజేపీ అధ్యక్షుడిగా చేశారు

హైదరాబాద్: సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్..అని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలకు, మైనార్టీలకు అవకాశాలను ఇచ్చింది. బలహీన వర్గాల ముఖ్యమంత్రి ప్రకటించిన బీజేపీ.. కనీసం శాసనసభ పక్ష నాయకుని కూడా బీసీలకు ఇవ్వలేకపోయింది. ఉన్న బలహీన వర్గాల అధ్యక్షుడు బండి సంజయ్‌ని అకారణంగా తొలగించి.. వేరే వాళ్ళని నియమించారు. ఇటీవల ఐదు శాసనమండలి ఖాళీలకు అన్ని రాజకీయ పార్టీలు సామాజిక న్యాయం జరిగేలా బడుగు బలహీన వర్గాలకు కేటాయించారు. మా ప్రభుత్వం ఇటీవల ముగ్గురు మంత్రులను సామాజిక న్యాయం ద్వారా కేటాయించారు...అని పొన్నం పేర్కొన్నారు. కరుడుగట్టిన బడుగు బలహీనవర్గాల వ్యతిరేకి రామచంద్రరావును బీజేపీ అధ్యక్షుడుని చేశారు. ముందు మీరు మీ ఆలోచన విధానాన్ని మార్చుకోండి. కిషన్‌రెడ్డి గారు ముందు మీ మంత్రి పదవికి రాజీనామా చేసి అరవింద్‌కి, ఈటల రాజేందర్, ఆర్ కృష్ణయ్యలకు ఇవ్వండి. వాళ్ళకి ఈ మంత్రి పదవి ఇచ్చి తర్వాత మమ్మల్ని ప్రశ్నించండి. ఆనాడు మండల్ కమిషన్ వస్తే కమండల్ తీసుకొచ్చారు. మళ్ళీ కాంగ్రెస్ పార్టీ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే పాయల్ శంకర్ లాంటి వాళ్లు శాసనసభలో మద్దతు తెలిపితే వాళ్ల ఆటలు నడవకుండా అడ్డం పడే ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీ చేస్తున్న కుట్రలను బలహీన వర్గాలు చూస్తూ ఊరుకోవు. మేము అడుగుతున్న దానికి బీజేపీ జవాబు చెప్పాలి. మా పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయం జరిగితే అంతర్గతంగా మేము అడుగుతాం. బలహీన వర్గాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు హిందువులు , ముస్లింల పేరు మీద డైవర్షన్ లేకుండా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు బిల్లు రాష్ట్రపతి దగ్గర ఉన్న దానిని ఆమోదింపజేయాలి. మీరు బిల్లు ఆమోదింపజేయగానే కోర్టు చెప్పిన విధంగా సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించడానికి బీజేపీ సహకరించాలి..అని మంత్రి పొన్నం వ్యాఖ్యానించారు.

# .చెట్ల పొదలలో అనుమానాస్పద స్థితిలో లభ్యమైన యువకుడి మృత దేహం...

ఇద్దరి వ్యక్తుల మధ్యలో అపస్మారక స్థితిలో యువకుడిని ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తున్న దృశ్యం...సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలు...మృతుడికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారికి ఏమైన సంబంధం వుందా అనే కోణంలో దర్యాప్తు...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్).. చెట్ల పొదలలో అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని యువకుని మృత దేహం లభ్యమైన విషయం తెలిసిందే.. అయితే సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలు వెలుగులోకి రావడంతో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేపట్టారు...పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి... నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం మైలారం గ్రామ శివారులోని పాయిల కుంట ఒడ్డు పక్కన చెట్ల పొదలలో అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని యువకుని మృత దేహం లభ్యమైంది...మృతుడి ఒంటిపై బూడిద రంగు జీన్స్ ప్యాంట్ మరియు కాఫీ పొడి రంగులో డబ్బాలు గల గీతల షర్ట్ కలిగియున్నట్టు పోలీసులు గుర్తించారు..ఈ విషయమై మైలారం గ్రామ పంచాయతీ సెక్రటరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిరికొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా సిరికొండ పోలీసులకు అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడిని ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు తీసుకు వెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో లభ్యమయ్యాయి... ప్రస్తుతం లభ్యమైన సీసీ కెమెరాల్లో నమోదైన ఛాయ చిత్రాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.. అనుమానాస్పద స్థితిలో లభ్యమైన మృతదేహానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారికి ఏమయినా సంబంధం వుందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు..



# చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి జూలై 21 వ తేదీనా100 కాల్ నుండి చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధి నల్లగండ్లలోని ఖజానా జూవెలర్స్ వద్ద ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని సమాచారం అందడంతో పోలీస్ సిబ్బంది. ఆ చోటుకు చేరుకొని వ్యక్తిని పరిశీలించగా సుమారు 25 నుండి 30 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండడంతో అ వ్యక్తిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారని అయితే చికిత్స పొందుతున్న ఆ వ్యక్తి శుక్రవారం ఉదయం పది గంటల సమయంలో మృతి చెందడం జరిగిందని తెలిపారు. అయితే మృతుడికి సంబంధించి పూర్తి వివరాలు తెలియరాలేదని పై ఫోటోలోని వ్యక్తి ఎవరికైనా తెలిస్తే చందానగర్ పోలీస్ లకు 9490617118, 8712663184 ఈ నంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు.

## విద్యార్థి హన్సిక ఆత్మహత్య యాజమన్యం తో మాట్లాడి

## -నష్టపరిహారం ఇప్పించిన బీజేపీ నాయకులు..మహేష్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ డివిజన్ జనప్రియనగర్ ఐదవ ఫేస్ డి బ్లాక్ లో బిజ్యా నాయక్ కుమార్తె హన్సిక అనే విద్యార్థిని ఎస్టి మార్టిన్ స్కూల్ లో పదోతరగతి చదువుతుంది. ఇట్టి వల స్కూల్ యాజమాన్యం వత్తిడి వల్ల హన్సిక అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకొని చనిపోవడం జరిగింది. వెంటనే స్థానికులు బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మహేష్ యాదవ్ కి తెలుపగా స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి ఏడు లక్షల నష్టపరిహారాన్ని వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబు రెడ్డి, మాజీ కౌన్సిలర్ రమణయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజు, సీనియర్ నాయకులు సురేష్ కురుమ, శ్రీనివాస్ యాదవ్, సాయి రెడ్డి, అధిక సంఖ్యలో ఉత్కల్ సేవాసమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# వంగూరి వాచకం -నవరత్నాలు



(లోకల్ గైడ్):

1.అంతరంగ ఆవేశం
అక్షర రూపమైతే కవిత
కసితోని కృషిచేసి
చరిత్ర సృష్టిస్తే భవిత

2.తోటివారికి నచ్చినట్లు
ఉండేవారు దొడ్డవారు
నోటికి నచ్చినట్లు
భుజించేవారు దొడ్డువారు

3.సాగు చేసిన వాడు
పరోపకారి
సాగిల పడ్డవాడు
పదవీ అలంకారి

4.మరువలేని
చేదు అనుభూతులు
మదిని తొలిచే
వేదనా భూతాలు

5 .కరిగిపోయిన కాలం
కలలోని దృశ్యం
విరిగిపోయిన క్షీరం
వెలలేని వ్యర్థం

6. మాజీలుగా మారాక
వల్లించేరు భలే నీతులు
పాలు తాగాక
పిల్లిని తరిమే చేతలు

7.మట్టితో కలిసిన విత్తనం
మొక్కకు బతుకునిచ్చి తాను సచ్చు
మంచి వారితో చేసిన స్నేహం
కృష్ణకుచేల మైత్రియై
జగతిమెచ్చు

8.మొక్కవోని దీక్షకు
మొక్కనే సాక్ష్యం
అడ్డంకులు అధిగమిస్తేనే
అందేను జీవన సాఫల్యం

9.సాగర చంద్రుల
ప్రణయ వేడుక
నయనానంద
సహజ సౌందర్య కానుక.

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్

# అగ్రవర్ణాల నిరుపేదల హక్కుల సాధన కోసం ఉద్యమిద్దాం

ఈ బీసీ జాతీయ అధ్యక్షుడు వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్). అగ్రవర్ణాల నిరుపేదల హక్కుల సాధన కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాలని జాతీయ అధ్యక్షులు వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని జూబ్లీహిల్స్ ఈ బీసీ కార్యాలయంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సర్వసభ్య సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెరకబడిన వర్గాల వారి సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ బీసీ కార్పొరేషన్ ఈబీసీ కమిషనర్లను ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రవర్ణాల నిరుపేదలకు వివిధ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయకుండా అగ్రవర్ణాల వారంతా సంపన్నులు అనే భావంతో విద్య ఉద్యోగ ఆరోగ్య రంగాల అభివృద్ధి సంక్షేమ పథకాలను వర్తింపజేయకుండా వివక్ష చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేళ్ళపై లెక్కించదగిన కొంతమంది అగ్రవర్ణాలలోని సంపన్నులు దృష్టిలో పెట్టుకుని అగ్రవర్ణాలలో మెజార్టీ నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని రవీందర్ రెడ్డి అన్నారు ఈ పరిస్థితుల నుండి అగ్రవర్ణాలకు న్యాయం జరిగేందుకు పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని నిరుపేదలైన అగ్రవర్ణాల హక్కుల సాధన కోసం తెలుగు రాష్ట్రాలలో నే కాకుండా దేశవ్యాప్తంగా అగ్రవర్ణ పేదలను ఏకం చేసి పోరాటాలకు సిద్ధం చేస్తామని ప్రతిన బూనారు.

**సహాయ కార్యదర్శిగా పోచంపల్లి**

నూతన జాతీయ కార్యవర్గాన్ని ఎన్నుకున్న నేపథ్యంలో కార్యవర్గంలో సహాయ కార్యదర్శిగా, ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రస్తుత యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన భూదాన్ పోచంపల్లి మండలం, జిబ్లక్ పెల్లికి చెందిన తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు, సామాజిక సేవా కార్యకర్త, పోచంపల్లి రమణారావును సహాయ కార్యదర్శిగా ఎన్నిక చేసుకున్నారు. అధ్యక్షులుగా వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు రవిశంకర్, ఉపాధ్యక్షులుగా ఉన్నం సుబ్బారావు, నీలగిరి దయాకర్, గట్టు శ్రీనివాసాచార్యులు, నూకల పద్మా రెడ్డి, ప్రచార కార్యదర్శిగా సీనియర్ జర్నలిస్టు ప్రజా పోరు సంపాదకులు యూసుఫ్ బాబు, కోశాధికారిగా ఓలం యాదగిరి గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆరుగురు కార్యవర్గ సభ్యులుగా 18 మంది గౌరవ సలహాదారులుగా తొమ్మిది మంది వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులను ఎన్నుకున్నారు. న్యాయ సలహాదారుగా సుప్రీంకోర్టు న్యాయవాది డి రామకృష్ణారెడ్డి ని ఎన్నుకున్నారు

# పటాన్ చేరు విద్యార్థులకు శుభవార్త

-టాటా సంస్థ ఆధ్వర్యంలో పటాన్ చేరు ఐటిఐ లో నూతన కోర్సులు

-ప్రముఖ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు, క్యాంపస్ ప్లేస్మెంట్-ఎమ్మెల్యే గూడెం..మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక శిక్షణ సంస్థలను టాటా సంస్థ సహకారంతో అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ లుగా తీర్చిదిద్దుతుందని. ఆధునిక పారిశ్రామిక రంగానికి అనుగుణంగా నూతన కోర్సులు ప్రారంభించడంతో పాటు ప్రాంగణ నియామకాల ద్వారా ప్రముఖ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్ర పురం డివిజన్ పరిధిలోని పటాన్ చేరు ఐటిఐ ప్రాంగణంలో నూతన కోర్సులకు సంబంధించిన బ్రోచర్ ను శనివారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐటిఐ ఆవరణలో టాటా సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటిఐ తో పాటు ఏటీసీలో విద్యార్థులకు అందిస్తున్న కోర్సులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆసియాలోనే అతి పెద్ద పరిశ్రమిక వాడగా పేరుందిన పటాన్ చేరు నియోజకవర్గంలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. ఆయా పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి కల్పించడంలో ఐటిఐతో పాటు ఏటీసీ సెంటర్లు శిక్షణ కేంద్రాలకు ఉపయోగపడతా యని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటిఐ, ఏటీసీ సెంటర్ లలో శిక్షణ అందించడం ద్వారా వారిని నిపుణులైన ఉద్యోగులుగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని తెలిపారు. టాటా సంస్థ తమ సామాజిక బాధ్యతలో భాగంగా 42 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 10 వేల అడుగుల విస్తీర్ణంలో ఆధునిక యంత్ర సామాగ్రితో శిక్షణ కేంద్రాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల పాటు టాటా సంస్థ నిర్వహణ బాధ్యతలు చూసుకుంటుంద ని తెలిపారు. ప్రధానంగా ప్రస్తుత మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఆరు కోర్సులను విద్యార్థులకు అందుబాటు లోకి తీసుకుని వచ్చారని తెలిపారు. ఎలక్ట్రికల్ వెహికల్ (ఈవి) రిపేరింగ్, అడ్వాన్స్ సిఎంసి మిషన్, ఇండస్ట్రియల్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ అండ్ రోబోటిక్, ఆర్టిసియన్ యూజ్డ్ అడ్వాన్స్ టూల్స్ కోర్స్, బేసిక్ డిజైన్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ కోర్స్, వడ్డువేరు ఉత్పత్తుల రంగంలో ఉండే వివిధ ఎలక్ట్రానిక్ పరికరాలు మరమ్మతులు అంశాలలో కోర్సులు ప్రవేశపెట్టారని తెలిపారు. పదవ తరగతి పాసైన ప్రతి విద్యార్థి ఈ కోర్సులు చేయడానికి అర్హులని తెలిపారు. ప్రతి సంవత్సరం పైన పేర్కొన ఆరు కోర్సులలో 240 మంది విద్యార్థులు చదువుకోవచ్చని తెలిపారు. ఐటిఐ తో పాటు ఇప్పటికే పటాన్ చేరు పటంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తరగతుల సైతం ప్రారంభమయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలో ని విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బంగారు భవితకు బాటలు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక నుండి ప్రతి సంవత్సరం టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల కోసం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐటిఐ ప్రాంగణంలో పలు సమస్యలు తన దృష్టికి వచ్చాయని. అతి త్వరలో ప్రతి సమస్యను పరిష్కరించి రాష్ట్రంలోని ఆదర్శ ఐటిఐగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, టీజీ ఐఐసి జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ వీర మల్లేష్, పరమేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

## అమ్రాబాద్ స్థానిక ఎన్నికల్లో ప్రజల చూపు బిజెపి వైపు

అమ్రాబాద్ లో ప్రజా సమస్యలే బిజెపిని గెలిపిస్తుంది:-

బిజెపి నాగర్ కర్నూల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరు జానకి



నాగర్ కర్నూల్ జిల్లా(**లోకల్ గైడ్**): అమ్రాబాద్ మండల కేంద్రం ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరు జానకి పాల్గొని మాట్లాడుతూ రాబోయే %వీుజ ్గుజ% స్థానిక ఎన్నికలు మన పార్టీకి అత్యంత కీలకం అని మన ప్రాంత ప్రజల ఆశలు ఆశయాలు మన బీజేపీ పార్టీ పైనే ఉన్నాయి అని మనం ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించబోతున్నాం అని అన్నారు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను అలాగే మన పార్టీ తీసుకున్న నిర్ణయాలను ప్రతి ఇంటికి వెళ్లి మన పార్టీ చేసిన అభివృద్ధి పనులను మనం రాబోయే రోజుల్లో చేసే అభివృద్ధి కార్యక్రమాలను మనం చెప్పి మన అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకోవాలనికార్యకర్తలకు సూచించారు ప్రజలకు మనము ఎప్పుడూ అందుబాటులో ఉంటే ప్రజలంతా మన వైపు చూస్తారు ఈ ప్రాంత ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటిని పరిష్కరించడానికి మనం కృషి చేస్తూ వారిలో ఒకరిగా కలిసిపోయి నిజాయితీ నిబద్ధతతో పని చేస్తేనే ప్రజల మద్దతు లభిస్తుంది అని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు మన గెలుపు మన పార్టీ గెలుపు మన ప్రాంత ప్రజల గెలుపు కావాలని మనమందరం అహర్నిశలు కష్టపడి పని చేసి మన ఐక్యత మన బలం చూపించి మనం కష్టపడితే విజయం మనదే అన్నారు ప్రజలకు సేవ చేయడమే మన లక్ష్యం ఎన్నికల్లో మనం సత్తా చాటుదాం రానున్న రోజుల్లో ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లో పెద్ద ఎత్తున విజయం సాధించి తీరుతామని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు గారు మాజీ మండల అధ్యక్షులు గోలి రాజుగారు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నోముల చంద్రయ్య గౌడ్ గారు గాదే అశోక్ బట్టి పరమేష్ ఏలిజాల చంద్రయ్య నోముల రాజు గౌడ్ నోముల శంకర్ గౌడ్ భోగరాజు శంకర్ నోముల లక్ష్మీనారాయణ గౌడ్ పరమేష్ శంకర్ ప్రసాద్ వెంకన్న ప్రశాంత్ కడారి లక్ష్మణ్ నితీష్ భరత్ రాజు అభిరామ్ అజయ్ నితీష్ నోముల శంకర్ గౌడ్ మాదని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనడం జరిగింది

## భూ సేకరణ ప్రక్రియను

## త్వరగా పూర్తి చేయాలి- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



గద్వాల, లోకల్ గైడ్ :జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలో పెండింగ్లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పెండింగ్ ఆయకట్టు భూ సేకరణ పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (కుడి కాలువ) కు సంబంధించి భూసేకరణ పనులను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. భూసేకరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే రైతులకు నోటీసులు అందజేయడం జరిగినందున, భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కింద 99/బి, 100 ప్యాకేజీ కింద మంజూరైన చెక్కులను అందజేసేసి భూములను వెంటనే స్వాధీనం చేసుకొని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయలతో పనులను వేగవతంగా చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాసరావు, ఇరిగేషన్ శాఖ డి ఈ, ఏ ఈ లు, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ధరూర్ తహసిల్దార్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలంటే బాగా చదువుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలంటే బాగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. చదువుతోపాటు క్రీడలు, స్విమ్మింగ్ రన్నింగ్ వంటి అంశాలపై దృష్టి సారించాలని అన్నారు.శనివారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి నల్గొండ జిల్లా ,నార్కెట్పల్లి లోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాలను సందర్శించారు. ముందుగా కళాశాలలో విద్యార్థుల సంఖ్య, మౌలిక వసతులు, విద్య, భోజనం తదితర అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. చదువుతోపాటు, విద్యార్థులకు క్రీడలు అవసరమని, అంతేకాక రన్నింగ్ స్విమ్మింగ్ అన్నింటిలో ప్రవేశం ఉండాలని, అప్పుడే సంపూర్ణ మూర్తిమత్వాన్ని సాధిస్తారని చెప్పారు. కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత స్థానంలో ఉంటారని , అందువల్ల చదువు పైన దృష్టి సారించాలని, చెడు అలవాట్లకు లోను కావద్దని అన్నారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని, లక్ష్యసాధనకు ప్రణాళికతో పాటు, గొప్ప వారిని ఆదర్శంగా తీసుకోవాలని, కష్టపడి పని



చేయడం, లక్ష్యసాధన పైనే దృష్టి సారించడం వంటివి చేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కావద్దని, ప్రత్యేకించి డ్రగ్స్, మద్యం, సిగరెట్ తదితర వాటి జోలికి వెళ్ళవద్దని అన్నారు. చెడు అలవాట్ల కారణంగా కేసు నమోదైతే దాన్నుంచి బయటపడడం కష్టమని, భవిష్యత్తులో ఏదైనా ఉద్యోగం సాధించినప్పుడు పోలీసు ద్వారా చేసే వెరిఫికేషన్ సమయంలో ఇవన్నీ అడ్డ వస్తాయని, అందువల్ల ఎట్టి పరిస్థితులలో చెడు వైపు వెళ్ళవద్దని అన్నారు. ఒకసారి చేసే చిన్న తప్పు జీవితాంతం వెండాడుతుందని, దానికి శిక్ష అనుభవించాల్సి వస్తుందని చెప్పారు. బాగా చదువుకునేందుకు జిల్లా యంత్రాంగం తరుపున ఎలాంటి చేయూత కావాలన్నా అందిస్తామని తెలిపారు.నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మద్దతు తెలిపిన..శేరిలింగంపల్లి నాయకులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. శనివారం కొండాపూర్ లోని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా నాయకత్వంలో ని బిఆర్ఎస్ నాయకులు ఆయన నివాసానికి చేనుకున్నారు. అనంతరం ఆయనకు తాము సంఘీభావం తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించడం అన్యాయం అని అన్నారు. అనవసరంగా ఉద్రిక్త వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయరాదని ఆయన సూచించారు.



రాజకీయంగా చేసే విమర్శలకు పత్రికాముఖంగా ఖండించాలి తమ వైఖరిని చెప్పాలని కానీ ఇలా ఉద్రిక్తతలు సృష్టించేలా దాడులు చేసేలా ప్రేరేపించడం అన్యాయమన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులం అందరం సమిష్టిగా పోరాటం చేస్తూ పార్టీకి పూర్వం వైభవం తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మండలాధ్యక్షునికి కన్నీటి వీడుకోలు



కామారెడ్డి ,లోకల్ గైడ్ : బిఆర్ఎస్ (టిఆర్ఎస్)పార్టీ నాయకుడు ,కామారెడ్డి మండల ప్రజా పరిషత్ మాజీ మండలాధ్యక్షుడు పిప్పిరి ఆంజనేయులు (58)పార్థివ దేహానికి కన్నీటి వీడుకోలు పలికారు . గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో ఉన్న ఆయన హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం తుది శ్వాశ విడిచారు . కాగా శనివారం మధ్యాహ్నం అంత్యక్రియలు జరిపారు . కామారెడ్డి అశోక్ నగర్ లోని శ్రీ కృష్ణ రెసిడెన్సీ లో గల అయన నివాసానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు , బంధు మిత్రులు అధిక సంఖ్యలో చేరుకొన్నారు . కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ శనివారం ఉదయం అక్కడికి చేరుకొని



పార్థివ శవ పేటిక పై పూలు ఉంచి నివాళులు అర్పించారు . సర్పంచ్ గా , మండలాధ్యక్షునిగా ప్రజా సేవలందించిన అంజన్న ఇకలేరని , పార్టీ కి ఎనలేని సేవలందించిన సన్నిహిత మిత్రుణ్ణి కోల్పోయానని మాజీ ఎమ్మెల్యే కన్నీటి పర్యంతమయ్యారు . దుఃఖంలో ఉన్న మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు . పార్థివ శవ పాడెను ఎత్తుకొని ముందు నడిచారు . అశోక్ నగర్ నుండి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో గల దేవునిపల్లి స్మశాన వాటిక వరకు నిర్వహించిన అంతిమ శవ యాత్రకు వర్షం వల్ల కొంత ఆటంకం కల్గింది . అయినా ఎడతెరిపి లేని వర్షంలో సైతం బంధు మిత్రులు ,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో దహన సంస్కారంలో పాల్గొని స్వర్గీయ పిప్పిరి ఆంజనేయులుకు చివరి అంతిమ వీడ్కోలు పలికారు .మృతునికి ఇద్దరు కూతుర్లు. భార్య ఏడేళ్ల క్రితం స్వర్గస్తులయ్యారు . అయన స్వగ్రామం ఉగ్రవాయి కాగా గత రెండు దశాబ్దాలకు పైగా కామారెడ్డి పట్టణంలోనే నివాసం ఉంటున్నారు .

## చలో సీడీఎంఏ ముట్టడికి తరలిన మున్సిపల్ కార్మికులు



గద్వాల, లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో శనివారం జరిగిన చలో సీడీఎంఏ కార్యాలయం ముట్టడికి గద్వాల పట్టణ మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. హాజరయ్యారు. మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రెగ్యులర్ అయ్యేంతవరకు 26,000 కనీస వేతనం ఇవ్వాలని, కేటగిరిల వారిగా వేతనాలు ఇవ్వాలని, కార్మికులకు పీఏఫ్, ఇఎస్ ఐ సక్రమంగా అందేలా చూడాలని తదితర డిమాండ్లతో జిల్లాలోని ప్రతి మున్సిపాలిటి నుండి కార్మికులు అధిక సంఖ్యలో హాజరయ్యారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు అనుబంధం) జిల్లా అధ్యక్షులు ఘట్టన్న, జిల్లా కోశాధికారి మహేష్ కుమార్, గద్వాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శివ, హె చ్. రవి మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## రసాయన శాస్త్రంలో వై.కాలేషా వలికి పీ హెచ్డీ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వై, కాలేషా వలి డాక్టరేట్ కు అర్హత సాధించారు. కొత్త కార్బోనిక్ అన్హైడ్రేస్ ఇన్హిబిటర్లుగా స్పైరోసైక్లిక్ సల్ఫోనామైడ్లు, అజైండోల్ హైడ్రాక్సామిక్ ఆమ్లాల యొక్క కేంద్రీకృత లైబ్రరీ డిజైన్, సంశ్లేషణ, లక్షణం, జీవ అధ్యయనాలు చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గుండ్ల రాంబాబు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు .ప్రపంచవ్యాప్తంగా వయోజన జనాభాలో దాదాపు ఆరు శాతం మందిని ప్రభావితం చేసే న్యూరోపతిక్ నొప్పి, అనేక చికిత్సా మార్గాలు అందుబాటులో ఉన్నప్పటికీ, ఒక ప్రధాన చికిత్సా సవాలుగా మిగిలిపోయినట్టు తెలియజేశారు. డాక్టర్ కాలేషా పరిశోధన కార్బోనిక్ అన్హైడ్రేస్ (సిఏ) నిరోధంపై దృష్టి పెడుతుందన్నారు. ఇది నొప్పి అవగాహనతో సంబంధం ఉన్న నాడీ మార్గాలను మాడ్యులేట్ చేయడానికి ఒక కొత్త వ్యూహంగా అభివర్ణించారు. కాలేషా బృందం 52 కొత్త స్పైరోసైక్లిక్ సల్ఫోనామైడ్ ఆధారిత సమ్మేళనాలను రూపొందించి, సంశ్లేషణ చేసిందని తెలిపారు. ఇది హెచ్ సిఏ హెచ్ సిఏ ఐసోఫామ్ లకు వ్యతిరేకంగా అసాధారణమైన నిరోధక చర్యను ప్రదర్శించాయన్నారు.ముఖ్యంగా, సంశ్లేషణ చేసిన రెండు సమ్మేళనాలు (6డి, 6f)ప్రీక్లినికల్ మోడళ్లలో ప్రామాణిక ఔషధ అసిటాజోలమైడ్ తో పోలిస్తే ఉన్నతమైన నొప్పి క్షీణత, దీర్ఘకాలిక సామర్థ్యాన్ని ప్రదర్శించాయని తెలిపారు. డాక్టర్ కాలేషా సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించి నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సబ్సిడీ యూరియా వ్యవసాయ పరలోకం కాకుండా ఇతరులకు వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసరి నమోదు చేస్తాం

### జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్ ) సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు సంయుక్తంగా హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టర్, ఎస్పీలు నల్గొండ జిల్లా , హైదరాబాద్-విజయవాడ రహదారిపై వెలిమినేడ్ వద్ద ఉన్న యాడ్ బ్లూ, డి ఇ ఎఫ్ సేల్ కౌంటర్ ను ఆకస్మికంగా తనిఖీ



చేశారు. ఇక్కడ డిఇఫ్ లో కలుపుతున్న యూరియా ఎలా వస్తుందో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



మాట్లాడుతూ సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు మాత్రమే వాడాలని,అలా కాకుండా ఇతర పనులకు వాడవద్దని, ఇండస్ట్రీలకు



ఇండస్ట్రీ యూరియానే వాడాలని అన్నారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవ కేంద్రాల ద్వారా అమ్ముతున్న ఎరువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఎరువులను ప్రత్యేకించి యూరియాను దారి మళ్లిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ సబ్సిడీ యూరియాను రైతులు మాత్రమే వాడాలని, అలా కాకుండా పరిశ్రమలకు మళ్లించకూడదని,ఏదైనా పరిశ్రమ సబ్సిడీ యూరియాను వాడితే చట్ట పరంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . యూరియాను వాడే అనుమానాస్పద ఇండస్ట్రీలన్నింటిపై పూర్తిస్థాయిలో తనిఖీ చేసి ఇండస్ట్రియల్ యూరియా కాకుండా, సబ్సిడీ యూరియాను వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో జిల్లా వ్యాప్తంగా పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారని, అంతేకాక చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అంతకుముందు జిల్లా కలెక్టర్, ఎస్పీలు సంయుక్తంగా చిట్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని ఎరువుల స్టాకును పరిశీలించారు. రికార్డులన్నిటిని సక్రమంగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితులలో ఎరువులు దుర్వినియోగం కారాదని, ఒకవేళ అలా జరిగితే సంబంధిత సీఈఓ లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, చిట్యాల తహసిల్దార్ కృష్ణ,మండల వ్యవసాయ అధికారి గిరిబాబు, తదితరులు ఉన్నారు.

## రోడ్డుపై వర్షపు నీటి ప్రవాహం.

- సైడ్ డ్రైనేజీ లేకపోవడమే ఇందుకు కారణం.
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు,స్కూల్ పిల్లలు.
- సమస్యను పరిష్కరించాలని స్థానికుల వినతి.



లోకల్ గైడ్/ తాండూర్: వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిధిలోని ఘాజీపూర్ గ్రామానికి సంబంధించి,గొట్లపల్లి వెళ్లే మార్గంలో వర్షపు నీరు మొత్తం రోడ్డుపై ప్రవహిస్తుంది.వర్షాలు పడిన ప్రతిసారి రోడ్డు మీదుగా వర్షం నీరు ప్రవహించడం నిత్యమయ్యింది.దీంతో, అటు పక్క వెళ్లి ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు.సైడ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్లనే వర్షపు నీరు రోడ్డుపై ప్రవహిస్తుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ముఖ్యంగా, వర్షం పడినప్పుడల్లా వాహనదారులు, వృద్ధులు, స్కూల్ పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అంతేకాకుండా, వర్షం పడిన ప్రతిసారి వీధి రోడ్డు మొత్తం చిన్న నదిలా మారిపోతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో పలువురు స్థానికులు మాట్లాడుతూ..వర్షం నీటి సమస్య పోవాలంటే,తక్షణమే ఆ మార్గం గుండా సీసీ రోడ్డు నిర్మించి,సైడ్ డ్రైనేజీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, ప్రజాప్రతినిధులను, డిమాండ్ చేశారు.

## శ్రవణ మాస సందర్భంగా మెట్టుగూడ దేవాలయంలో చండి పూర్ణాహుతి కార్యక్రమం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్ ).శ్రావణమాసం సందర్భంగా మెట్టుగూడ లో కొలువైన దేవాలయంలో నవ చండీ సహిత శత రుద్రం శ్రీ సంతాన నాగదేవత జగన్మాత ఆలయంలో చండీ పూర్ణాహుతి కార్యక్రమం అద్భుతంగా జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణ రావు, బి ఓ పిడబ్ల్యూ ఏ. ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్, కానాల శ్యాంసుందర్రావు, గూడ రాజేశ్వరరావు, గూడా జయరాం, నర్వ రఘు, యూట్యూబ్లో రఘుకుల తిలక రారా అనే పాట పాడిన పసుపులేటి కొండల స్వామి గారు మరియు చండీ హెూమం నిర్వాహకులు కీర్తన, అభిషేక్, బ్రాహ్మణ రుత్వికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరామర్శించిన టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్.



తొర్రూర్ (లోకల్ గైడ్)తొర్రూర్ పట్టణ కేంద్రంలోని పదహారవ వార్డు కౌన్సిలర్ బిజ్జలా అనిల్ మాధవి తల్లి బిజ్జలా విజయలక్ష్మి ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం రోజు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు, బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు, తదితరులు, ఉన్నారు.

## పర్మిషన్ లేకుండా ప్రవేట్ క్లినిక్ లను నడపటం చట్ట విరుద్ధం. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి.

### జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రంలో పర్మిషన్ లేని ప్రవేట్ క్లినిక్ లను సీజ్ చేసిన డిప్యూటి డి అండ్ హెచ్ ఓ



తెలంగాణ,(లోకల్ గైడ్) జిల్లేడు చౌదరిగూడెం.రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఎలాంటి గుర్తింపు లేకుండా ప్రవేట్ దవాఖనలను కొనసాగించడం చట్ట విరుద్ధమని షాద్ నగర్ డిప్యూటి డి ఎండ్ హెచ్ ఓ విజయ లక్ష్మి హెచ్చరించారు. ఓ దినపత్రికతో పాటు న్యూస్ చానల్లో వైరల్ చేసిన చౌదరి గూడెం మండలంలోని ఓ ప్రైవేట్ క్లినిక్ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఉదాంతం మీడియా గ్రూపులలో మరియు గురువారం రోజు ఓ న్యూస్ పేపర్లో ప్రచురితమైన కథనానికి, రంగారెడ్డి జిల్లా డిప్యూటి డి ఎం అండ్ హెచ్ఓ, డాక్టర్ బి. వెంకటేశ్వరరావు స్పందించారు. శుక్రవారం షాద్ నగర్ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి మరియు కొందుర్గు పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమృత జోసెఫ్ మరియు హెల్త్ సిబ్బంది వెళ్లి చౌదరి గూడెం మండలంలోని లక్ష్మీ ప్రసన్న క్లినిక్ మరియు రమ్య క్లినిక్ లో పర్మిషన్ లేకుండా క్లినిక్ ను నడిపిస్తున్న విషయం పరిశీలించి షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ వి. విజయలక్ష్మి క్లినిక్ ను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఆ క్లినిక్ యజమానులకు వారి యొక్క క్వాలిఫికేషన్ సర్టిఫికెట్ల సహాయముతో, క్లినిక్ యొక్క పర్మిషన్ కోసము రంగారెడ్డి జిల్లా డిఎం అండ్ హెచ్ ఆఫీసులో అప్లై చేసి పర్మిషన్ తీసుకుని క్లినిక్ ను ఓపెన్ చేసుకోవాల్సిందిగా డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. మరొకరు చంద్రకాంత్ అనే వ్యక్తి ఎలాంటి బోర్డు లేకుండా చికిత్స నిర్వహించడం గురించి తెలిసి అతని యొక్క కేంద్రాన్ని కూడా మూసి వేయడం జరిగిందనీ, ప్రథమ చికిత్స మాత్రమే చేస్తున్నానని అతను చెప్తే, ముందు బోర్డు రాసుకొని ప్రథమ చికిత్స నిర్వహించుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగిందని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు, పి హెచ్ ఎన్ లూయా, ఎం పి హెచ్ ఈ ఓ లు మున్వర్, శ్రీనివాసులు, మేల్ హెల్త్ అసిస్టెంట్ రాఘవులు, అశ్వక్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ లో ఓపెన్ ఎస్ ఎస్ సి మరియు ఇంటర్ పరీక్షలు జిల్లా కోఆర్డినేటర్ కంచర్ల శివప్రసాద్



**(లోకల్ గైడ్):** తెలంగాణ ఓపెన్ స్కూల్ ఎస్ఎస్ స్సి ఇంటర్మీడియట్ పరీక్షలు సెప్టెంబర్ 2025 లో నిర్వహించుటకు గాను డైరెక్టర్ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ వారు నిర్ణయించడం జరిగింది . 2025 -26 విద్య సంవత్సరంలో అడ్మిషన్ పొందిన మరియు గతంలో ఫెయిల్ అయిన విద్యార్థులు వారికి సంబంధించిన ఏఐ కో-ఆర్డినేటర్ ని సంప్రదించి నిర్ణిత సమయంలో ఫీజు చెల్లించ వలెను పరీక్ష రుసుముకు కేవలం మీసేవ మరియు టీఎస్ ఆన్లైన్ నందు మాత్రమే చెల్లించగలరు ఏమైనా సందేహాలు ఉంటే ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ కంచర్ల శివప్రసాద్ సెల్ నెంబర్ 988 5683314 కు ఫోన్ చేసి సంప్రదించగలరు ఫీజు వివరాలు ఎలాంటి ఫైన్ లేకుండా 28.7. 25 నుండి 5. 8.25 వరకు 25 రూపాయల ఫైన్ తో 6. 8.25 నుండి 10. 8.25 వరకు 50 రూపాయల ఫైన్ తో 11.8.25 నుండి 15. 8.25 వరకు ఈ మూడు పరిస్థితుల్లో కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఫీజు చెల్లించడానికి 16.8.25 నుండి 18. 8. 25 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ కంచర్ల శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు

## మద్యం శాఖకు ఉన్న మంత్రి విద్యాశాఖకు ఎందుకు లేడు ?

**తక్షణమే విద్యాశాఖకు మంత్రి కేటాయించాలి**

**ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్**



( లోకల్ గైడ్ షాద్ నగర్ )తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 18. నెలల పాలనలో హానికర మద్యానికి మంత్రిని కేటాయించి భవిష్యత్తు విద్యార్థుల చదువులకు ప్రత్యేక మంత్రిని కేటాయించకపోవడం సిగ్గు చేటని, విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడం లేదని, పీజు రియంబర్మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ గురుకులాలను ఎత్తివేసే కుట్ర చేస్తున్నారని, ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయడంలో హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల లేకవిద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకుండా వారి చదువులకు నిధులు లేవు కానీ హెలికాప్టర్ లల్లో మంత్రులు దుబారాగా తిరగడానికి నిధులు వస్తున్నాయని, గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ లు జరిగి విద్యార్థులు ఆనారోగ్య బారిన పడుతున్న వారిని పట్టించుకోవడం లేదని, ఫుడ్ పాయిజన్ సమస్యకు పరిస్కారం చూపడం లేదని, రాష్ట్రంలో విద్యా రంగానికి ప్రత్యేక మంత్రి లేకపోవడం ద్వారానే సమస్యలు పేర్కొన్నాయని, ప్రభుత్వానికి మద్యం ద్వారా వచ్చే ఆదాయంపై ఉన్న శ్రద్ద విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక మంత్రి నియామకంపై లేదని, సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ పెట్టుకొని ఎవరిని కలవకుండా సమస్యలు పరిష్కరించడం లేదని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలల్లో ఫీజుల దోపిడీ అతికట్టడంలో, విద్యా హక్కు చట్టం అమలు చేయడంలో, పీజుల నియంత్రణ చట్టాని అమలు చేయకుండ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ఆర్టీసీ బస్సు పాస్ చార్జీలు, పెంచి విద్యార్థులపై బారం మోపారని విద్యార్థులకు ఆర్టీసీ లోఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని, ఎన్నికల హామీల్లో విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, ల్యాప్ టాప్ లు ఇస్తామని చెప్పాడని మరి నేటికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రభుత్వం వారం రోజుల్లో ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే ప్రభుత్వం పై మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తామని ఆకాష్ నాయక్ హెచ్చరించారు.

## షాద్ నగర్ చౌరస్తాలో ఘోర రోడ్డు ప్రమాదం ప్రమాదంలో తండ్రి కూతురు మృతి





( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో శనివారం ఉదయమే ఘోర రోడ్డు ప్రమాదం జరిగి తండ్రి కూతురూ ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. షాద్ నగర్ చౌరస్తాలో ఓ ట్యాంకర్ లారీ నిర్లక్ష్యంగా బైక్ ను ఢీకొట్టడంతో పట్టణానికి చెందిన మచ్చేందర్ అతని కూతురు మైత్రి దుర్మరణం పాలయ్యారు. రోడ్డు ప్రమాదం జరగగానే మైత్రి తన ఫోన్ ను అక్కడే ఉంటున్న తయబ్ అనే వ్యక్తికి ఇచ్చి తన వాళ్లకు ఫోన్ చేయాలని ప్రాధేయపడడం అక్కడ కన్నీరు పెట్టించింది. మైత్రికి వస్తున్న తన స్నేహితురాల ఫోన్లో ఇతరుల ఫోన్లకు తయ్యబ్ సమాచారం తెలియజేశారు. లారీ డ్రైవర్ ప్రస్తుతం షాద్ నగర్ పోలీసుల అదుపులో ఉన్నారు. ఈ విషయమై పట్టణ సీఐ విజయ్ కుమార్ ను వివరణ కోరగా తండ్రి కూతుర్లు ఇద్దరు చనిపోయారని సిఐ తెలిపారు. డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా మచ్చేందర్ తన కూతురు మైత్రిని శంషాబాద్ వర్ధమాన్ కాలేజీకి పంపించేందుకు బస్ స్టేషన్ వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని సిఐ తెలిపారు. శవాలను ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## షాద్ నగర్ ముఖ్య కూడలిలో జరిగిన ఆక్సిడెంట్ లో తండ్రి కూతురు మరణం చాలా దురదృష్టకరం

**ఎంతో భవిష్యత్తు ఉన్న బి టెక్ విద్యార్థి మైత్రి మరణం జీర్ణించుకోలేనిది**

**వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి" వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనవి**

**ఎంకనోళ్ల వెంకటేష్" బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్సీ మోర్చ**



షాద్ నగర్(**లోకల్ గైడ్**):శంషాబాద్ వర్ధమాన్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ విద్యార్థిని మైత్రి నీ తన తండ్రి బస్సు ఎక్కించేందుకు షాద్ నగర్ పట్టణానికి చెందిన ప్రముక రియల్ ఎస్టేట్ వ్యాపారి మచేందర్ తన కూతురు ను శనివారం ఉదయం బైకు పైన బస్ట్ స్టాప్ లో బస్ ఎక్కించేందుకు సిగ్నల్ దాటుతుండగా వారి పట్ల మృత్యు చకటంలా దూసుకువచ్చిన ట్యాంకర్ డీ కొట్టి నా ఘటనలో తండ్రీ కూతురు ఇద్దరు మృతి చెందడం చాలా దురదృష్టకరం భవిష్యత్తు పైన ఎన్నో ఆశలతో ఉన్నత చదువు చదువుతున్న విద్యార్థిని మైత్రి తన తండ్రి ఇద్దరు మరణించడం జీర్ణించుకోలేక పోతున్నామని మమ్మల్ని కాపాడండంటూ వారు వేడుకున్న దృశ్యాలు అందరిని కలిచివేశావివర్షాకాలంలో వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని,మనం మంచిగా వెళ్లిన వేరేవాళ్ళు అజాగ్రత్తగా వాహనాలు నడపడమే ఇలాంటి ఘటనలకు జరుగుతున్నాయని పేర్కొన్నారు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఇలాంటి ప్రమాదాలు మున్ముందు జరగకుండా ట్రాపిక్ పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## శనేశ్వర స్వామికి శ్రావణ విదియ తిలతైలా అభిషేక పూజలు

### పరమశివునికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు



నాగర్ కర్నూల్ జిల్లా(**లోకల్ గైడ్**):శ్రీ విశ్వవసు సంవత్సరం శ్రావణ మాసం శుక్లా పక్షం శనివారం విదియ నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే తిల తైల అభిషేక, అర్చన, తదియ ప్రత్యేక పూజలు, అభిషేకలు వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. శ్రీసార్థసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శని వారం శ్రావణ విదియ తిథి నాడు ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ శ్రావణమాసంలో భక్తి పూర్వకంగా స్వామివారిని కొలచడం ఎంతో విశేష ఫలితం అన్నారు. భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి,నవమి, త్రయోదశి, చతుర్దశి,అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామిని పూజించిన విశేష ఫలితం ఉంటుందన్నారు.ఇక్కడ గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక మహాన్యాస పూర్వక రుద్రాభిషేకపూజలు,అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు.భక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు.గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకరచారి, పుల్లయ్య, వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ స్కూల్, అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేసిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం ధర్మారం (బి) గ్రామంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలతో పాటు, అంగన్వాడీ సెంటర్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ముందుగా బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తుండడాన్ని గమనించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి పక్షం రోజులకు ఒకసారి తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందేలా చూడాలని ఆదేశించారు. గురుకులంలో 640 మంది విద్యార్థినులు ఉండగా, వారికి నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ సూచించారు. మెనూను పరిశీలించి, తదనుగుణంగా ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. అనంతరం ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్వాడీలో చిన్నారుల హాజరు, వారికి అందిస్తున్న పౌష్టికాహారం, నేర్పిస్తున్న ఆటపాటల గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజు కోడిగుడ్డు అందించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో మన ఊరు – మన బడి కింద పనులు పాక్షికంగా చేపట్టి, అర్ధాంతరంగా నిలిపి వేయడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే వాటిని పూర్తి చేసి తరగతి గదుల కోసం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని, విద్యార్థుల నమోదుతో పాటు క్రమం తప్పకుండా వారు బడికి వచ్చేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు.



## ఎమ్మెల్సీని మర్యాద పూర్వకంగా కలిసిన ఆసరా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్) ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ శనివారం హైదరాబాదులోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆసరా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు,గ్రామీణ ప్రాంతాల్లో చేస్తున్న వినుత్న సేవా కార్యక్రమాల వివరాలను హరికృష్ణ ఎమ్మెల్సీకి వివరించారు. సామాజిక సేవా రంగంలో ఆసర సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు గడగోజు ఎల్లా చారి, నందిపాటి హరీష్, నర్రా ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపకుండా నాటకాలు ఆడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.

### సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపకుండా రిజర్వేషన్ల పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. శనివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన జిల్లా కార్యదర్శివర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 42 శాతం బిసి రిజర్వేషన్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేస్తామని రాష్ట్ర శాసనసభ, మంత్రి వర్గం ఆమోదించి గవర్నర్కు పంపారని గుర్తు చేశారు. బిల్లుపై గవర్నర్ సంతకం తర్వాత కేంద్రప్రభుత్వానికి పంపినా చట్టం చేయకుండా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయడం దుర్మార్గం అన్నారు. కేంద్ర ప్రభుత్వం దగ్గరకు రాష్ట్రప్రభుత్వాలు చేసిన బిల్లులను పంపితే వాటిని ఆమోదించకుండా సంవత్సరాల తరబడి సమయం పడుతుందని విమర్శించారు. ఆయా రాష్ట్రాల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని బిల్లులు తయారు చేసి పంపితే ఎందుకు ఆమోదించడంలేదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు గడువు పూర్తయి రెండేండ్లు కావస్తున్నా కాలయాపన చేయడం మంచి పద్ధతి కాదన్నారు. 42శాతం బిసి రిజర్వేషన్పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం జరిపి కేంద్ర ప్రభుత్వం దగ్గరకు ప్రతినిధుల బృందాన్ని తీసుకెళ్లి రిప్రెజెంటేషన్ చేయాలని కోరారు. సకాలంలో ఎన్నికలు జరగకపోవడం వల్ల స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం చెల్లించాల్సిన గ్రాంట్ చెల్లించకపోవడం వలన సమస్యలు పేరుకపోయాయని అన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో గ్రామాలు మరియు మురికి కూపాలుగా మారాయని, ప్రజలు అంటువ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే స్థానిక సంస్థలు పారిశుధ్యానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కోరారు. సోమవారం జరిగే రాష్ట్ర క్యాబినెట్లో ఎన్నికలు ఎప్పటిలోగా నిర్వహిస్తారో చర్చించి స్పష్టమైన ప్రకటన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్రెడ్డి, నారి అయిలయ్య, డి.మల్లేషం, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీళ, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, చిన్నపాక లక్ష్మినారాయణ, వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు. రైతులు తప్పుదోవ పట్టేలా వ్యవహరించకండి.

### యూరియా కొరత పై మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ స్పందన



( లోకల్ గైడ్ షాద్ నగర్ )కొందరు నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టేలా వ్యవహరిస్తున్నారని ,రైతులు,ప్రజలు ఇలాంటి వదంతులు నమ్మవద్దని,యూరియా సరిపడా యూరియా ఉందని వెల్లడించారు షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్...కొందరు యూరియా లేదని,రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పడం పట్ల మీడియా ద్వారా స్పందించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాట్లాడుతూ,,,ప్రతిపక్షాలకు తెలిసింది గోరంతా తెలియంది కొండంత లా వ్యవహారిస్తూ,అటు ప్రజలను,ఇటు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.స్థానిక ఎమ్మెల్యే శంకర్ సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేలా చూసుకోవాలని మాట్లాడుతున్నారని తెలిపారు.ఇలాంటి వదంతులు రైతులు నమ్మవద్దని కోరారు.రైతులకు కావాల్సిన యూరియా ఉందన్నారు.కేశంపేట,కొత్తపేట,తొమ్మిది రేకుల గ్రామాలలో రైతులకు కావాల్సిన యూరియా నిలువలు ఉన్నాయన్నారు.రైతులు పట్టా పాస్ పుస్తకాలు,ఆధార్ కార్డు తీసుకుని వెళ్లి కావాల్సిన యూరియాను తెచ్చుకోవాలన్నారు.

## న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి. కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ను బలోపేతం చేయాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్) న్యావాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ లీగల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అన్నారు. శనివారం నల్గొండలోని రెవెన్యూ అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు నాంపల్లి నరసింహ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా పదవులు పొందిన న్యాయవాదులు పార్టీ కార్యకర్తలకు తప్పనిసరిగా న్యాయ సహాయం అందించాలని కోరారు. పదవి పూర్తయిన తర్వాత పార్టీని విస్మరించడం సరైన విధానం కాదన్నారు. అదేవిధంగా పార్టీలో పని చేసిన న్యాయవాదులకే పార్టీ పరంగా వచ్చే పదవులలో అవకాశం కల్పించాలని అన్నారు. త్వరలో జరగబోయే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో అడ్వకేట్ ప్రొటెక్షన్, వెల్ఫేర్ బిల్లు పాస్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది న్యాయవాదులంతా హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాల నుంచి న్యాయవాదులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ అధికారంలో రావడంలో న్యాయవాదుల పాత్ర కూడా ఎంతో ఉందని తెలిపారు. న్యాయవాద వృత్తిలో ఎన్నో కష్టనష్టాలు ఉన్నాయని, వారి సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంత పరంగా చేస్తున్న కార్యక్రమాలన్నింటికీ న్యాయవాదులంతా మద్దతుగా ఉన్నారని తెలిపారు. న్యాయ వాదుల రక్షణకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సహకారంతో పిపీలు అయిన వారు తర్వాత కార్యకర్తలకు సమస్యలు వచ్చినప్పుడు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కోర్టులలో పార్టీ పరంగా పదవి వచ్చినంత సేపు పార్టీలో ఉండి ఆ తర్వాత పార్టీని, కార్యకర్తలను పట్టించుకోకపోవడం సరైన విధానం కాదని సూచించారు.పార్టీ కార్యకర్తలు కోర్టు కేసులు ఎదుర్కొంటున్నప్పుడు వారికి న్యాయ సహాయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి,పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు, న్యాయవాది నాంపల్లి భాగ్య, ఏజీపీలు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, వీరయ్య, న్యాయవాదులు నామిరెడ్డి మోహన్ రెడ్డి, మెమీన్ రోషన్ జమీర్, ఉమా శంకర్, మేడ మోహన్ రెడ్డి, నఫీస్ ఫాతిమా, చక్రవర్తి ,పాశం నరేష్ రెడ్డి, మామిడి శ్రీను, వెంకటేశ్వర్ రెడ్డి ,ఈ.దేవా, బిక్షపతి గౌడ్, రాజకుమార్, పొన్నం రవీందర్ ,రత్నారెడ్డి, లుక్మాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.అనంతరం లీగల్ సెల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ను జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.



## డిఎస్పీగా పదోన్నతి పొందిన ఇన్స్పెక్టర్ అశోక్ ను అభినందించిన ఎస్పీ



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ ప్రతినిధి):మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందులకు గాను దుమ్ముగూడెం సిఐగా విధులు నిర్వర్తిస్తున్న బి.అశోక్ ను డిఎస్పీగా పదోన్నతిని కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయగా,ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ను ఎస్పీ కార్యాలయంలో శనివారం ఇన్స్పెక్టర్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు.డిఎస్పీగా పదోన్నతి పొందిన బి.అశోక్ ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## రెండవ పిఆర్సి లో మినిమం వేతనం 26,000 ఇవ్వాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్) రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెండో పిఆర్సి ప్రకటించి అందులో మినిమం వేతనం 26000 నిర్ణయించి మున్సిపల్ కార్మికులకు వర్తింపచేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్గొండ పట్టణ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సిడిఎంఏ కార్యాలయం ముందు జరుగుతున్న ధర్నాకు నల్గొండ పట్టణం నుండి వెళ్తున్న మున్సిపల్ కార్మికుల వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెండో పిఆర్సి ప్రకటించాలని అందులో చివరి వేతనం 26000 నిర్ణయించి మున్సిపల్ కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈలోపు ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్న తరహాలో 24,500 రూపాయల వేతనం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు అంతా బడుగు బలహీన దళిత మైనార్టీ వర్గాలకు చెందిన కార్మికులని వారికి సమాజంలో గుర్తింపు పొందే విధంగా తమ కష్టానికి ఫలితమైన కనీస వేతనం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ తొలగింపులు అరికట్టాలని, నెలనెలా 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని, పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సక్రమంగా అమలు చేయాలని ఇండ్లు లేని మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వేతనాలు నిర్ణయించే వరకు దశలవారీగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య టౌన్ కన్వీనర్ దండెంపల్లి రవీందర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జక్కుల రవికుమార్, నల్గొండ పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ కత్తుల పద్మ చిక్కుల రాములు పాలడుగు వెంకటేశం కాటేపల్లి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపధ్యంలో అప్రమత్తంగా ఉండాలి...

## ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలి... ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు... కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష...





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపధ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, సీనియర్ ఐఏఎస్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం ఆయన కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డితో కలిసి భారీ వర్షాలు, సీజనల్ వ్యాధులు, యూరియా ఎరువుల నిల్వలు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ముఖ్యంగా జిల్లాలో శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ ఏరియాలలో ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్నందున, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఎస్సారెస్పీ పరీవాహక ప్రాంతంతో పాటు కాలువలు, చెరువులు, ఇతర జలాశయాలలో చేపలు పట్టడానికి ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహా, ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. వరద జలాలు ప్రవహించే ప్రాంతాల మీదుగా ప్రజలు రాకపోకలు సాగించకుండా నిషేధం విధించాలన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ఇదివరకు జిల్లాలో పలు ప్రాంతాల్లో కొందరు జలదిగ్బంధంలో చిక్కుకున్న సంఘటనలు నెలకొన్నాయని గుర్తు చేస్తూ, అలాంటి ప్రదేశాలకు ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరూ వెళ్లకుండా కట్టడి చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే, అవసరమైన పక్షంలో రాష్ట్రం నుండి సహాయక బృందాలు పంపించేలా చూస్తామని, స్థానిక పరిస్థితుల గురించి జిల్లా యంత్రాంగం ద్వారా ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, భారీ వర్షాల వల్ల వరద పరిస్థితి నెలకొంటే సమర్థవంతంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. పురాతన, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వర్షపు నీరు పెద్ద ఎత్తున నిలిచే కంటేశ్వర్ రైల్వే కమాన్, ముబారక్ నగర్ వంటి ప్రాంతాల పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని అన్నారు. ఎక్కడ కూడా చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా పరిస్థితులను పర్యవేక్షించాలని అన్నారు. కాగా, ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఔషధ నిల్వలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు, అతిసారం వంటివి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, అన్ని ప్రాంతాల రైతులకు ఎరువులు సరఫరా అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ తో పాటు అగ్నిమాపక శాఖ, పోలీస్, మున్సిపల్ తదితర కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08462-220183 కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని సూచించారు. భారీ వర్షాల పరిస్థితి గురించి వాతావరణ శాఖ అందిస్తున్న సూచనలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్థానికులను తరలించేలా పునరావాస కేంద్రాలనుకూడా గుర్తించి తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్ లు, చెరువులలో వచ్చి చేరుతున్న వరద జలాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు. కూలిపోయే స్థితిలో ఉన్న నిజామాబాద్ నగరంలోని 167 ఇళ్ల యజమానులకు ఖాళీ చేయాలని నోటీసులు అందించామని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా ప్రత్యేక బృందాలను నియమించామని తెలిపారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందన్నారు. విష జ్వరాలు ప్రబలిన కాల్పోల్ తండాలో వెంటనే వైద్య శిబిరం నెలకొల్పి, పరిస్థితి అదుపు తప్పకుండా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని, రైతుల్లో భరోసా కల్పించేలా అన్ని విక్రయ కేంద్రాల్లో స్టాక్ వివరాలతో కూడిన బోర్డు ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రామగిరి గ్రామంలో ఉన్న సర్వే.నం. 188 అసైన్డ్ భూమి బౌండరీలను గుర్తించి దళితులకు న్యాయం చేయాలి ఫూలే అంబేద్కర్ జాతర, మరియు





లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:శనివారం ఫూలే అంబేద్కర్ జాతర, మరియు పార్టీల ప్రతినిధులు తెల్కపల్లి మండలం, రామగిరి గ్రామాన్ని సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గూట విజయ్, ఫూలే - అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శివ ప్రసాద్, కె వి పి ఎస్ ప్రధాన కార్యదర్శి అంతటి కాశన్న మరియు బిఎస్పీ రాష్ట్ర %జుజ% మెంబర్ పృధ్వీరాజ్, జిల్లా ఇంచార్జ్ కళ్యాణ్, అసెంబ్లీ అధ్యక్షులు నాగేష్ మాట్లాడుతూ గుట్ట వెనకాల రామగిరి గ్రామంలో 10 నిరుపేద దళిత కుటుంబాలు తరాల నుండి జీవనం కొనసాగిస్తున్నాయని తెలిపారు. గత 2-3 నెలల నుండి నడిగడ్డ గ్రామంలోని కొంతమంది ఆధిపత్య కులాల వాళ్ళు మా భూమి ఇక్కడ ఉంది అనీ దళిత కుటుంబాల ఇండ్లకు కంప తీసుకుని వచ్చి అడ్డం పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. దళిత ఇండ్లకు ఏ విధంగా కంప అడ్డం పెడతారని ప్రశ్నించారు. బోనాల పండుగ కూడా స్వేచ్ఛగా చేసుకోకుండా రేణుక ఎల్లమ్మ గుడి చుట్టూ కూడా కంప వేశారని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన బోర్ చుట్టూ కూడా కంప వేసి దళితులను గ్రామంలోనే లేకుండా చూడాలని చేస్తున్నట్లు ఆరోపించారు. అసలు నడిగడ్డ గ్రామ ఆధిపత్య కులాల వారికి అసైన్డ్ భూములు ఎలా వచ్చాయి, ఎవరూ ఇచ్చారు అనీ ప్రశ్నించారు. 2 సంవత్సరాల నుండి ఒకే దళిత కుటుంబానికి చెందిన వారిపై 6 కేసులు నమోదు చేసి దళితుల జీవితాలను ఏం చేయాలనుకుంటున్నారో తెల్కపల్లి సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు. నడిగడ్డ గ్రామానికి చెందిన కుంట యొక్క తూం ఆధిపత్య కులాల వారు మూసివేస్తే వారిపై కేసులు ఎందుకు ఉండవని గర్జించారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని కూడా కంపతో నింపితే చట్టాలు, కేసులు ఏవి ఉండవా అనీ నీలదీశారు. పోలీస్ స్టేషన్ లో కనీసం దళితుల పిటిషన్లపై కౌంటర్ కేసులు కూడా ఎందుకు ఉండవు అనీ విమర్శించారు. ప్రజా పాలనలో ఆధిపత్య కులాలకు ఒక న్యాయం, దళితులకు ఒక న్యాయమా అనీ దుయ్యబట్టారు. రామగిరి దళితులకు న్యాయం జరిగేంత వరకూ దశల వారీ పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మండల ఇంచార్జ్ నాగన్న మరియు రామగిరి గ్రామ దళితులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్.ఎల్.డి సత్తాచాటుతుంది

విలువలు గల రాజకీయాలలో యువతకు ప్రాధాన్యం

ప్రజలలో చైతన్యం కోసం పాదయాత్ర చేపడతాం

ఆర్.ఎల్.డి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా కట్ట సతీష్ నియామకం





భద్రాద్రి కొత్తగూడెం( లోకల్ గైడ్ ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికలలో ఆర్ ఎల్ డి సత్తా చాటుతుందనిఆర్.ఎల్.డి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ అన్నారు. శుక్రవారం కొత్తగూడెంలోని ఉర్దూగర్లో కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా కట్ట సతీష్ ను నియమించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆర్.ఎల్.డి అధ్యక్షులు జయంత్ సింగ్ చౌదరి ఆధ్వర్యంలో పార్టీ మరింత బలపడుతుందని అన్నారు.విలువలు గల రాజకీయాలలో యువతకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రజలలో చైతన్యం కోసం త్వరలోనే పాదయాత్ర చేపడతామని, రెండు నెలల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. విద్య, వైద్య రంగాలలో రాష్ట్రం చాలా వెనకబడ్డదని, గత పాలకులు కుటుంబ పాలనలోనే నడిచిందని, ఆ కుటుంబంలో ప్రతి ఒక్కరు లక్ష కోట్ల రూపాయలు వెనక వేసుకున్నారని అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వంలో ఆర్థికంగా డబ్బులు లేక ఇబ్బంది పడుతుందన్నారు. యువతకు పొలిటికల్ పై బోధన అలాగే ఆన్లైన్లో స్పోకెన్ ఇంగ్లీష్ కూడా పార్టీ తరఫున నిర్వహిస్తామని తెలిపారు. జర్నలిస్టు నిఘా అనే వార పత్రికను కూడా పార్టీ నడిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు జానీ, ఉమ్మడి జిల్లా జనరల్ సెక్రెటరీ జి.వి, అశ్వారావుపేట జనరల్ సెక్రెటరీ ప్రసాద్ దొర, అంకినీయుడు ప్రసాద్, సమ్మయ్య మీనాక్షి, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో టీఎన్జీవో భవనంలో అవగాహన సదస్సు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్).మహిళభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారి కె.వి కృష్ణవేణి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం టీఎన్జీవో భవనంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమమునకు ముఖ్య అతిధులు గా పి. పురుషోత్తం రావు , డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, శ్రీ.ఎన్. భీమర్జున్ రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ అథారిటీ హాజరైనారు.అంగన్వాడీ




కేంద్రాలలో అందించే సేవలు, పోషణ ఆహారపదార్థాలు, లబ్దిదారుల హాజరు ను పెంచుట, చిన్నారుల భద్రత, చిన్నారుల రక్షణ, పనిచేసే చోట లైంగిక వేధింపుల పై, ఆడపిల్లలకు భరోసా, మహిళలు మరియు చిన్నారుల పై జరుగుతున్నా అఘాయిత్యాలు, పోషణ అభియాన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించనైనది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని (9) ఐసిడియస్ ప్రాజెక్ట్ ల సిడిపిఓలు, సూపర్ వైజర్ లు, పోషణ అభియాన్ సిబ్బంది, డి హెచ్ ఈ డబ్ల్యూ సిబ్బంది, భరోసా సిబ్బంది, సఖి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ నయాగార జలపాతం... సిర్నాపల్లి శీలం జానకిబాయి అలుగు... ఈ సంవత్సరం అలుగు పారడం మొదలు కావడంతో ప్రజల హర్షం...ఎప్పుడెప్పుడు వెళ్దామా అనుకున్న ప్రకృతి ప్రేమికుల కల నెరవేరిన సమయం... శీలం జానకి బాయి అలుగు పై ప్రత్యేక కథనం...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) చుట్టూ దట్టమైన అడవులు చెవులను తాకే రైలు కూతలు 40 అడుగుల ఎత్తు అలుగు నుంచి పడుతున్న జల సవ్వడులు, ప్రకృతి రమణీయతను చాటే ఈ దృశ్యాలు చూసిన వారెవరైనా మంత్రముగ్ధులు కావాల్సిందే... ఈ మధురానుభూతిని ఆస్వాదించాలంటే నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి మండలం సిర్నాపల్లి కి వెళ్లాల్సిందే. గత రెండేళ్లుగా జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షిస్తున్న ఈ జలపరవళ్లు జలపాతాన్ని తలపిస్తున్నాయి. ఉరుకులు పరుగులు క్షణం తీరిక లేని జీవితాలు కాస్త సేదతీరాలనుకుంటే చుట్టూ కాంక్రీటు ప్రపంచమే... ప్రకృతి ఒడిలో చల్లని గాలులు చెంపను తాకుతుంటే పక్షుల కిలకిలరావాలు చెవుల్లో తేనె పోసినట్టుగా హాయిని పంచుతుంటే.. కాసేపు కుటుంబంతోనో.. స్నేహితులతోనో గడపాలని అనుకోనివారుండరు. చదువులు, ఉద్యోగాలతో తీరికలేని జీవితాలు గడుపుతున్న నేటి తరానికి అదో హాయి... ఓ గుట్టుకో.. చెట్టుకో.. పుట్టల చుట్టూ తిరగడానికి బయల్దేరుతున్నారు.ప్రకృతి ఒడిలో పులకరించాలనుకునే వారికి నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి ఈ సంవత్సరం నేటితో స్వాగతం పలుకుతోంది. సిర్నాపల్లిలోని జానకీబాయి చెరువు నుంచి పారుతున్న అలుగు జలపాతాన్ని తలపిస్తోంది. 40 అడుగుల ఎత్తు నుంచి దూకుతున్న జలపరవళ్లు.. చుట్టూ పచ్చదనం.. పక్షుల కిలకిలరావాలు.. పైరగాలులలతో ఆ ప్రాంతమంతా ఆహ్లాదాన్ని పంచుతోంది.జానకీబాయి చెరువు తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగిన సిర్నాపల్లి సంస్థానంలో స్వర్ణ యుగంగా భావించిన రాణి జానకీబాయి పాలనలో నిర్మించిన చెరువులు, కోటలు ఇప్పటికీ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అందులో మూడేళ్ల క్రితం వెలుగులోకి వచ్చిన జానకీబాయి చెరువు అలుగు నుంచి పడుతున్న జలపరవళ్ల తడిసి ముద్ద అయ్యేందుకు సందర్శకులు తరలివస్తున్నారు.జలపరవళ్లుజిల్లా కేంద్రానికి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిర్నాపల్లి గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలోని దట్టమైన అడవిలో నల్లవెల్లి, సిర్నాపల్లి గ్రామాల్లోని ఆరు చెరువులను నింపడానికి సుమారు రెండు వందల ఏళ్లకు పూర్వం రాణి జానకీబాయి చెరువు తవ్వించారు. ఈ చెరువు అలుగు 100 అడుగుల పొడవు, 40 అడుగుల ఎత్తులో రాతితో నిర్మించారు. చెరువు నిండి అలుగు పారుతుంటే.. ఆ నీరంతా 40 అడుగుల ఎత్తునుంచి జలపాతంలా పారుతూ ప్రకృతి ప్రేమికులను ఆకర్షిస్తోంది.

## రోటరీ ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక సీమంతం



భద్రాద్రి కొత్తగూడెం (లోకల్ గైడ్ ప్రతినిధి)రోటరీ మెటర్నల్ చైల్డ్ హెల్త్ వారోత్సవాల్లో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో స్థానిక గాజుల రాజం బస్తీలోని అంగన్వాడి సెంటర్ నందు గర్భిణీలకు సామూహిక సీమంతం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ వార్డ్ కౌన్సిలర్ బాలిశెట్టి సత్యభామ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు ఆహారం ఆరోగ్యం పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం చేస్తున్నటువంటి సామాజిక సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జక్కుల రవికుమార్, శ్రీరామనేని చలపతిరావు, సీనియర్ రొటేరియన్లు అంకం పాపయ్య , సిరిమల్ల సత్యనారాయణ క్లబ్ పూర్వ అధ్యక్ష కార్యదర్శులు సుజాత, దుర్గారాణి, ట్రైనర్ ఆనంద్ కుమార్ , నాగ రాజశేఖర్, పగడాల సుధారాణి, సూరిశెట్టి భాస్కర్, మేకల నాగబాబు , అంగన్వాడీ సూపర్వైజర్ బి శారద, తదితరులు పాల్గొన్నారు

## బీజేవైఎం జనగామ ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్



జనగామ జిల్లా. లోకల్ గైడ్ (ప్రతినిధి):-బీజేవైఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు జంగా రాజవేంకట నర్సింహా రెడ్డి అధ్యక్షాతన కార్గిల్ విజయ్ దివాస్ పురస్కరించుకొని సెమినార్ నిర్వహించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేవైఎం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు రిటైర్డ్ ఆర్మీ కల్నాల్ డా బిక్షపతి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1999 నాటి కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దళాలపై సాధించిన విజయాన్ని స్మరించుకోవడానికి భారతదేశం ప్రతి సంవత్సరం జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్(కార్గిల్ విజయ్ దివాస్)ను జరుపుకుంటుందాని అన్నారు, భారత సాయుధ బలగాల ధైర్యసాహసాలకు, ధైర్యానికి, త్యాగాలకు దేశం మొత్తం నివాళులర్పిస్తుందాని ఈ రోజున మన జాతి గౌరవం కోసం పోరాడిన వీరులకు నివాళులు అర్పిస్తూ కార్గిల్ విజయం ప్రాముఖ్యతను, యుద్ధాన్ని ఆవిష్కరించిన సంఘటనలను ప్రతిబింబిద్దాని ఈ సందర్భంగా తెలిపారు,ఆనాటి పరిస్థితులను వివరిస్తూ జమ్మూ, కాశ్మీర్‌లోని కార్గిల్ జిల్లాలో భారత నియంత్రణలో ఉన్న భూభాగంలోకి పాకిస్తానీ దళాల చొరబాటు కార్గిల్ యుద్ధాన్ని తీవ్రతరం చేసిన 1999 వేసవి అది. శత్రు దళాల దాడికి ప్రతీకారంగా, చొరబాటుదారులను వెనక్కి నెట్టి, వ్యూహాత్మక స్థానాలను తిరిగి పొందేందుకు భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్ ' ప్రారంభించిందాని. దాదాపు 3 నెలల యుద్ధం తర్వాత జూలై 26, 1999 నాటికి భారత బలగాలు కార్గిల్ సెక్టార్ నుండి చొరబాటుదారులను విజయవంతంగా తరిమికొట్టాయని అప్పటి నుండి మన సైనికుల త్యాగాలను పురస్కరించుకుని భారతదేశం ఈ కార్యక్రమాన్ని 'కార్గిల్ విజయ్ దివస్'గా జరుపుకుంటోందాని వక్తలు తెలిపారు, అంతేకాకుండా కార్గిల్ వీరుల త్యాగలను మరియు ధీరత్వాన్ని దేశం, దేశ ప్రజలు స్మరించుకుకోవడం మన కర్తవ్యం అని తెలిపారు, ఈ యొక్క కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు విజయ్, దడిగే రవి, చింతకింది సంతోష్, ఊళ్లేంగుల రాజు, రాఫ్తార్ సింగ్, శ్రీకాంత్, పవన్, చందు తదితరులు పాల్గొన్నారు,

## రైతు పండుగ సంబరాలు జరపడం కాదు రైతులకు సరిపడింత యూరియని అందించండి

**ఎమ్మెల్సీ నగర్ కుంట నవీన్ రెడ్డి కేశంపేట్,కొత్తపేట పిఎసిఎస్ కార్యాలయలలో యూరియా కొరకు బారులు తీరిన రైతులు పోలీసులను కాపలా పెట్టి యూరియా సరఫరా చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం రెండు రోజుల్లో రైతులందరికీ సరిపడినంత యూరియా అందించాలి రైతులందరికీ అన్ని చోట్ల యూరియాని అందుబాటులో ఉంచేలా అధికారులు దృష్టి పెట్టాలి సొంత జిల్లాలోనే రైతులకు యూరియాని సరిపడా అందించలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) సొంత జిల్లాలోనే రైతులకు యూరియాని సరిపడా అందించలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏంసమాధానం చెబుతారని యూరియా కొరత పట్ల ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యంపై మండిపడ్డారు.పంట దిగుబడి పెరగాలంటే యూరియా ప్రాముఖ్యత ఎంత ముఖ్యమైందో తెలిసికూడా రైతులకు సరిపడా యూరియాని అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులకు యూరియా సరఫరా చేయాలంటే పోలీసులను కాపలా పెట్టుకొని మరీ సరఫరా చేయడం ప్రభుత్వ వైఫల్యానికి ఇది నిదర్శనమని ఇదే నా రైతులపైన చూపించే ప్రేమా? రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పండగ సంబరాలను గొప్పగా ప్రచారం చేసుకొని సంబరాలు జరుపుకోవడంలో చూపిన శ్రద్ధ సమయానికి రైతులకు యూరియా అని సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని దీనికి నిదర్శనమే షాద్ నగర్ లోని కేశంపేట మండలంలోని కేశంపేట మరియు కొత్తపేట పిఎసిఎస్ కార్యాలయాల వద్ద రైతులందరూ పెద్ద సంఖ్యలో బారులుతీరిన సందర్భాన్ని చూస్తే జిల్లాలో యూరియా కొరత ఎంత మొత్తంలో ఉందో అనేది స్పష్టంగా కనబడుతుందని కొరత ఉన్నందుకే పోలీసులను కాపలా పెట్టి యూరియాని అందిస్తున్నారని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. అంతేకాకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నడూ రైతులకు యరియా కొరకుగాని విత్తనాల కొరకుగాని ఎప్పుడూ బారులు తీరలేరని గుర్తు చేస్తూ,రెండు రోజుల్లో రైతులకు సరిపడినంత యూరియాని అందుబాటులోకి తీసుకువచ్చే దానిపైన జిల్లా మంత్రులు,అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు.

# పరమవీరచక్ర కల్నల్ సంతోష్ కుమార్ విగ్రహం ఆవిష్కరణ. ఘనంగా నివాళులు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్)భారత్ భూభాగాన్ని కాపాడడం కోసం చైనా సైనికులతో సరిహద్దులో వీరోచిత పోరాటం చేసి 2020 జూన్ 15వ తేదీన గాల్వాన్ లోయలో అసువులు బాసిన కర్నాల్ పరమవీరచక్ర సంతోష్ కుమార్ విగ్రహాన్ని కార్గిల్ దివాస్ దినోత్సవం సందర్భంగా స్థానికంగా ఉన్న ఆర్య సమాజంలోని జై జవాన్ సైనిక శిక్షణ కేంద్రంలో దాత ఈగ దయాకర్ గుప్త అందజేసిన సంతోష్ కుమార్ విగ్రహాన్ని అమరవీరుడు సంతోష్ కుమార్ తల్లిదండ్రులు బికమల ఉపేందర్ మంజులలు విగ్రహాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా అమరవీరుడు సంతోష్ కుమార్ కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కల్నల్ సంతోష్ కుమార్ తల్లిదండ్రులకు సైనిక కేంద్రం నిర్వాహకులు, కొండోజు సత్యనారాయణ పుష్పాలతో పాదపూజ చేసి శాలువాలతో ఘనంగా సన్మానించి జాతీయ పతాకాన్ని అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా పరమవీరచక్ర కల్నల్ సంతోష్ కుమార్ తండ్రి ఉపేందర్ మాట్లాడుతూ తన కుమారుడు దేశ సేవలో అమరుడు అవడం దేశ మొత్తం తన కుమారుని గౌరవించి కీర్తించడం గర్వకారణంగా ఉందన్నారు. తన కుమారుని వలెనేటి యువత సైన్యంలో చేరి దేశ రక్షణకు పాటుపడాలన్నారు. గాల్వాన్న్ కార్గిల్లో పల్గాంలలో ఎంతోమంది సైనికులు దేశం కోసం పోరాడి వీర మరణం చెందారని వారందరికీ నివాళు లర్పిస్తున్నటిలు లుతెలిపారు .తన కుమారుని సాహసాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం అత్యున్నతమైన పరమవీరచక్ర బిరుదునివ్వడం తనకు తన కుటుంబానికి ఈ దేశం ఎంతో గౌరవం ఇచ్చినట్లు అయిందని అన్నారు. విగ్రహ దాత ఈగ దయాకర్ గుప్తా మాట్లాడుతూ సంతోష్ కుమార్ దేశం కోసం ప్రాణాలర్పించడం గర్వంగా ఉందని సూర్యాపేటలో తాము సంతోష్ కుమార్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సంతోష్ కుమార్ విగ్రహాన్ని భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తామన్నారు. సంతోష్ కుమార్ ఈ దేశానికి గర్వకారణమన్నారు .సైనిక కేంద్రం నిర్వాహకులు ఎక్స్ సర్వీస్మెన్ కొండోజు సత్యనారాయణ మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో తాను కూడా పాల్గొనానని సంతోష్ కుమార్ ని స్ఫూర్తిగా చూసుకొని భావి భారత సైనికులను తయారు చేయడానికి శిక్షణ కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో. లైన్స్ క్లబ్ నల్గొండ సభ్యులు వివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొని సంతోష్ కుమార్ కు ఘన నివాళులర్పించి ఆయన తల్లిదండ్రులను సన్మానించారు కార్యక్రమంలో కూరెల్లి శ్రీనివాసచారి సైనిక శిక్షణ పొందుతున్న యువతీ యువకులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపి లు తమ పరిధి కంటే దాటి చికిత్స చేస్తే కటీన చర్యలు డాక్టర్ సబ్ కలెక్టర్ కిరణ్మయి...



కామారెడ్డి జిల్లా ప్రతినిధి(**లోకల్ గైడ్**):కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఎంసిహెచ్ ఆస్పత్రిలో డివిజన్ పరిధిలోని ఆర్ఎంపీ,పీఎంపీ బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి లతో సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ఎంపి, పిఎంపి లు ప్రథమచికిత్స మాత్రమే చేయాలని యాంటీ బయోటిక్స్, స్టెరాయిడ్స్, ఫ్లూయిడ్స్,ఎక్కించరాదని,ఇంజెక్షన్ లు



ఇవ్వరాదని సూచించారు... తమ పరిధి దాటి ఎటువంటి చికిత్సలు చేయకూడదని,అలా చేసినచో వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్.ఎం.పి.ల చికిత్స వల్ల డివిజన్ పరిధిలోని గత కొన్ని రోజుల క్రితం ఎంతోమంది అనారోగ్యం పాలై తమ ప్రాణాలు కోల్పోయారని అన్నారు..ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని తమ విలువైన ప్రాణాల గురించి అప్రమత్తంగా ఉంటూ క్వాలిఫైడ్ డాక్టర్ల దగ్గరే చికిత్స చేయించుకోవాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ.దివ్య, డాక్టర్ రోహిత్, సి.ఐ. అశోక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దయానంద్ పాల్గొన్నారు.

# ఎం.జీ.ఎం. హాస్పిటల్ లోని డి - అడిక్షన్ సెంటర్ ఓ.పి. ప్రారంభం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ

హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వరంగల్ ఎం.జీ.ఎం. హాస్పిటల్ లోని డి – అడిక్షన్ సెంటర్



ఓ.పి. విభాగంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "సమాజంలోని పేదలు మరియు వెనుకబడిన వర్గాలకు సులభంగా అందుబాటులో ఉండే చట్టపరమైన సహాయాన్ని అందించడానికి లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు ఉద్దేశించబడ్డాయి అని తెలిపారు. ఈ సెంటర్ లో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను నిర్వహించే పారా లీగల్ వాలంటీర్ వై.సిందూజ ప్రజలకు న్యాయ సేవలను అందించడంతో పాటు, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారితో, వారి స్నేహితులతో లేదా కుటుంబ సభ్యులతో మాట్లాడటం, కౌన్సెలింగ్ తదితర ప్రత్యామ్నాయ కార్యకలాపాలను చేపట్టడం జరుగుతుంది, తద్వారా మత్తు పదార్థాల బారిన పడిన ప్రజలు కొంతమేరకైనా మారతారేమోనని ఆశిస్తున్నాం. న్యాయ సలహా మరియు ప్రత్యుత్తరాలు, దరఖాస్తులు, పిటిషన్‌లను రూపొందించడంలో సహాయం చేయడం లీగల్ ఎయిడ్ క్లినిక్ యొక్క బాధ్యత అని తెలిపారు. ఈ లీగల్ ఎయిడ్ క్లినిక్ కేవలం ప్రతి శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని, ఎటువంటి సమస్యలనైనా ఈ క్లినిక్ లో తెలియపరిచి, న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్, ఎం.జీ.ఎం. సూపరింటెండెంట్ కిషోర్, సైకియాట్రి హెచ్.ఓ.డి. శ్రీనివాస్, ఆర్.ఎం.ఓ అశ్విన్, సైకియాట్రి ఫ్యాకల్టీ మురళీకృష్ణ, చిన్నికృష్ణ, పారాలి ఈగల్ వాలంటీర్ వై.సింధుజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.జిల్లా న్యాయసేవాధికార సంస్థ, వరంగల్.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రయోగాత్మక విద్యను అందించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ : లోకల్ గైడ్ :జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంపై దృష్టి సారించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం కడెం మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అకస్మాత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, స్టోర్ రూమ్, వంటగది వంటి ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. సందర్శనలో భాగంగా కలెక్టర్ స్వయంగా ఏడవ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రంలోని దర్పణాలు పాఠాన్ని బోధించి, పటాలు గీయించారు. విద్యార్థుల దగ్గరుండి జవాబులు తెలుసుకున్నారు. తద్వారా సృజనాత్మకత పెరిగేందుకు ప్రయోగాత్మక విద్య ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతిరోజూ అన్ని తరగతుల్లో కనీసం 15 నిమిషాల పాటు చదవడం నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే, కొత్తగా చేరిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, యూనిఫార్ములు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ సిలబస్ ప్రగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బోర్డు పరీక్షలకు లక్ష్యంగా ఇప్పటి నుంచే చదువులకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, ఇతర వసతులపై విద్యార్థులే స్పందించేలా ప్రశ్నలు అడిగారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలో ఎంపీడీవో అరుణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ : లోకల్ గైడ్ :ప్రభుత్వం పేద ప్రజలకు నూతనంగా అందిస్తున్న రేషన్ కార్డులతో అర్హులందరికీ ఉచిత సన్న బియ్యం అందుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం కడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మా బొజ్జు పటేల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి హరికిరణ్ తో కలిసి కలెక్టర్ అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అన్నింటికి రేషన్ కార్డులే ప్రామాణికం అని, గత కొద్ది రోజులుగా నూతన రేషన్ కార్డులు అందకపోవడంతో ప్రజలు అవస్థలు పడ్డారని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన రేషన్ కార్డుల ద్వారా ప్రజలందరికీ ఆరు కిలోల చొప్పున రేషన్ దుకాణాల ద్వారా ఉచిత సన్న బియ్యం అందుతాయని చెప్పారు. కడెం మండలంలో 966 నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు. 2 వేలకు పైగా రేషన్ కార్డులలో పేర్లు చేర్చడం జరిగిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా ప్రజలకు నూతన రేషన్ కార్డులు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గంలో దాదాపు 20 వేల కుటుంబాలకు లబ్ధిచేకూరిందని తెలిపారు. ప్రజలకు నూతన రేషన్ కార్డులు అందించడం ద్వారా ప్రభుత్వం అందించు అన్ని పథకాల ఫలాలు పొందుతారని అన్నారు. నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేయడంతో మరింత మంది ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, వంటగ్యాస్ సబ్సిడీ, వంటి ఎన్నో పథకాలను అదనంగా పొందుతారని అన్నారు. పేద ప్రజలందరూ పస్తులు ఉండకుండా నాణ్యమైన ఆహారాన్ని మూడు పూటలా కడుపునిండా తినాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత బృందాలు ప్రభుత్వ పథకాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, తదితర అంశాలపై అవగాహన కలిగేలా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ పడిగెల భూమన్న భూషణ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, రేషన్ కార్డుల లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం పోరాట ఫలితంగా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులు...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) కొనేళ్లుగా తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కోర్సులు పెట్టాలని పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టిందని,ప్రజాప్రతినిధులను, అధికారులను ప్రశ్నించి నిలదీసిందని దీని ఫలితంగానే తెలంగాణ యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కోర్సులు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్,జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్ తెలిపారు.తెలంగాణ యూనివర్సిటీలో యూనివర్సిటీ పిడిఎస్ యూ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులు పెడుతున్న దృష్ట్యా విద్యార్థినులకు హాస్టల్స్ సరిపోవడం కష్టమవుతుందని తొందరగా నూతన గర్ల్స్ భవనాన్ని నిర్మించాలని, సరిపోయే ఫ్యాకల్టీని భర్తీ చేయాలని, భవిష్యత్తులో మరిన్ని ఇంజనీరింగ్ కోర్సులు మరియు మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఉపాధి కోర్సులు తీసుకురావడానికి యూనివర్సిటీ అధికారులు ప్రయత్నం చేయాలని అదేవిధంగా కొత్త భవనాలు, ఆడిటోరియం , స్టేడియం, నిర్మించాలని డిమాండ్ చేశారు .యూనివర్సిటీ అభివృద్ధి కోసం నిరంతరం పిడిఎస్ యూ విద్యా సంఘం పోరాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ పిడి ఎస్ యూ నాయకులు రాకేష్, కే.గౌతం రాజ్, రాజేందర్,రాము తదితదిరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గురుకులాల్లో అవసరమైన వసతులన్నీ సమకూర్చాలి

### - కలెక్టర్ బి.యం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :ప్రభుత్వ గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన వసతులన్నీ సమకూర్చాలని కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం కేటిదొడ్డి మండలానికి చెందిన పూటన్ పల్లి గ్రామంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలు, వసతుల స్థితిగతులపై కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, మౌలిక వసతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విద్యార్థుల భద్రత, పరిశుభ్రత, ఆరోగ్యం విషయంలో రాజీ లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. సూచించారు. ప్రతి తరగతిలో విద్యార్థులకు పాఠాలు స్పష్టంగా అర్థమయ్యేలా విద్యను బోధించాలనీ, భోజనం నాణ్యతపై రాజీ లేకుండా మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించా లన్నారు. విద్యతోపాటు క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని, పాఠశాల పరిసర పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థుల్లో శుభ్రతపై అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలని, తరచూ ముఖాముఖి సంభాషణల ద్వారా వారి సమస్యలు తెలుసుకొని, ప్రోత్సహించే విధంగా ముందుండాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్, పాఠశాలలో అందుతున్న వసతులపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు నిరంతరం కష్టపడి చదివి మెరుగైన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. భవిష్యత్ నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వం పూర్తిగా అందిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాలల ఇన్చార్జి ప్రిన్సిపల్ సుచరిత, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విపత్కర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు ఎన్డీఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉండాలి

# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ : లోకల్ గైడ్ :భారీ వర్షాల వలన వచ్చే విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అన్ని సమయాల్లో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం కడెం ప్రాజెక్టు వద్ద నిర్వహించిన మాక్‌డ్రిల్‌ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ ప్రత్యేక అధికారి హరికిరణ్, ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం చేపట్టిన రక్షణ విన్యాసాలను పరిశీలించిన అనంతరం బోటులో ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల వల్ల వరదలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భయపడాల్సిన అవసరం లేదని విపత్కర పరిస్థితుల్లో స్పందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉందని కలెక్టర్ వివరించారు. ప్రాజెక్టు గేట్లు, నీటి మట్టం, ఇన్‌ఫ్లో తదితర అంశాలపై అధికారులను అడిగి తాజా పరిస్థితిని తెలుసుకున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు అధిక వరద ప్రవాహానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ అమర్ ప్రతాప్ సింగ్, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో రక్తదాన శిబిరం




కామారెడ్డి,లోకల్ గైడ్ :కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "గత




సంవత్సరం కామారెడ్డి జిల్లా రక్తదాన రంగంలో రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు పొందిందని అన్నారు . ఈ ఏడాది కూడా పేద మరియు అవసరమైన వారికి అత్యవసర సమయంలో రక్తాన్ని అందించేందుకు శాఖల మధ్య సమన్వయంతో మరింత బలోపేతంగా ఈ కార్యక్రమాలు జరగాలని తెలిపారు. రక్తదాన శిబిరాన్ని పురస్కరించుకుని, గవర్నర్ అవార్డు పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ శాఖల అధికారులను సన్మానించి, మమెంటోలు అందజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఎం. రాజన్న ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి నెల రెండు లేదా మూడు రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ శాఖలు ముందుకొచ్చి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు వి . విక్టర్, చందర్ రాథోడ్ , ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారి దయానంద్, గ్రౌండ్ వాటర్ శాఖ సతీష్ యాదవ్,బీసీ వెల్ఫేర్ అధికారి షకీల్, చక్రధర్, డీఎస్సీ ఓ. వెంకటేష్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఎం. రాజన్న,కార్యదర్శి బి. రఘు కుమార్,కరస్పాండెంట్ డాక్టర్ పీ వి నరసింహం,డిసీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మాతృ మరణాలు సంభవించరాదు - జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :ప్రభుత్వ ఆసుపత్రులలో మాతృ మరణాలు సంభవించకుండ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో గట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరిగిన మాతృ మరణాలపై, వైద్య సిబ్బందికితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లాలో ఎక్కడా మాతృ మరణాలు జరగకుండా వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పని చేయాలని లేనిచో శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వైద్య సిబ్బందిని హెచ్చరించారు. మాతృ మరణాలు సంభవించకుండా వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు, సమన్వయం చేసుకుంటూ గర్భిణీ స్త్రీలను, బాలింతలకు మెరుగైన

## హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్




నాగర్ కర్నూల్ జిల్లా(**లోకల్ గైడ్**):కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన హామీలను ఏమాత్రం కూడా అమలు చేయడం లేదని రాజకీయ విమర్శలకు మాత్రమే పరిమితమైందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ సాగర్ అన్నారు శనివారం జిల్లా కమిటీ సమావేశం పార్టీ కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నెలల కాంగ్రెస్ పరిపాలన ఇచ్చిన హామీలను నామమాత్రంగా అమలు చేస్తూ పూర్తిస్థాయిలో అమలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారనే విమర్శించారు కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలు అడిగే ఏ ఒక్క సమాధానం కూడా పార్లమెంటులో సమాధానాలు చెప్పడం లేదని ప్రశ్నించిన వారిని హిందూ వ్యతిరేకులుగా చిత్రీకరిస్తుందని అన్నారు పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా కల్పించలేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ పూర్తిగా మరుగున పడ్డాయని పాలమూరు రంగారెడ్డి పనులు ఎక్కడివక్కడ ఆగిపోయాయని ఈ జిల్లా రైతాంగానికి పూర్తి అన్యాయం చేస్తున్నదని అన్నారు ప్రజా సమస్యలపై రెండు నెలల పాటు సిపిఎం పార్టీ అవిశ్రాంత పోరాటానికి సిద్ధమవుతున్నదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి ఇచ్చిన హామీలను అమలయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పర్వతాలు కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ కే గీత సి ఆంజనేయులు బి ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు నరసింహ మల్లయ్య పరశురాములు శ్రీనివాస్ శంకర్ నాయక్ శివవర్మ రామయ్య నాగరాజు అశోక్ తారా సింగ్ పాల్గొన్నారు

## కోర్టు కేసుల పురోగతిపై సమీక్షా సమావేశం.
## సమాలోచనలలోన్యాయమూర్తి శ్రీవాణి,
## జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.



నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్ జిల్లా న్యాయ మండలిలో, జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీవాణి గారి అధ్యక్షతన, జిల్లా పోలీసు అధికారి డా.జి.జానకి షర్మిల సమక్షంలో కేసుల పురోగతిపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించబడింది.ఈ సందర్భంగా న్యాయమూర్తి, పోలీసు అధికారులకు,కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేస్తూ, పెండింగ్‌లో ఉన్న కేసులు, వారెంట్ల అమలు, చార్జ్‌షీట్లు దాఖలు వంటి అంశాలపై విపులంగా చర్చ జరిగింది.కేసుల విచారణలను వేగవంతం చేయాలని, సకాలంలో చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని, న్యాయ ప్రక్రియలు ఆలస్యంకాకుండా చూడాలని, సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమీక్షలో జిల్లా న్యాయమూర్తి శ్రీ వాణి, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు జిల్లా సబ్ జడ్జి శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ రాధిక, ఆర్ డి ఓ రత్న కల్యాణి, భైంసా ఏ ఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన,ఇన్స్పెక్టర్లు ఎఎస్ఐ లు, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్స్,ఇతర కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి



తుర్కపల్లి, **(లోకల్ గైడ్):** విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం జరిగింది. బాధిత రైతు బిచ్చల ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే తన పాడి గేదెను మేతకు మేపడానికి వెళ్లే క్రమంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఉన్న ట్రాన్స్ఫారం వద్ద ఉన్న పచ్చగడ్డిని మేస్తుండగా కరెంటు షాక్ తో పాడి గేదే అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. రోజు సుమారు 6 లీటర్లు పాలిచ్చే లక్ష రూపాయల విలువగానే పాడి గేదే మృతి చెందడంతో బాధిత కుటుంబం కన్నీటి పర్యంతమయ్యారు. తమ జీవనోపాధి దెబ్బతిందని, బాధిత కుటుంబాన్ని విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు. కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ ల వద్ద రక్షణ కోసం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## కామారెడ్డి లో కిమ్స్, రోటరీ ఐఎంఏ వారి
## ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం



కామారెడ్డి ,లోకల్ గైడ్ : కామారెడ్డిలో రోటరీ క్లబ్, కిమ్స్, ఐఎంఏ వారి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కళా భారతి ఆడిటోరియంలో శనివారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ విచ్చేసి ఈ ఉచిత క్యాన్సర్ శిబిరం ద్వారా నిర్వహిస్తున్న వైద్య సేవలను పరిశీలించి జిల్లాలో ఇలాంటి క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు రోటరీ క్లబ్,ఐఎంఏ,కిమ్స్ హాస్పటల్ వారిని అభినందించారు. పేద ప్రజలు అధికంగా ఉన్న కామారెడ్డి జిల్లాలో ఇలాంటి శిబిరాల వల్ల ప్రజల ఆరోగ్యానికి మంచి మేలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు . ఇలాంటి శిబిరాలు మరిన్ని నిర్వహించేందుకు కృషి జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎం వో ప్రమీల, కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ .మధు, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఆర్కె గ్రూప్ ఆఫ్ కాలేజెస్ సీఈఓ డాక్టర్ యం . జైపాల్ రెడ్డి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ గీరెడ్డి రవీందర్ రెడ్డి, ఎల్లారెడ్డి సిడిపిఓ రాణి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు.రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో కిమ్స్ హాస్పిటల్ వారు ఉచిత క్యాన్సర్ శిబిరం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. దాదాపు 300 మంది ఈ క్యాన్సర్ పరీక్ష చేసుకోవడం జరిగిందని తెలియజేశారు. జిల్లాలో మొదటి సారి ఈలాంటి శిబిరం నిర్వహించడం వలన చాలా మంది నిరుపేదలకు ఉపయోగపడిందని చెప్పినారు. కిమ్స్ డాక్టర్ మధు మాట్లాడుతూ కామారెడ్డి ఐయంఏ, రోటరీ క్లబ్ వారి సహకారం తో ఉచిత క్యాన్సర్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ,ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు అభినందనలు తెలిపారు. క్యాన్సర్ వ్యాధి భయానిక వ్యాధి కాదని, ప్రజలు క్యాన్సర్ పరీక్షలు చేసుకోవడం వల్ల ముందస్తుగా క్యాన్సర్ మహమ్మారిని అరికటవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రోటరీ క్లబ్ అధ్యక్షులు శంకర్,సెక్రటరీ సబ్బాని కృష్ణ హరి, ట్రెజరర్ వెంకట రమణ,రోటరీ సభ్యులు రాజనర్సింహా రెడ్డి , డా. బాలరాజు, సుధాకర్ ,నాగభూషణం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .




## ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి
## కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి
### శ్రీ కాకతీయ హైస్కూల్ లో ముగిసిన ఎలక్షన్స్







లోకల్ గైడ్ షాద్ నగర్ :- రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లోని శ్రీ కాకతీయ హైస్కూల్ స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి అధ్యర్యంలో వారం రోజులుగా సాగుతున్న ఎన్నికల హడావిడి ఈ రోజు తో ముగిసింది. స్కూల్ పీపుల్ లీడర్ క్లాస్ పీపుల్ లీడర్ )కొరకు జరిగిన ఈ ఎన్నికల్లో స్కూల్ పీపుల్ లీడర్ 1 గా ఎస్. భవాని, స్కూల్ పీపుల్ లీడర్ 2 గా సాయి పునీత్ ఎన్నికయ్యారు.ఇంకా 1 గా సినోహ్, లోహిత్, విశాల్, విగ్నేష్, కార్తిక్, సాయి చరణ్, పి. చరణ్ అలాగే 2గా నిహారిక, మరియం, గౌరవ్, అన్షద్ వైష్ణవ్, తపశ్రీ, శ్రీ లక్ష్మి ఎన్నికయ్యారు. సాధారణ ఎన్నికల మాదిరిగా సాగిన ఈ ఎలక్షన్స్ లో నామినేషన్ ప్రక్రియ, ప్రచారం,ఓటు హక్కు ను ప్రతి విద్యార్థి వినియూగించుకున్నారు. దీనికి ముఖ్య అతిథిగా కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పాల్గొని పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్కూల్ దశ నుండే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని సమాజం పట్ల వారికి భాద్యత, అవగాహనా కలిగి ఉండాలనే ఉదేశ్యంతో ఈ ఎన్నికలు నిర్వహించడం అభినందనీయమని స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి, స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను కొనియాడారు.

## ఉదయం రెండు గంటలు తప్ప
## ప్రజలకు అందుబాటులో ఉండని కూకట్ పల్లి ఎమ్మెల్యే

-హౌసింగ్ బోర్డును ఏర్పాటు చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వం

-పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది.

-ఎమ్మెల్యే కనుసన్నల్లోనే కూకట్ పల్లిలో కబ్జాలు

-కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోనే అభివృద్ధికి పది కోట్ల మంజూరు

-టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్..బండి రమేష్



కూకట్ పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పనిచేస్తుందని టిపిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యే అని చెప్పుకునే కృష్ణారావు రోజుకు రెండు గంటలకు మించి ప్రజలకు అందుబాటులో ఉండడని పేరుపొందిన ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో అభివృద్ధి జరగడంలేదని హౌసింగ్ బోర్డ్ భూములను అమ్ముకుంటున్నారని కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై బండి రమేష్ శనివారం మూసాపేట్ లోని హేమ దుర్గాభవాని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక పాలన చేస్తోందని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతో%శీ%దన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా 200 కోట్ల మంది మహిళామణులు ప్రయాణం చేశారన్నారు. రూ 500 కే గ్యాస్ రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంటు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మహిళా సాధికారత దిశగా ఎన్నో కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. వరి వేస్తే ఉరి అన్న నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు తీరని ద్రోహం చేసిందన్నారు రైతు క్షేమంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.23 వేల కోట్ల రుణమాఫీ చేసిందని రైతు భరోసా కింద రూ.9,000 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించింది అన్నారు. ఇక కుకట్ పల్లి నియోజకవర్గం విషయానికి వస్తే ఎమ్మెల్యే కృష్ణారావు సాంకేతికంగా గెలిచినా నైతికంగా ఓడిపోయాడని, అతని గెలుపును తాను అంగీకరించడం లేదని బండి రమేష్ పేర్కొన్నారు. కృష్ణారావు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగడం లేదంటూ నానాయాగి చేసే కృష్ణారావు ఎమ్మెల్యేగా గత 11 ఏళ్లుగా నియోజకవర్గానికి ఏం చేశాడంటూ రమేష్ ప్రశ్నించారు. ప్రత్యర్థి వర్గాల ఫోన్లు ట్యాప్ చేయించడం, అధికారులను బెదిరించడం, ప్రశ్నించిన వారి మీద కేసులు పెట్టడం, బెదిరించడం తప్ప అతను నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని రమేష్ ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాప్ అయిన వారి పేర్లను ఆయన మీడియాకు వెల్లడించారు రోజుకు రెండు గంటలు మించి ప్రజలకు అందుబాటులో ఉండని ఎమ్మెల్యే ప్రభుత్వంపై తరచూ పనికిరాని, పసలేని విమర్శలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. అసలు హౌసింగ్ బోర్డ్ ను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హౌసింగ్ బోర్డ్ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం పలు రక్షణ చర్యలు తీసుకుంటుంది అన్నారు టిఆర్ఎస్ హయంలోనే హౌసింగ్ బోర్డ్ స్థలాలను ప్రభుత్వ స్థలాలను చెరువులు కుంటలు ఆక్రమించి నాయకులు, కార్యకర్తలు దోచుకుతిన్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రోడ్లు కబ్జా చేసి డబ్బాలు వేయించి వారి నుంచి డబ్బులు వసూలు చేసేది నీ అనుచరులే అని విమర్శించారు. చెరువుల సుందరీకరణ పేరుతో టిఆర్ఎస్ నాయకులు దోచుకోవడానికి దారి చూపారన్నారు. నియోజకవర్గంలోని చెరువులు కబ్జా అయితే వాటిని రక్షించేందుకు హైడ్రా తీసుకువస్తే దానిమీద విష%శీ% చిమ్ముతున్నారని పేర్కొన్నారు. డబల్ బెడ్రూంలో కోసం 31 వేలు అప్లికేషన్లు వస్తే 900 మందికి మాత్రమే ఇచ్చారని కైతలాపూర్ లో నిర్మించిన ఇళ్లు ఇప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వకుండా అలాగే ఉన్నాయన్నారు. గత పది ఏళ్లలో పేదలకు ఒక్క రేషన్ కార్డు సైతం ఇవ్వలేదని తమ ప్రభుత్వం 28,000 మందికి త్వరలో రేషన్ కార్డు ఇవ్వనున్నట్లు ప్రకటించారు దేశంలోనే మొట్టమొదటిగా రేవంత్ రెడ్డి ఆయంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన నెలలోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ 10 కోట్లు కేటాయించడంతో పాటు మరెన్నో నిధులను మున్సిపాలిటీకి జిహెచ్ఎంసికి ఇవ్వడం జరిగిందన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం లో అభివృద్ధి ఏం జరగలేదని హౌసింగ్ బోర్డ్ లో ఇంకా ఎల్ఐజీ ఇళ్లు రిజిస్టర్ కాలేదని ట్రాఫిక్ సమస్య అలాగే ఉందని, అయితే అభివృద్ధి 90 శాతం పూర్తి అయిందని 26 కులాలను బీసీల్లో కలుపుతామని ఎన్నికల ముందు పెద్ద డ్రామా ఆడాడనీ రమేష్ విమర్శించారు. మూసాపేట వై జంక్షన్, జేఎన్టీయూ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కూకట్ పల్లిలో పీజీ కాలేజీ ఏర్పాటుకు హౌసింగ్ బోర్డ్ లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఎస్సీ వర్గీకరణకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు సమావేశంలో ఏ, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను
## త్వరితగతిన పూర్తి చేసుకోవాలో జిల్లా కలెక్టర్.



తుర్కపల్లి, **(లోకల్ గైడ్):**ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని మూల స్వరూప, కోట మల్లమ్మ ఇందిరమ్మ ఇండ్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని, బిస్మెట్ లెవెల్ వరకు రాగానే లక్ష రూపాయలు ఖాతాలో జమ చేస్తారని అన్నారు. గ్రామంలో 20 ఇందిరమ్మ ఇండ్లకు గాను 11 ఇండ్లు బిస్మిట్ లెవెల్ వరకు పూర్తయినట్టు తెలిపారు. మిగతా ఇండ్లు నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం ఏ విధంగా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఏజెన్సీ వారిని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, పంచాయతీ కార్యదర్శి బొల్లారం నరసింహ, కారోబార్ ఎరుకల స్వామి గౌడ్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సుజాత నగర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఓఎస్డి



సుజాతనగర్( లోకల్ గైడ్ ప్రతినిధి ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓఎస్డి గోపతినరేందర్ సుజాతనగర్ పోలీస్ స్టేషన్ను శనివారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను, స్టేషన్ సెక్యూరిటీ విధానంను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ సిబ్బంది అందరూ ఎప్పటికప్పుడు నక్సలైట్ల విధివిధానాలపై అవగాహన కలిగి ఉండి సమాచారం సేకరించాలని, విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని , రాబోవు ఎలక్షన్లకు సంబంధించి గ్రామాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ ఆర్.వెంకటేశ్వర్లు, సుజాతనగర్ ఎస్ఐ ఎం . రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు దుందుభి
## వాగు దాటుతుండగా వృద్ధుడు మృతి



లోకల్ గైడ్ న్యూస్ కల్వకుర్తి: గత కొద్ది రోజులుగా కురుస్తున్న ముసరు వర్షాలకు దుందుభి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో ఓ వృద్ధుడు కల్వకుర్తి మండలం రఘుపతిపేట వద్ద ఉన్న దుందుభి వాగు దాటుతుండగా ప్రవాహం పెరగడంతో ప్రమాదవశాత్తు కొట్టుకుపోయి మృత్యువాత పడ్డాడు. ఈ ఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. తెలకపల్లి మండలం గౌరారం గ్రామానికి చెందిన కురువ సొంటె పెద్ద జంగయ్య(65) వంగూర్ మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి వద్ద ఉన్న తన కుమార్తె వద్దకు వెళ్లేందుకు వాగు దాటుతున్న క్రమంలో కాలుజారి వాగులో గల్లంతయ్యాడు. స్థానికులు గుర్తించి వెంటనే తనను కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే మృతి చెందాడు. అక్కడి గ్రామ ప్రజలు ఈ దుందుభి వాగు పై ఎంత తొందరగా బ్రిడ్జిని పనులను పూర్తి చేస్తే ఇలాంటి మరణాలు జరగకుండా కాపాడవచ్చు అని అక్కడి చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. వాగు ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు.



## కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్ను సందర్శించిన ఎస్పీ
## సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారి
## కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలి




భద్రాద్రి కొత్తగూడెం (లోకల్ గైడ్ ప్రతినిధి): కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్ను ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అక్కడ ఉన్న పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.

## భారత జవాన్ల పరాక్రమం
## ధైర్యానికి దేశభక్తికి ప్రతీక......



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:( లోకల్ గైడ్) కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తాల గల కార్గిల్ అమరవీరుల స్థూపానికి న్యాయవాదులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ 1999 జమ్మూ కాశ్మీర్ లడక్ కార్గిల్ జిల్లా పర్వతప్రాంతన్నీ పాకిస్తాన్ సైన్యం ఆక్రమించారని భారత సైనిక జవాన్లు ధైర్య సాహసలతో సమర్థవంతంగా కార్గిల్ యుద్ధంలో జవాన్లు ప్రాణ త్యాగం చేసి విజయం సాధించడం జరిగిందని అన్నారు.. మాతృభూమి కోసం భారత వీర జవాన్ల పరాక్రమం ధైర్యానికి దేశభక్తికి ప్రతీక అని నేటి యువత జవాన్ల దేశభక్తి ధైర్య సాహసం ఆదర్శంగా నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్, మాణిక్ రాజ్, వెంకటరమణ గౌడ్, చిన్న నాయక్, చుక్కాపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## "రాయల శ్రీను పై" దాడి చేసిన
## వాళ్ళని కఠినంగా శిక్షించాలి.

- రజక సంఘం నేతలు రేగళ్ల సీతారాములు, జక్కుల లక్ష్మయ్య..



లోకల్ గైడ్/ ఖమ్మం: భద్రాచలంలో రజక, ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాయల శ్రీను పై భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య అనుచరులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఖమ్మం జిల్లారజక సంఘం నేతలు, రేగళ్ల సీతారాములు, జక్కుల లక్ష్మయ్య..పేర్కొన్నారు. రాయల శ్రీను పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కులం పేరుతో దూషిస్తూ, విచక్షణా రహితంగా కొట్టడం హేయమైన చర్య అని, తక్షణమే పొదెం వీరయ్య ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పొదెం వీరయ్య సామాజిక మాధ్యమంలో పెట్టిన మేసేజ్ కు రాయల శ్రీను పై దాడికి కారణమైనదని, రజక సామాజిక వర్గం మీద కక్ష పూరిత దాడులు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. దాడికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం లో జాప్యం చేస్తే ఆందోళనలు ఉధృతం చేస్తామని వీరిద్దరితో పాటు రేగళ్ల కొండల్, జక్కుల రమణ, గొట్టెపర్తి శ్రీనివాస్, మనిగ కోటయ్య, హెచ్చరించారు.

## ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

## కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి

### శ్రీ కాకతీయ హైస్కూల్ లో ముగిసిన ఎలక్షన్స్




( లోకల్ గైడ్ కేశంపేట్ ) రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లోని శ్రీ కాకతీయ హైస్కూల్ స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి అధ్వర్యంలో వారం రోజులుగా సాగుతున్న ఎన్నికల హడావిడి ఈ రోజు తో ముగిసింది. స్కూల్ పీపుల్ లీడర్ (%ూూా%), క్లాస్ పీపుల్ లీడర్ (%జూూా% )కొరకు జరిగిన ఈ ఎన్నికల్లో స్కూల్ పీపుల్ లీడర్ 1 గా ఎస్. భవాని, స్కూల్ పీపుల్ లీడర్ 2 గా సాయి పునీత్ ఎన్నికయ్యారు.ఇంకా %జూూా% 1 గా సినోహ్, లోహిత్, విశాల్, విగ్నేష్, కార్తీక్, సాయి చరణ్, పి. చరణ్ అలాగే %జూూా% 2గా నిహారిక, మరియం, గౌరవ్, అన్షద్ వైష్ణవ్, తపశ్రీ, శ్రీ లక్ష్మి ఎన్నికయ్యారు. సాధారణ ఎన్నికల మాదిరిగా సాగిన ఈ ఎలక్షన్స్ లో నామినేషన్ ప్రక్రియ, ప్రచారం,ఓటు హక్కు ను ప్రతి విద్యార్థి వినియూగించుకున్నారు. దీనికి ముఖ్య అతిథిగా కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పాల్గొని పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్కూల్ దశ నుండే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని సమాజం పట్ల వారికి భాద్యత, అవగాహనా కలిగి ఉండాలనే ఉదేశ్యంతో ఈ ఎన్నికలు నిర్వహించడం అభినందనీయమని స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి, స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను కొనియాడారు.




## సీజనల్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్త

## చర్యలు చేపట్టాలి- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్.



ఇటిక్యాల, లోకల్ గైడ్ :వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం ఇటిక్యాల మండలంలోని కొండేర్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టలని తెలిపారు. ఆశ వర్కర్ల దగ్గర అన్ని రకాల మందులు జ్వరం, దగ్గు సీజనల్ వ్యాధులకు సంబంధించిన అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కొరకు గ్రామాల్లో నీరు నిలిచి ఉండే ప్రదేశాల్లో దోమలు పెరగకుండా కిరోసిన్ చల్లడం, దోమల మందు కొట్టడం, బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ వేయడం వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యశాఖ అధికారులు స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గతంలో అధిక కేసులు వచ్చిన ప్రాంతాల్లో పారిశుద్ధ నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు, గర్భిణులను వెంటనే సురక్షితంగా జిల్లా ఆసుపత్రికి తరలించాలని అన్నారు. ప్రజలు కాచిన వేడి నీటిని తాగాలని, ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం కలెక్టర్ కొండేర్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామానికి మంజూరైన 32 ఇండ్లలో 22 ఇండ్లు బేస్మెంట్ స్థాయిలో నిర్మాణంలో ఉండగా, మిగిలిన 10 ఇండ్లు మార్కింగ్ దశలో ఉన్నాయని అధికారులు కలెక్టర్‌కి వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్,ఇండ్ల నిర్మాణ పనులు మరింత వేగవంతంగా జరగాలని ఆదేశించారు. లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకం ప్రయోజనాలు ప్రజలకు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు, జిల్లా వైద్య అధికారి సిద్దప్ప,డాక్టర్ రాధిక, హౌసింగ్ డి.ఈ శ్రీనివాసులు, పంచాయితీ సెక్రటరీ, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతిగా బీసీ

## సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వాలి.

## తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ కార్యదర్శి : మనోజ్



లోకల్ గైడ్,గండిపేట్ : మన దేశ ఉపరాష్ట్రపతిగా బిసి సామాజిక వర్గానికి వారికి అవకాశం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ కార్యదర్శి మనోజ్ కోరారు. శనివారం బిసి సంక్షేమ సమావేశంలో మాట్లాడుతూ ..... భారత రాష్ట్రపతిగా తొలిసారి ఆదివాసి మహిళకు ( ముర్ము ) అవకాశం కల్పించి, దేశ చరిత్రలోనే గొప్ప మనసున్న నాయకుడిగా పేరుగాంచిన మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, భారత ఉపరాష్ట్రపతిగా బీసీ కులానికి ఆకాశం కల్పించి బీసీ వర్గాలకు మోడీ వ్యతిరేకం కాదని నిరూపించుకోవాలిలని కోరారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించినది దానికి మోడీ అంగీకారము తెలపవలసిందిగా విజ్ఞప్తి చేశారు. గతంలో కొన్ని రాష్ట్రాలకు గవర్నర్గా చేసినటువంటి అనుభవజ్ఞులైన వారు బీసీ కులాలలో ఉన్నారని అన్నారు. వారితో పాటు మరికొందరు బీసీ సామాజిక మేధావులను విద్యావంతులను పరిశీలించి వారికి అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ఈమధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం ముగ్గురు గవర్నర్లను నియమిస్తే వారందరూ అగ్ర కులానికి చెందిన వారేనని, తెలంగాణ బిజెపి అధ్యక్షునిగా అగ్రకులాలకు చెందిన వారికి కట్టపెట్టారని మండిపడ్డారు. బీసీ కులానికి చెందిన ముదిరాజ్ ముద్దుబిడ్డ ఈటల రాజేందర్ కు ఎందుకు అవకాశాలు కల్పించలేదు, మొదటిసారిగా మా బీసీ సామాజిక వర్గానికి చెందిన జగదీప్ దన్ఖడ్ ఉపరాష్ట్రపతిగా అవకాశం వస్తే ఆయన్ని పూర్తి కాలం పదవిలో ఉండనీయకుండా ... పొమ్మనలేక పొగబెట్టినట్టు చేసి రాజీనామా చేయించారు. బీసీల పట్ల మీకు చిత్తశుద్ధి ఉంటే భారత ఉపరాష్ట్రపతి కుర్చీలో మరల బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిని కూర్చోబెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

### నేడు కొత్తగూడెం నియోజకవర్గంలో

# మంత్రి పొంగులేటి పర్యటన

- మంత్రులు భట్టి, తుమ్మల,

వాకిటి శ్రీహరితో కలిసి ఐడీవోసీలో సమీక్షా సమావేశానికి హాజరు.

లోకల్ గైడ్: ఖమ్మం / భద్రాద్రి కొత్తగూడెం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం నియోజకవర్గంలో ఆదివారం పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా పాల్వంచలోని ఐడీవోసీ కార్యాలయంలో ఉదయం 11గంటలకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో నిర్వహించే సమీక్షా సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమీక్షకు మంత్రి పొంగులేటితో పాటు ముఖ్యఅతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు జిల్లా ఇన్ చార్జి మంత్రి వాకిటి శ్రీహరి హాజరుకానున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు.

# క్కనూర్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ప్రత్యేక అధికారి




కామారెడ్డి,లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల ప్రగతి , పథకాల అమలు గురించి ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక అధికారిని నియమించింది . కామారెడ్డి జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా బిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు .ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలు , వైద్యులు వైద్య సిబ్బంది పనితీరు గురించి రాజీవ్ హనుమంతు సమీక్షించారు.ఆసుపత్రిలో ఉన్న వివిధ విభాగాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు .ఆసుపత్రిలో గల ఇన్ పేషెంట్ వార్డు ,ఫార్మసీ గది ,ప్రసూతి గది ,లాబరేటరీ విభాగాన్ని తనిఖీ చేశారు .ఎన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు ? ఏ విధంగా చేస్తున్నారు ? అలాగే ల్యాబ్ ద్వారా అందుతున్న పరీక్షల సేవల



గురించి ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వివిధ రకాల సేవలు అనగా ఔట్ పేషెంట్ సేవలు ,గర్భిణీ పరీక్షలు , చిన్న పిల్లల వ్యాధి నిర్ధారక టీకాల వివరాలు , కుక్కకాటుకు సంబంధించినటువంటి రాబిస్ వ్యాక్సిన్ వివరాలు ,మరియు అవసరమైన మందుల యొక్క నిలువ వివరాలు ఆసుపత్రి వైద్యాధికారి ని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం భారీ వర్షాలు, వరదలు, వాతావరణంలో సంభవించే మార్పుల ద్వారా కలిగే సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు . ఇట్టి సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం తగిన చర్యలు ముందు జాగ్రత్త చర్యలు చేపడుతూ కావలసిన అత్యవసర మందుల యొక్క నిలువలు తగినంత అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.బిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవల గురించి మరియు వసతుల గురించి తెలుసుకున్న ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లు సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ గారిని జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణ మరియు ముందు జాగ్రత్త చర్యల గురించి అప్రమత్త చర్యలు ,జిల్లాలో తీసుకున్న ముందస్తు చర్యలు సంసిద్ధతకై చేపట్టిన కార్యాచరణ గురించి అడిగి తెలుసుకొన్నారు . అందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.లి అధికారి రాజీవ్ హనుమంతు ప్రత్యేకంగా జిల్లాలో గల యూరియా సరఫరా మరియు తగినంత యూరియా నిలువ గురించి సమీక్షించారు . యూరియా నిలువ, సరఫరా విషయంలో గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరంలో కొంత తేడా ఉండడాన్ని గమనించిన ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ అధికారిని వివరణ అడిగినారు .జిల్లాలోని ప్రతి మండలాలలో యూరియా కొరత లేకుండా సరఫరాలో జాప్యం జరగకుండా రైతులకు తగిన సమయంలో తగినంత యూరియా సరఫరా అయ్యేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ , రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ మరియు ఇతర అధికారులను సిబ్బందిని అధిక వర్షపాతం వరద ల ద్వారా సంభవించే సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో పాటు అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్



చంద్రశేఖర్ ,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభు కిరణ్ , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ,డివిజనల్ పంచాయతీ అధికారి ,బిక్నూర్ తాసిల్దార్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు .

## కార్గిల్ యుద్ధ అమరవీరులకు

## నివాళులు అర్పించిన - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్....



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) కార్గిల్ విజయ దివస్ సందర్భంగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలోని కార్గిల్ స్మారక స్తూపాన్ని సందర్శించి, కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు హృదయపూర్వక నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతు దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన అమర జవాన్లు మన దేశ గౌరవాన్ని అమరంగా నిలిపారని,వారి త్యాగాలను మనం ఎప్పటికీ మరచిపోలేమన్నారు.దేశ యువతలో దేశభక్తి, సమర్పణ భావన పెంచడానికి కార్గిల్ విజయ దివస్ ఒక స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలుస్తుందన్నారు.భారత భూభాగం నుండి కాశ్మీర్ ను వేరు చేయాలని ఉద్దేశంతో ఉగ్రవాద దేశమైన పాకిస్తాన్ కార్గిల్ జిల్లా పర్వతాల ఆక్రమణను ఆపరేషన్ విజయ పేరుమీద భారత సైన్యం తిప్పికొట్టిన విజయానికి , మన సైనికులు చూపిన వీరత్వానికి గుర్తుగా మనం కార్గిల్ విజయ దివస్ ను జరుపుకుంటున్నమన్నారుపార్టీలు, అధికారం వస్తుంటాయి పోతుంటాయి మాకు మా దేశ భద్రతే ముఖ్యం అని భావించి ఆనాడు అటల్ బిహారీ వాజ్ పెయి తీసుకున్న నిర్ణయం పాకిస్తాన్ ఉగ్రవాద దేశానికి ఒక హెచ్చరికగా మారిందన్నారు.ఆనాడు జరిగిన భీకర యుద్ధంలో 527 మంది వీరుల ప్రాణత్యాగం వృధా పోలేదని వారి యొక్క తెగువను ఆదర్శంగా తీసుకోని మొన్న జరిగిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ ఉగ్రదేశానికే కాకుండా భారత్ వైపు చూడాలన్నా శత్రు దేశాలంటీకి ఒక హెచ్చరికను జారీ చేసాం అన్నారు.2014 నుండి బిజెపి అధికారంలో వచ్చాక 370 ఆర్టికల్ రద్దు చేసి,బాంబు పేలుళ్లతో దద్దరిల్లే భూభాగాన్ని సుందర కాశ్మీరుగా తీర్చిదిద్ది పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి జరుగుతున్న క్రమంలో ఓర్వలేని పాకిస్తాన్ ఉగ్రవాదులు పహల్గాంలో అమాయక ప్రజల పైన దాడి చేసిందన్నారు.మోదీ గారి సారధ్యంలో ఆపరేషన్ సింధూర్ పేరు మీద ఇద్దరే మహిళలతో పాకిస్థాన్ ఉగ్రదేశానికి చమటలు పట్టించి ఉగ్ర స్థావరాలను కూల్చివేసిన ఘనత మన భారత సైన్యం, మోదీ గారికి దక్కుతుందన్నారు.ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు ఆనాడు కార్గిల్ యుద్ధంలో మన సైనికుల త్యాగాలు మరువలేదు. ఆక్రమిత పాకిస్తాన్ ని భారత్ స్వాధీనం చేసుకోవడమే మన లక్ష్యం అన్నారు.ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మన రియల్ హీరోస్ అయినా భారత సైనికులను తలుచుకుంటూ వారికీ ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లోబీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో. బాధపడుతున్నా. షేక్ షేన్ను

## కుటుంబానికి అండగా నిలిచిన "చల్లా కృష్ణ"



లోకల్ గైడ్: ఖమ్మం నగర పరిధిలోని 59 డివిజన్ దానవాయిగూడెం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త షేక్ సాదిక్ తండ్రి షేక్ షేన్ను గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు, విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సలహా మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు "చల్లా కృష్ణ " వారి కుటుంబాన్ని పరామర్శించి . హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం 5.000/- రూపాయలు ఇవ్వడం జరిగింది. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఎల్లవేళలా మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మరియు నేను అండగా ఉంటానని, ఏ ఆపద వచ్చిన ఆదుకుంటామని వారికి ధైర్యాన్ని, అందించారు. ఈ కార్యక్రమంలో లిచల్లా కృష్ణ అన్న టీమ్ మరియు డివిజన్ నాయకులు పాల్గొన్నారు

## భారీ వర్షాలకు నీట మునిగిన పత్తి పంట.

## - ఆందోళనల చెందుతున్న రైతులు.



లోకల్ గైడ్/ తాండూర్: గత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి పంటలు నీట మునిగిన ఘటన పెద్దేముల్ మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని ఖానాపూర్ గేట్ సమీపంలో ఓ రైతు వ్యవసాయ పొలంలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి పత్తి పంట నీట మునిగింది. అదేవిధంగా మండల పరిధిలోని....పెద్దేముల్, మంబాపూర్,కందనెల్లి, ఘాజీపూర్,తదితర గ్రామాలలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు పత్తి పంటలతో పాటు ఇతర పంటలు నీట మునిగాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.... పత్తి పంట కోసం పెట్టిన పెట్టుబడులు మట్టిలో కలిసి పోతున్నాయి.వ్యవసాయ అధికారులు పర్యటించి, పంట వివరాలను నమోదు చేసుకొని, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయాన్ని ఇప్పించేందుకు కృషి చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్



నిజామాబాద్, లోకల్ గైడ్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శనివారం బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి కలిసి సందర్శించారు. అంతకుముందు కలెక్టర్ మాతాశిశు ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్), క్రిటికల్ కేర్ యూనిట్ లతో కూడిన భవన సముదాయాన్ని పరిశీలించారు. అనంతరం జీజీహెచ్ లో ఆసుపత్రి పనితీరుపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష జరిపారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చాలని, అవసరమైన అన్ని వసతులు సమకూరుస్తామని సూచించారు. వివిధ వైద్య సేవల కోసం ప్రతిరోజు 1800 నుండి 2000 మంది వరకు అవుట్ పేషంట్ రోగులు జీజీహెచ్ కు వస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని విభాగాల పనితీరు మెరుగుపడేలా చూడాలన్నారు. అన్ని విభాగాలలో 180 మంది వైద్యులు, సరిపడా సిబ్బందితో పాటు అధునాతన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు జీజీహెచ్ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మేజర్, మైనర్ సర్జరీలతో పాటు షుగర్, బీపీ, డెంగ్యూ, మలేరియా, థైరాయిడ్ వంటి వ్యాధి నిర్ధారణ టెస్టులు ఉచితంగా చేస్తారని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వీటికి వేల రూపాయల రుసుము వసూలు చేస్తారని అన్నారు. అన్ని విభాగాలలో ప్రైవేట్ తో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నిపుణులైన వైద్యులు, వారికి అనుబంధంగా మెడికోలు ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా జీజీహెచ్ లో కీలు మార్పిడి శత్ర చికిత్సలు నిర్వహిస్తుండడం జరుగుతోందని అన్నారు . అలాగే డెంటల్ విభాగం ఆధ్వర్యంలో ఎంతో ఖర్చుతో కూడుకుని ఉన్న సర్జరీలను కూడా స్థానికంగా చేస్తున్నారని అన్నారు. విద్యారంగం తరహాలోనే వైద్య రంగం పని తీరును మరింతగా మెరుగుపర్చాలనే కృత నిశ్చయంతో





ప్రభుత్వం ముందుకెళ్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ మేరకు ఆసుపత్రికి అవసరమైన ఆధునాతన వైద్య పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయిస్తామని అన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను, టాయిలెట్లను చక్కదిద్దాలని, లీకేజీలను అరికట్టాలని, ఫ్లోరింగ్, ఆసుపత్రి ముందుభాగంలో కిటికీల అద్దాలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, నెల రోజుల లోపు పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులకు గడువు విధించారు. పదిహేను సంవత్సరాల క్రితం నిర్మించిన ఆసుపత్రి కావడం వల్ల నిర్వహణ పరమైన లోపాలను కూడా చక్కదిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జీజీహెచ్ తో పాటు బోధన్, ఆర్మూర్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొని ఉన్న చిన్న చిన్న ఇబ్బందులను అధిగమించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# రైతులు తగు జాగ్రత్తలు పాటించాలి



లోకల్ గైడ్/ .ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి పంటలో వడలు తెగులు ఆశించుటకు అనుకూలం.వర్షాలు ఆగిన తర్వాత వడలు తెగులు సోకిన మొక్కల మొదళ్ళు తడిచేలా...3 గ్రాముల కాపర్-ఆక్షి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు మొక్కల మొదళ్ళ చుట్టు పోయాలి.అదేవిధంగా, పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులు...మల్టీ కే,10 గ్రాముల యూరియా, లీటరు నీటికి కలిపి వారం రోజులలో రెండుసార్లు పిచికారి చేయాలి.ఈ విధంగా రైతులు తగు జాగ్రత్తలు పాటిస్తే పంటలను కాపాడుకోవచ్చు.పవన్ ప్రీతం పెద్దేముల్ మండల వ్యవసాయ అధికారి.

# మోదీ పాలన దేశానికి ప్రమాదకరం
## సీపీఎం, జాతీయ నేత తమ్మినేని వీరభద్రం ..



లోకల్ గైడ్/ ఖమ్మం: మోదీ పాలన దేశానికి ప్రమాదకరమని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం నగరంలోని సుందరయ్య భవన్ నందు జరిగిన ఖమ్మం డివిజన్ వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ బీజేపీ ఒక మతతత్వ పార్టీ అని విమర్శించారు. మోదీ అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల పాలనలో ఆర్థిక రంగంలో సంస్కరణలను వేగవంతం చేశారని, ముఖ్యంగా రైల్వే, రక్షణ, విద్య, వైద్య, బీమా రంగంలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారని చెప్పారు. కార్మిక చట్టాలను సవరించి వారి హక్కులను ప్రభుత్వం కాలరాసిందన్నారు. బీజేపీ మతతత్వాన్ని కార్పొరేట్ శక్తులు కూడా సమర్థిస్తున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరం అన్నారు. మైనారిటీల పై బీజేపీ దాడి చేస్తుందన్నారు. కొన్ని రాష్ట్రాల్లో మైనా తెలిపిన దాడులు చేస్తూ, పౌరసత్వం నిరూపించుకోవాలని చెప్తున్నారన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని బీజేపీ చూస్తున్నదన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి రావాలని చూస్తుందని,,, మనవాద సిద్ధాంతాలు అమలు చేస్తారన్నారు. వారి సిద్ధాంతం ప్రకారం దేశంలో ఇతర మతాలను రెండవ తరగతి పౌరులుగా గుర్తిస్తున్నారని అన్నారు. వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్మించాలన్నారు. కేంద్ర బిజేపి ప్రభుత్వం దేశవ్యాప్త కులగణనను వ్యతిరేకిస్తుంది. కానీ కులగణనకు, రిజర్వేషన్లకు అనుకూలంగా రాష్ట్రంలో బిజెపి నాయకులు మాట్లాడుతున్నారు. బిజెపి మంత్రులు ద్వంద్వ వైఖరితో మాట్లాడుతుండతున్నారన్నారు. దేశంలో



ప్రభుత్వ రంగాలను పూర్తిగా అంబానీ, అదానీ లకు తాకట్టు పెడుతున్నారు అని విమర్శించారు ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు,ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ విష్ణువర్ధన్, బండా రమేష్, ఏం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, షేక్ మీరా సాహెబ్, దొంగల తిరుపతిరావు, మండల కార్యదర్శి భూక్య శ్రీనివాస్, నాగుల మీరా, బత్తిని ఉపేందర్, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాస్ , పత్తిపకా నాగ సులోచన తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు వెంకటేశ్వర స్వామి వారికి 55తులాల వెండి ఆభరణాలు అందజేత



నాగర్ కర్నూల్ జిల్లా(**లోకల్ గైడ్**):నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ లో గల గోవిందక్షేత్రం లో వెలసిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారికి శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా స్వామివారికి నాగర్ కర్నూల్ కు చెందిన చిగుళ్లపల్లి కమలమ్మ పుల్లయ్య అమెరికాలో నివసిస్తున్న వీరి మనుమడు చి: వైభవ్ దత్త పుట్టినరోజు సందర్భంగా స్వామివారికి ముడుపుగా యగ్నోపవీతం, జంధ్యం భక్తులు శనివారం నాడు గోవింద క్షేత్ర ఆలయ కమిటీ అధ్యక్షులు మలిశెట్టి నరసింహకు అందజేషి స్వామి వారికి సమర్పించారు.ఈ సందర్భంగా స్వామివారి కృపా కటాక్షాలు వాళ్ళ కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని చిరంజీవి వైభవ్ దత్తకు వేద ఆశీర్వచనాలు అందజేశారు. దాదాపు 55 తులాల వెండి ఆభరణాలు 65 వేల రూపాయలు ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్చర్లకు చెందిన కుటుంబ సభ్యులు సుభాషిణి, ప్రసాద్ గార్లు స్వామివారి ఉత్సవ విగ్రహానికి యాగ్నోపవీతం సమర్పించారు.ఆలయా ట్రస్ట్ సభ్యులు క్రిష్ణమా చారి , నరసింహ వారిని షాలువాలతో సత్కరించారు.ఈ ప్రాంతంలోని భక్తులు ఇతోదికంగా ఆలయ అభివృద్ధికి తోడ్పాటు కావాలని వారు కోరారు. ప్రత్యేక పూజకార్యక్రమంలో మహిళాలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డుపై వర్షపు నీటి ప్రవాహం.

- సైడ్ డ్రైనేజీ లేకపోవడమే ఇందుకు కారణం.
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు,స్కూల్ పిల్లలు.
- సమస్యను పరిష్కరించాలని స్థానికుల వినతి.



లోకల్ గైడ్/ తాండూర్: వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిధిలోని ఘాజీపూర్ గ్రామానికి సంబంధించి,గొట్లపల్లి వెళ్లే మార్గంలో వర్షపు నీరు మొత్తం రోడ్డుపై ప్రవహిస్తుంది.వర్షాలు పడిన ప్రతిసారి రోడ్డు మీదుగా వర్షం నీరు ప్రవహించడం నిత్యమయ్యింది.దీంతో, అటు పక్క వెళ్లి ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు.సైడ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్లనే వర్షపు నీరు రోడ్డుపై ప్రవహిస్తుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ముఖ్యంగా, వర్షం పడినప్పుడల్లా వాహనదారులు, వృద్ధులు, స్కూల్ పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అంతేకాకుండా, వర్షం పడిన ప్రతిసారి వీధి రోడ్డు మొత్తం చిన్న నదిలా మారిపోతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో పలువురు స్థానికులు మాట్లాడుతూ..వర్షం నీటి సమస్య పోవాలంటే,తక్షణమే ఆ మార్గం గుండా సీసీ రోడ్డు నిర్మించి,సైడ్ డ్రైనేజీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, ప్రజాప్రతినిధులను, డిమాండ్ చేశారు.

# భారీ వర్షాలకు పాక్షికంగా కూలిన ఇల్లు.

**– ఏ ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న బాధితులు.**
**– ప్రభుత్వం తమను నాదుకోవాలని బాధితుల ఆవేదన.**



లోకల్ గైడ్/ తాండూర్: గత వారం రోజుల నుంచి విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలకు ఓ ఇల్లు పాక్షికంగా కూలిన ఘటన వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు,బాధితులు తెలిపిన వివరాల ప్రకారం...గొట్లపల్లి గ్రామానికి చెందిన వడ్డే లాలమ్మ, కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటుంది.గత రాత్రి కురిసిన భారీ వర్షానికి చాలా కాలం నుంచి ఉంటున్న ఇల్లు పాక్షికంగా కూలింది.ఈ నేపథ్యంలో, ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో బాధితులు ఊపిరి పీల్చుకున్నట్లు వారు తెలిపారు.ఈ క్రమంలో ఎలాంటి ఆస్తి నష్టం జరగలేదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బాధితులు వడ్డే లాలమ్మ మాట్లాడుతూ... నిరుపేద కుటుంబం మాది,నిత్యం కూలి పనులు చేసుకుంటూ పిల్లలను పోషిస్తున్నాను.నా భర్త అంజిలప్ప చనిపోవడంతో,ఓ పక్క కూలి పనులు చేసుకుంటూ,మరోపక్క పిల్లలను చదివిస్తున్నానని ఆమె తెలిపింది.అధికారులు, ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి మా కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులను వేడుకుంటుంది.

# అధ్వానంగా తయారైన నంధ్యా నాయక్ తాండ రోడ్డు
## -తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానిక ప్రజలు



లోకల్ గాడ్ /బషీరాబాద్బషీరాబాద్ మండల పరిధిలోని నంధ్యా నాయక్ తాండ రోడ్డు అధ్వానంగా తయారయింది. వర్షాకాలం వస్తే చాలు ఈ రోడ్డు నిత్యం బురదమయంగా ఉంటుందని, ఈ రోడ్డు మార్గంలో వెళ్లలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు మార్గంలో వెళ్లే వాహనదారులు,పాదచారులు,తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. అంతేకాదు ఇదే మార్గంలో పొలాలకు వెళ్లే వ్యవసాయ కూలీలు, రైతులు నిత్యం తిరుగుతూ ఉంటారు. ఈ రోడ్డు మార్గంలో వెళ్లాలంటేనే భయపడుతున్నారు. గతంలో చాలాసార్లు ద్విచక్ర వాహనాలు బురదలో జారి అదుపుతప్పి ప్రమాదాలు కూడా జరగాయని స్థానిక తాండవాసులు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చూసి కూడా చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఈ మార్గంలో బీటీ రోడ్డు నిర్మించి తమ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు

# గంగమ్మవాగు వంతెన నిర్మాణం వద్ద నీటి ప్రవాహం పెరుగుదల
## గర్గుల్-రామారెడ్డి రహదారి తాత్కాలికంగా మూసివేత



కామారెడ్డి ,లోకల్ గైడ్ :కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి-గర్గుల్ గ్రామాలను కలిపే ప్రధాన రహదారిలో గంగమ్మ వాగుపై వంతెన నిర్మాణం కొనసాగుతోంది. గత రెండు రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షం వల్ల వాగులో వరద నీటి ప్రవాహం పెరిగింది . వాగు పై చేపట్టిన వంతెన నిర్మాణం పూర్తికాకపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది . తాత్కాలికంగా ఆ రూట్లో వాహనాలు డైవర్షన్ రోడ్డుపై ప్రయాణిస్తునాయి. అయితే కురుస్తున్న వర్షాల వల్ల వాగులో నీటి ప్రవాహం తీవ్రమవడంతో ఈ మార్గం కూడా ప్రమాదకరంగా మారింది.నీటి ఉధృతి పెరగడం వల్ల ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని అధికారులు డైవర్షన్ రోడ్డుపై ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేశారు. ప్రజలు అనవసరంగా ఈ మార్గంలో ప్రయాణించవద్దని, అత్యవసర ప్రయాణాల కోసం మాత్రమే వేరే మార్గాలను వినియోగించుకోవాలని సూచిస్తున్నారు.ప్రస్తుతం పరిస్థితిని సమీక్షిస్తున్న అధికారులు, వంతెన నిర్మాణాన్ని అత్యంత వేగంగా



పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికే పనులు వేగవంతం చేయాలని చర్యలు చేపట్టారు. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో, మరోవైపు ప్రజల సహకారం కూడా అత్యంత అవసరం అని పేర్కొన్నారు . వర్షాలు తగ్గు ముఖం పట్టగానే “వంతెన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాం,” అని ఆర్&బీ శాఖ అధికారులు తెలిపారు.

# చిన్నారుల ప్రాణాంతక వ్యాధికి ముఖ్యమంత్రి చేయూత.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని టేకులు బస్తీకి చెందిన కృష్ణవేణి కల్యాణ్ దంపతుల ఇద్దరు చిన్నారులు చిన్నప్పటి నుండి ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్నారు.వారి తల్లిదండ్రులు పిల్లల చికిత్స కోసం పడరాని పాట్లు పడుతున్నారు.ఒకపూట గడవడమే కష్టమైన ఆ కుటుంబానికి పిల్లలకు వైద్యం చేయించే స్తోమతలేకపోయింది.స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ఎస్ఎంఏ)అనే భయంకరమైన వెన్నెముక కండరాల క్షీణత వ్యాధితో ఇద్దరు చిన్నారులు బాధపడుతున్నారు.తమ బాధను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు విన్నవించుకున్నారు.స్పందించిన ఎమ్మెల్యే వెంటనే చిన్నారులతో సహా తల్లిదండ్రులను నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పరిస్థితి వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి వైద్య సహాయ%శీ% అందించాలని ముఖ్యమంత్రి ని కోరారు.తమ పిల్లల అనారోగ్య సమస్యను ఆ దంపతులు కన్నీళ్ళతో విన్నవించారు.హృదయ విదారకరమైన వారి బాధను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పటికప్పుడే సంబంధిత వైద్య శాఖ అధికారులను వెంటనే వైద్యం అందించాలని సంబంధిత అధికారులను సిఎం ఆదేశించారు.చిన్నారులకు అవసరమైన వైద్య సహాయాన్ని ప్రభుత్వం తరఫున అందించడానికి భరోసా ఇచ్చారు.సీఎం రేవంత్ రెడ్డి సహాయాన్ని మర్చిపోలేమని,తమ పిల్లలకు ఆయన,బెల్లంపల్లి ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం పునర్జన్మ ప్రసాదించినందుకు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.వారి వెంట నాయకులు నాతరి స్వామి,దావ రమేష్ తదితరులు ఉన్నారు.

# వర్షం చినుకులు మధ్య సరదాగా బజ్జిలు కాల్చి నాయకులలకు బజ్జిలు అందజేసిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



పాలకుర్తి (లోకల్ గైడ్)టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డులో ఉన్న ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను సందర్శించారు. మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ క్యాంటీన్‌ను పరిశీలించిన వారు మహిళలకు ఆర్థికంగా స్వావలంబన కలిగించే విధంగా ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వం మరింతగా ప్రోత్సహిస్తుంది అని తెలిపారు. క్యాంటీన్ లోని కార్యకలాపాలను, మహిళల కృషిని ప్రశంసిస్తూ, వారి ఆత్మవిశ్వాసానికి అభినందనలు తెలిపారు.శనివారం మధ్యాహ్నం కార్యక్రమాలను ముగించుకొని, అటుగా వెళ్తున్న సమయంలో వర్షం చినుకులు కురుస్తున్న సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎంతో హర్షంగా సమయాన్ని గడిపారు. అందరితో కలిసి వేడి వేడి బజ్జీలు తింటూ, స్టవ్ ముందు నిలబడి స్వయంగా బజ్జీలు వేయడం వారి ప్రాముఖ్యతను మరింత ఉజ్వలంగా చూపించింది.వారితో కలిసి ఉన్న కార్యకర్తలు, నాయకులు, మహిళలు అందరూ ఈ అపూర్వ దృశ్యాన్ని ఆస్వాదించారు. ఈ దృశ్యం ద్వారా ఝాన్సీ రాజేందర్ రెడ్డి సాధారణ ప్రజలతో మమేకమయ్యే తత్వం, సాదాసీదా జీవన శైలి, మానవీయతతో కూడిన నాయకత్వం స్పష్టంగా ప్రతిఫలించింది.ఈ సంఘటన అక్కడ ఉన్న ప్రజల మనసుల్లో ఓ మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోయింది. బజ్జీ వాసనలతో కలసిన వాన చినుకుల మధ్య గడిపిన ఆ క్షణాలు నాయకత్వాన్ని ప్రజల జీవితాలతో ఎలా ముడిపెట్టాలో అనునయంగా చాటి చెప్పాయి.

# మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత.



తొర్రూర్ (లోకల్ గైడ్)తొర్రూర్ పట్టణ కేంద్రంలోని పన్నెండవ వార్డులో పాండవుల సోమయ్య ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి తదనంతరం మడిపెద్ది శాంత ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఝాన్సీ రెడ్డి వెంట బ్లాక్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, బ్లాక్ మహిళ అధ్యక్షులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు, తదితరులు, ఉన్నారు.

# తొర్రూర్ మున్సిపల్ కమీషనర్ ను కలసిన బి ఆర్ ఎస్ నాయకులు



తొర్రూర్ (లోకల్ గైడ్)తొర్రూర్ మున్సిపాలిటీలో భక్తిశ్రద్ధలతో జరగనున్న ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ ఏర్పాట్లకు సంబంధించి, ఏర్పాట్లు మెరుగ్గా ఉండేలా చూడాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ ని ఈ రోజు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కమిషనర్ కి పండుగకు సంబంధించి ప్రజల అభిప్రాయాలు, అవసరాలు, మరియు ఏర్పాట్లు గురించి వివరించారు. పండుగ సందర్భంగా శుభ్రమైన పరిసరాలు, భద్రత, నీటి సరఫరా, విద్యుత్ లైటింగ్, ట్రాఫిక్ కంట్రోల్ వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలన్న విజ్ఞప్తి చేశారు.బోనాల పండుగను ఆడపిల్లల భక్తి, గ్రామీణ సంప్రదాయాల ప్రతీకగా భావిస్తూ, ఈ వేడుకలు ఎంతో ఘనంగా జరగాలని పార్టీ నాయకులు ఆకాంక్షించారు.

# చదువుతోనే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చు..
## బెల్లంపల్లి రూరల్ సిఐ సిహెచ్ హనోక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)విద్యార్థులు ఉన్నత చదువులతో ఉన్నత శిఖరాలకు చేరుకునేలా తమ ఆశయాలను నెరవేర్చుకునేందుకు కృషి చేయాలని బెల్లంపల్లి రూరల్ సిహెచ్ హనోక్ సూచించారు.శనివారం నెన్నెల మండలంలోని కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు.తాము అనుకున్న ఆశయాలు సాధించే వరకు పట్టుదలగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకొని చదువుకున్న పాఠశాల,కన్న తల్లితండ్రులకు మంచిపేరు తీసుకొని రావాలని కోరారు.ఎలాంటి చెడు ఆకర్షణలకు లోను కాకుండా మంచిగా చదువుకోవాలని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.పోలీస్ లు ఎల్లవేళల మీకు అందుబాటులో ఉంటారని,ఎలాంటి సమస్యలున్నా పోలీసులకు చెప్పవచ్చు అని సిఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో నెన్నెల ఎస్ఐ కె ప్రసాద్,కానిస్టేబుల్ లు అనంత రావు,ప్రసాద్,కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ పి కవిత,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హరిజనవాడ జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ లో డిజిటల్ తరగతులు ప్రారంభించిన

స్కూల్ హెచ్ఎం చంద్రశేఖర్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్,

5 వ వార్డు కాంగ్రెస్ నాయకులు ఈరపోగు శ్రీనివాసులు,



వనపర్తి లోకల్ గైడ్,:వనపర్తి లో హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ఇందిర కాలని లో ఉపాధ్యాయురాలు నవనీత వారి మిత్రులు హనీష్, భాస్కర్ శ్యామల కలిసి హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ఇందిరా కాలనీ పాఠశాలకు డిజిటల్ తరగతుల కోసం 11 వేల రూపాయల స్మార్ట్ టీవీని స్కూలుకు బహుమతిగా అందజేశారు. శనివారం స్మార్ట్ టీవీ ని ప్రారంభించిన ఉపాధ్యాయురాలు నవనీత ని పాఠశాల హెచ్ఎం జి రంగస్వామి ఆధ్వర్యంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ జిహెచ్ఎం తో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ ఉపాధ్యాయులు టి. వెంకటేశ్వర్లు, జి. హుస్సేన్ వసంత జిటి శ్యామ్ హ్యూమన్ రైట్స్ కమిషన్ రాష్ట్ర నాయకులు, శ్రీకాంత్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు 5 వ వార్డు కాంగ్రెస్ నాయకులు ఈరపోగు శ్రీనివాసులు ఈరపోగు అంజి యూత్ కాంగ్రెస్ నాయకులు దిలీప్ యూత్ కాంగ్రెస్ నాయకులు, ఇంకా విద్యార్థి నాయకులు భాను, శివ, సుకుమార్ అందరూ కలిసి ఉపాధ్యాయురాలు నవనీత ని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం తరఫునుంచి వచ్చిన స్కూల్ డ్రెస్సు పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాలకు స్మార్ట్ టీవీ ని బహుకరించిన ఉపాధ్యాయురాలు నవనీత ని వారి మిత్రులకు అతిథులందరూ సన్మానించిన అభినందించారు. పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ టీవీ నిర్వహించడానికి బాగా ఉపయుక్తంగా ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ టీవీ ద్వారా విద్యార్థులకు పాఠాలు చెప్పడం విద్యార్థులకు సులువుగా నేర్చుకోవడానికి వీలవుతుందని ఇలాంటి మంచి ఆలోచనతో డిజిటల్ టీవీ ఏర్పాటు చేసిన ఉపాధ్యాయురాలు నవనిత ని అభినందించారు. ప్రాథమిక పాఠశాలలో పలు సమస్యలను అతిథుల దృష్టికి తీసుకురావడం జరిగింది ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ ఎన్ ఎస్ యు వై జిల్లా నాయకులు శ్రీకాంత్ పాఠశాల సమస్యలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి దృష్టికి వనపర్తి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి.

**పి ఆర్ టి యు నూతన జిల్లా అధ్యక్షులు కాలం నారాయణరెడ్డి కి శుభాకాంక్షలు.**

**తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్)నల్గొండ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని పి ఆర్ టి యు యూనియన్ నేతలు నేడు మర్యాదపూర్వకంగా కలిశారు . నూతనంగా అధ్యకునిగా ఎన్నికైన కాలం నారాయణ రెడ్డి గుత్తా సుఖేందర్ రెడ్డి కి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఎన్నికైనా ప్రెసిడెంట్ , తదితరులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని , బావిభారత పౌరులుగా విద్యార్థులను తయారు చేయాలని గుత్తా సుఖేందర్ రెడ్డి వారికి సూచించారు.

# ఇక పోరాటం.. డ్రా కోసమే

## తొలి టెస్టు వాళ్లది.. రెండో టెస్టు మనది.. మూడో టెస్టు వాళ్లది..






## భారత బౌలర్లు విఫలం నాలుగో టెస్టులో ఇంగ్లాండ్ 544/7 రూట్.. వరుసగా రెండో శతకం

తొలి టెస్టు వాళ్లది.. రెండో టెస్టు మనది.. మూడో టెస్టు వాళ్లది.. ఈ లెక్క ప్రకారం మనోళ్లు మళ్లీ పుంజుకుంటారని.. నాలుగో టెస్టు మనదవుతుందని.. సిరీస్ సమమవుతుందనే అంచనాతో ఉన్నారు అభిమానులు. కానీ టీమ్ఇండియా అంచనాలను అందుకోలేకపోయింది. ఇక భారత్ పోరాడాల్సింది గెలుపు కోసం కాదు.. డ్రా కోసమే! ఇంగ్లిష్ పరుగుల యంత్రం జో రూట్‌ను ఆపలేకపోయిన భారత జట్టు.. ఇప్పటికే 186 పరుగుల ఆధిక్యాన్ని సమర్పించుకుంది. రెండు రోజుల ఆట మిగిలున్న ఈ మ్యాచ్‌లో విజయావకాశాలున్నది ఇంగ్లాండ్‌కే. భారత బ్యాటర్లు రెండో ఇన్నింగ్స్‌లో అసాధారణంగా పోరాడితేనో, వరుణుడు కరుణిస్తేనో మ్యాచ్ డ్రా అవుతుంది. లేదంటే సిరీస్ చేజారినట్లే.

మాంచెస్టర్: బ్యాటర్లు ఓ మోస్తరు ప్రదర్శన చేశారు. బౌలర్లైనా గొప్పగా రాణించి ప్రత్యర్థి జట్టును కట్టడి చేస్తారనుకుంటే.. అలాంటిదేమీ జరగలేదు. బుమ్రా సహా బౌలర్లందరూ వరుసగా రెండో రోజూ తేలిపోవడంతో ఇంగ్లాండ్ పరుగుల పంట పండించుకుంది. భీకర ఫామ్‌తో పరుగులు, శతకాల్లో దిగ్గజ బ్యాటర్లు ఒక్కొక్కరినే దాటుకుంటూ వెళ్లిపోతున్న జో రూట్ (150బీ 248 బంతుల్లో 14ఐ4).. వరుసగా రెండో సెంచరీ కొట్టేశాడు. బంతితో 5 వికెట్లు తీసిన ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ (77 బ్యాటింగ్‌బీ 134 బంతుల్లో 6ఐ4) బ్యాటింగ్‌లోనూ అదరగొట్టడం, ఓలీ పోప్ (71బీ 128 బంతుల్లో 7ఐ4) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడడంతో మూడో రోజు, శుక్రవారం ఆట చివరికి ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 544/7తో నిలిచింది. ఆ జట్టు ఆధిక్యం 186కు చేరుకుంది. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ తలో రెండు వికెట్లు తీశారు.

వికెట్ పడదు.. పరుగులు ఆగవు

సిరీస్‌లో 2-1 ఆధిక్యం సంపాదించినప్పటికీ.. గత మూడు టెస్టుల్లో ఇంగ్లాండ్ తన సహజ శైలితో దూకుడుగా ఆడని మాట వాస్తవం. సెషన్ల వారీగా చూస్తే భారతే ఎక్కువగా ఆధిపత్యం చలాయించింది. కానీ నాలుగో టెస్టులో కథ వేరు. బౌలింగ్‌లో పైచేయి సాధించిన ఆతిథ్య జట్టు.. బ్యాటింగ్‌లో మరింత విజృంభించింది. గురువారం డకెట్, క్రాలీ బాజ్‌బాల్ ఆటతో ఇన్నింగ్స్‌కు బలమైన పునాది వేస్తే.. శుక్రవారం పోప్, స్టోక్స్‌ల సహకారంతో రూట్ జట్టును తిరుగులేని స్థితిలో నిలిపాడు. 225/2తో మూడో రోజు బ్యాటింగ్ కొనసాగించిన ఇంగ్లిష్ జట్టు.. తొలి సెషన్లో ఒక్క వికెట్టూ కోల్పోలేదు. డకెట్, క్రాలీ అంత దూకుడుగా కాకపోయినా.. రూట్ (ఓవర్ నైట్ 11), పోప్ (ఓవర్‌నైట్ 20) వేగంగానే ఆడారు. ఉదయం వికెట్లు తీసి భారత్‌ను పోటీలోకి తెస్తాడనుకున్న బుమ్రా.. పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. మిగతా బౌలర్లూ నిరాశపరచడంతో మూడో రోజు తొలి వికెట్ కోసం భారత్ చాలాసేపు ఎదురు చూడాల్సి వచ్చింది. 1, 2 పరుగులతో స్ట్రైక్ రొటేట్ చేస్తూ.. వీలుచిక్కినపుడు బౌండరీలు కొడుతూ సాగిన రూట్, పోప్ జంట తొలి సెషన్లో 28 ఓవర్లలోనే 107 పరుగులు రాబట్టింది. ఈ క్రమంలోనే ఇద్దరూ అర్ధశతకాలు కూడా పూర్తి చేశారు. విరామానికి స్కోరు 332/2.

సుందర్ మాయ చేసినా..

లంచ్ తర్వాత వాషింగ్టన్ సుందర్ స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లు తీసి భారత్‌ను పోటీలోకి తెచ్చాడు. అతడి బౌలింగ్‌లో పోప్ స్లిప్‌లో క్యాచ్ ఇస్తే.. బ్రూక్ (3) స్టంపౌటయ్యాడు. 8 పరుగుల తేడాలో 2 వికెట్లు పడ్డాయి. అప్పటికి ఇంగ్లాండ్.. భారత్ స్కోరుకు 9 పరుగుల దూరంలో నిలిచింది. భారత్ పుంజుకుని ఇంగ్లాండ్‌కు ఎక్కువ ఆధిక్యం దక్కకుండా చూస్తుందేమో అన్న ఆశ కలిగిన సందర్భమది. కానీ రూట్ ఆ అవకాశం ఇవ్వలేదు. స్టోక్స్‌తో మరో కీలక భాగస్వామ్యం నెలకొల్పి తన జట్టును భారీ ఆధిక్యం దిశగా నడిపించాడు. అలవోకగా భారత బౌలర్లను ఎదుర్కొన్న అతను.. 178 బంతుల్లో శతకం పూర్తి చేశాడు. మరో ఎండ్‌లో స్టోక్స్ కూడా నిలకడగా ఆడుతూ అర్ధశతకం సాధించాడు. 66 పరుగుల వద్ద స్టోక్స్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాక.. ఇంగ్లాండ్ కొంచెం తడబడింది. రూట్ 150 పూర్తి చేయగానే జడేజా బౌలింగ్‌లో స్టంపౌటై వెనుదిరిగాడు. తర్వాత జేమీ స్మిత్ (9)ను ఔట్ చేసి బుమ్రా మ్యాచ్‌లో తొలి వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. వోక్స్ (4) కూడా ఎంతోసేపు నిలవలేదు. అయితే ఏడో వికెట్ పడ్డాక తిరిగి బ్యాటింగ్‌కు వచ్చిన స్టోక్స్.. డాసన్ (21 బ్యాటింగ్)తో కలిసి అజేయంగా ఆటను ముగించాడు.

స్టోక్స్ తొలిసారిగా..

ఇంగ్లాండ్ టెస్టు కెప్టెన్ బెన్ స్టోక్స్.. అంతర్జాతీయ కెరీర్లో తొలిసారిగా రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 91వ ఓవర్లో సిరాజ్ వేసిన వేగవంతమైన బంతిని స్టోక్స్ డిఫెన్స్ ఆడబోగా.. అది కాస్త ఎక్కువ బౌన్స్ అయి గార్డ్ వేసుకునే చోట బలంగా తాకింది. కాసేపు నొప్పితో బాధ పడ్డ స్టోక్స్ అలాగే బ్యాటింగ్ కొనసాగించాడు. అప్పటికి అతను చేసింది 13 పరుగులే. తర్వాత అతను అర్ధశతకం కూడా పూర్తి చేశాడు. కానీ మధ్యలో ఫిజియోతో చికిత్స కూడా తీసుకున్న స్టోక్స్.. నొప్పి ఎక్కువవడంతో 116వ ఓవర్లో, 66 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద పెవిలియన్‌కు వెళ్లిపోయాడు. అయితే ఏడో వికెట్ పడ్డాక అతను తిరిగి బ్యాటింగ్‌కు వచ్చాడు. ఇప్పటిదాకా అంతర్జాతీయ క్రికెట్లో ఏ ఫార్మాట్లోనూ స్టోక్స్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగింది లేదు.

గత పదేళ్లలో భారత్ ఆడిన విదేశీ టెస్టుల్లో ఓ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 500కు పైగా స్కోరు చేయడం ఇదే తొలిసారి.

### పరుగుల్లో 2.. శతకాల్లో 4

లేటు వయసులో భీకర ఫామ్‌లో ఉన్న ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్.. టెస్టు క్రికెట్లో పైపైకి ఎదిగిపోతున్నాడు. అతను అత్యధిక పరుగుల వీరుల్లో రెండో స్థానానికి ఎగబాకాడు. భారత్‌తో నాలుగో టెస్టు మూడో రోజు ఆటకు ముందు ఈ జాబితాలో అయిదో స్థానంలో ఉన్న రూట్.. ఆట చివరికి ముగ్గురిని దాటేయడం విశేషం. రూట్ టెస్టు పరుగుల సంఖ్య 13,409కి చేరుకుంది. ఈ క్రమంలో ముందుగా టీమ్ఇండియా వాల్ రాహుల్ ద్రవిడ్ (164 టెస్టుల్లో 13288)ను అధిగమించాడు. ఆ తర్వాత దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు జాక్వెస్ కలిస్ (166 టెస్టుల్లో 13,289 పరుగులు), ఆస్ట్రేలియా మేటి బ్యాటర్ రికీ పాంటింగ్ (168 టెస్టుల్లో 13,378)లను వెనక్కినెట్టాడు. ఇక భారత దిగ్గజ బ్యాటర్ సచిన్ తెందుల్కర్ (200 టెస్టుల్లో 15,921) మాత్రమే రూట్ కంటే ముందున్నాడు. రూట్‌కిది 158వ టెస్టు. ఇక శతకాల్లో రూట్.. నాలుగో స్థానంలో ఉన్న శ్రీలంక దిగ్గజం కుమార సంగక్కర (134 టెస్టుల్లో 38)ను సమం చేశాడు. సచిన్ (51), కలిస్ (45), పాంటింగ్ (41) టాప్-3లో ఉన్నారు. రూట్ 2021 ఆరంభం నుంచి ఇప్పటిదాకా 20 టెస్టు శతకాలు సాధించడం విశేషం. కెరీర్లో అతడు 12 సెంచరీలు భారత్‌పైనే సాధించాడు.

భారత్ తొలి ఇన్నింగ్స్: 358బీ ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్: క్రాలీ (సి) రాహుల్ (బి) జడేజా 84బీ డకెట్ (సి) జురెల్ (బి) కాంబోజ్ 94బీ పోప్ (సి) రాహుల్ (బి) సుందర్ 71బీ రూట్ (స్టంప్డ్) జురెల్ (బి) జడేజా 150బీ బ్రూక్ (స్టంప్డ్) జురెల్ (బి) సుందర్ 3బీ స్టోక్స్ బ్యాటింగ్ 77బీ స్మిత్ (సి) జురెల్ (బి) బుమ్రా 9బీ డాసన్ బ్యాటింగ్ 21బీ వోక్స్ (బి) సిరాజ్ 4బీ ఎక్స్‌ట్రాలు 31బీ మొత్తం: (135 ఓవర్లలో 7 వికెట్లకు) 544బీ వికెట్ల పతనం: 1-166, 2-197, 3-341, 4-349, 5-499, 6-515, 7-528బీ బౌలింగ్: బుమ్రా 28-5-95-1బీ కాంబోజ్ 18-1-89-1బీ సిరాజ్ 26-4-113-1బీ శార్దూల్ 11-0-55-0బీ జడేజా 33-0-117-2బీ సుందర్ 19-4-57-2

# బుమ్రా 'పేస్' పతనం.. అలా ఒకేఒక్క బంతా?



ఇంటర్నెట్ డెస్క్: జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌కు వచ్చాడంటే ప్రత్యర్థి బ్యాటర్లకు హడల్. ఎప్పుడు ఎలాంటి పేస్‌తో ఎంత వైవిధ్యంగా బాల్‌ను సంధిస్తాడో అని చాలా జాగ్రత్తగా ఆడేందుకు ప్రయత్నిస్తారు. బౌలింగ్‌కు సహకరించే పిచ్ అయితే బుమ్రాను అడ్డుకోవడం మహా కష్టం. పేస్‌కు అనుకూలంగా లేకపోయినా సరే తన నైపుణ్యంతో వికెట్లు తీయడం బుమ్రా (%ఙుంజూతీఙ దీబఎతీఋష్ట్ర%) స్పెషాలిటీ. కానీ, ఇంగ్లాండ్‌తో మాంచెస్టర్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్టులో మాత్రం బుమ్రా ప్రభావం పెద్దగా లేదు. ఒక్క వికెట్ తీసినప్పటికీ మొత్తం 28 ఓవర్లు వేసిన బుమ్రా 95 పరుగులు ఇచ్చాడు. అందులో ఐదు మెయిడిన్ ఓవర్లు ఉన్నాయి. నిలకడగా 140 కి.మీ.లకు పైగా వేగంతో బంతిని విసిరే అతడి నుంచి ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో మాత్రం అలాంటి ప్రదర్శన రాలేదు. ఇప్పటివరకూ ఏ టెస్టులోనూ ఇలాంటి పేస్ పతనం బుమ్రా బౌలింగ్‌లో చూడలేదు. తొలి ఇన్నింగ్స్‌లో ఇప్పటివరకు మొత్తం 173 బంతులు (నో బాల్స్‌తో కలుపుకొని) విసిరిన బుమ్రా ఒక్కసారి మాత్రమే 140o కి.మీ. వేయడం గమనార్హం. అంటే కేవలం 0.57 శాతం. అతడు ఆడిన గత రెండు టెస్టులతో పోలిస్తే చాలా తక్కువ. హెడింగ్లేలో 266 బంతుల్లో 106 (39.84 శాతం), లార్డ్స్‌లో 257 బంతుల్లో 69 (26.84శాతం) బాల్స్‌ను 140o కి.మీ. వేగంతో విసిరాడు.

### ఇక పోరాటం.. డ్రా కోసమే

మాంచెస్టర్‌లో బుమ్రా ఇలా ఎందుకు తక్కువ వేగంతో బౌలింగ్ చేశాడనేది అభిమానులకు డౌట్. దానికీ కారణం ఉంది. మూడోరోజు లంచ్ బ్రేక్ తర్వాత చీలమండ గాయంతో ఇబ్బందిపడ్డాడు. కేవలం ఒక్క ఓవర్ మాత్రమే విసిరిన అతడు డగౌట్‌కు వెళ్లిపోయాడు. ఆ తర్వాత వచ్చినప్పటికీ ఐసీసీ నిబంధనల ప్రకారం.. ఎంతసేపు మైదానానికి దూరంగా ఉంటారో అన్ని ఓవర్ల తర్వాతే బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. మళ్లీ టీ బ్రేక్ తర్వాత మొదటి ఓవర్‌నే వేశాడు. అయినా గాయం తాలూకా నొప్పితో బాధపడినట్లు అనిపించాడు. రెండోరోజు ఆటలో ఇంగ్లాండ్ 46 ఓవర్లు ఆడగా.. బుమ్రా 13 ఓవర్లు విసిరాడు. మూడో రోజు మొత్తం 79 ఓవర్ల ఆట జరగగా.. అందులో బుమ్రా 15 ఓవర్ల బౌలింగ్ వేశాడు.

మరోవైపు నిలకడగా 140o కి.మీ. వేగంతో బంతులేసిన సిరాజ్ కూడా మడమ పట్టేయడంతో కాసేపు డగౌట్‌కు వెళ్లిపోయాడు. ఇప్పటికే గాయాల బెడదతో ఇబ్బందిపడుతోన్న టీమ్ఇండియాకు.. బుమ్రా, సిరాజ్ గైర్హాజరైతే మరింత నష్టం తప్పదు. నాలుగో టెస్టులో ఇప్పటికే ఇంగ్లాండ్ 180o పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇంకా రెండు రోజుల ఆట మిగిలేఉంది. ఇవాళ నాలుగోరోజు తొలి సెషన్‌లో బుమ్రా, సిరాజ్ ఏదైనా మాయ చేసి ఇంగ్లాండ్‌ను త్వరగా ఆలౌట్ చేయాల్సిందే. లేకపోతే టెస్టులో విజయం సాధించడం భారత్‌కు చాలా కష్టంగా మారుతుంది.

# అమెరికన్ల చేతిలో మన ఫోన్లు.. చైనా ఆధిపత్యానికి గండి!



స్మార్ట్‌ఫోన్ల తయారీలో భారత్ దూసుకెళుతోంది. పీఎల్ఐ స్కీమ్ కారణంగా దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరింది. అగ్రరాజ్యం అమెరికాలోనూ నేడు మేడిన్ ఇండియా ఫోన్లు పెద్దఎత్తున దర్శనమిస్తున్నాయి. ఈ ఏడాది తొలి ఐదు నెలల కాలానికి ఆ దేశ స్మార్ట్‌ఫోన్ల దిగుమతుల్లో మన వాటా 36 శాతానికి చేరింది. అంటే ప్రతి ముగ్గురిలో ఒకరి వద్ద దేశీయంగా తయారైన ఫోన్లు ఉంటున్నాయన్నమాట. గతేడాది ఈ వాటా 11 శాతంగా ఉంది. అదే సమయంలో 82 శాతంగా ఉన్న చైనా మార్కెట్ వాటా 49 శాతానికి తగ్గింది. ఆ మేర డ్రాగన్ ఆధిపత్యానికి గండి పడింది. అమెరికా ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది జనవరి- మే నెల మధ్య కాలంలో 21.3 మిలియన్ యూనిట్ల స్మార్ట్‌ఫోన్లను భారత్ అమెరికాకు ఎగుమతి చేసింది. 9.35 బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్లను అగ్రరాజ్యానికి భారత్ ఎగుమతి చేసింది. మన దేశం నుంచి ఎగుమతి చేసిన వస్తువుల్లో విలువ పరంగా స్మార్ట్‌ఫోన్లదే అగ్రస్థానం కావడం విశేషం. చైనాకు చెక్: అమెరికాకు ఇప్పటికీ అత్యధికంగా స్మార్ట్‌ఫోన్లను ఎగుమతి చేస్తున్నది చైనానే అయినప్పటికీ.. ఆ దేశ దిగుమతులు క్రమంగా క్షీణిస్తున్నాయి.

ఈ ఏడాది జనవరి- మే మధ్య 29.4 మిలియన్ యూనిట్లను ఆ దేశం అమెరికాకు ఎగుమతి చేసింది. గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్య 27 శాతం తగ్గడం గమనార్హం. మొత్తంగా 10 బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్లను ఎగుమతి చేసింది. ప్రస్తుతం చైనా 49 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉండగా.. భారత్ 36 శాతం వాటాతో రెండో స్థానంలో ఉంది. వియత్నాం 14 శాతం మార్కెట్ వాటాతో మూడో స్థానంలో నిలిచింది. అమెరికాకు ఎగుమతి అవుతున్న స్మార్ట్‌ఫోన్లలో అత్యధికం యాపిల్‌వే. 2020 వరకు స్మార్ట్‌ఫోన్ల ఉత్పత్తి విషయంలో చైనా పైనే అధికంగా ఆధారపడిన యాపిల్.. ఆ తర్వాత తన పంథాను మార్చుకుంది. భారత్ తయారీని ప్రారంభించింది. ముఖ్యంగా ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల పథకం గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. తొలుత కేవలం పాత మోడళ్లు మాత్రమే ఉత్పత్తి చేసే యాపిల్.. ఇప్పుడు ప్రో మోడళ్ల తయారీనీ దేశంలోనే చేపడుతోంది. ట్రంప్ వద్దన్నా: భారత్‌లో యాపిల్ ఫోన్ల తయారీని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తప్పుబడుతున్నారు. ఐఫోన్లను అమెరికాలోనే తయారుచేయాలని, లేదంటే 25 శాతం సుంకం విధిస్తానని అప్పట్లో యాపిల్ సీఈఓ టిమ్ కుక్‌ను ట్రంప్ ఓవిధంగా బెదిరించారు. అయినప్పటికీ.. యాపిల్ మాత్రం దేశీయంగా తయారీకే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఫాక్స్‌కాన్ ఇప్పటికే దేశీయంగా ఐఫోన్లను తయారు చేస్తుండగా.. తమిళనాడులో ప్లాంట్ ఏర్పాటుకు మరో 1.49 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టనున్నట్లు ఫాక్స్‌కాన్ లండన్ స్టాక్ ఎక్స్ఛేంజీకి ఈ ఏడాది మేలో తెలియజేసింది. తన కాంట్రాక్ట్ మానుఫ్యాక్చరర్ల ద్వారా ఇండియాలో తయారీకే యాపిల్ ఇప్పటికీ జైకొడుతోంది.




# బ్యాలెన్స్ చెక్, ఆటో పేలో మార్పులు




డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో కీలకమైన యూపీఐకి సంబంధించి పలు మార్పులు రాబోతున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆగస్టు 1 నుంచి కొత్త రూల్స్ తీసుకొస్తోంది. యూపీఐ వ్యవస్థపై ఒత్తిడిని తగ్గించడంలో భాగంగా బ్యాలెన్స్ చెక్, ఆటో పేమెంట్‌కు సంబంధించిన కొన్ని నిబంధనలు మారనున్నాయి. ఇంతకీ ఏమిటా మార్పులు? యూజర్లపై పడే ప్రభావమెంత?

### బ్యాలెన్స్ తనిఖీపై పరిమితి

ఒకప్పుడు బ్యాంకు ఖాతాలో ఎంత నగదు ఉందో తెలుసుకోవడం చాలా కష్టంగా ఉండేది. యూపీఐ అందుబాటులోకి వచ్చాక ఫోన్‌పే, పేటీఎం, గూగుల్‌పే వంటి యాప్స్ సాయంతో ఒక్క క్షణంలో తెలుసుకునే వీలు ఏర్పడింది. బ్యాంకు శాఖ/ఏటీఎం కేంద్రానికి వెళ్లే అవసరం తప్పింది. ఇలా చెక్ చేసుకునే విషయంలో ఇప్పటివరకు ఎలాంటి పరిమితీ లేదు. ఇకపై రోజులో 50 సార్లు మాత్రమే బ్యాలెన్స్ తనిఖీ చేసుకునేందుకు అనుమతిస్తారు. అలాగే, ఒక మొబైల్ నంబర్‌పై ఎన్ని బ్యాంకు ఖాతాలు లింక్ అయ్యాయో 25 సార్లకు మించి చూసుకోలేరు. నెట్‌వర్క్‌పై భారం తగ్గించడం ద్వారా.. వినియోగదారులకు మరింత మెరుగైన, అంతరాయం లేని సేవలు అందించడమే లక్ష్యంగా బ్యాంకులు, యూపీఐ సేవల సంస్థలకు ఎన్‌పీసీఐ ఈ ఆదేశాలు జారీ చేసింది.

### రద్దీ లేనప్పుడే ఆటోపేమెంట్

ఆటో పేమెంట్ లావాదేవీల విషయంలోనూ ఎన్‌పీసీఐ నిబంధనల్లో మార్పులు చేసింది. సబ్‌స్క్రిప్షన్లు, యుటిలిటీ బిల్లులు, ఈఎంఐలు వంటి ఆటోపేమెంట్‌లను రద్దీ లేని సమయంలో మాత్రమే నిర్వహించాలి. ఆటోపేమెంట్ రిక్వెస్ట్ పెట్టే సంస్థలు రద్దీ లేని సమయంలోనే యూపీఐ కలెక్షన్ రిక్వెస్ట్‌ను షెడ్యూల్ చేయాలి. యూజర్లు చేసే చెల్లింపులకు ఈ నిబంధన వర్తించదు.

యూజర్‌పై ప్రభావం ఉంటుందా?

యూపీఐ ద్వారా నెలకు దాదాపు రూ.1800 కోట్లకు పైగా లావాదేవీలు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్- మే నెలల్లో పలుమార్లు యూపీఐ సేవలకు అంతరాయం ఏర్పడింది. అనవసర ఏపీఐ (అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేసెస్ కాల్స్) వల్ల ఈ పరిస్థితి నెలకొందని ఎన్‌పీసీఐ గుర్తించింది. అంటే పదేపదే బ్యాలెన్స్ తనిఖీ చేయడం, పేమెంట్ స్టేటస్ చెక్ చేయడం వంటివి ఇందుకు కారణమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆగస్టు 1 నుంచి తాజా మార్పులకు శ్రీకారం చుట్టింది. వీటివల్ల సాధారణ వినియోగదారులపై పెద్దగా ప్రభావం ఉండదు. ఎందుకంటే రోజులో ఎక్కువసార్లు ఎవరూ బ్యాలెన్స్ తనిఖీ చేపట్టరు. ఒకవేళ ఆ పరిమితికి మించి చేసినప్పుడే అంతరాయాన్ని గుర్తిస్తారు. పేటీఎం, ఫోన్‌పే, గూగుల్ పే వాడేవారందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

ఆదివారం - 27 - జూలై- 2025




# హరిహర డే 1 వసూళ్లలో పవన్ మార్క్..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లుతో థియేటర్లకు మళ్లీ కల వచ్చింది. ఆయన లీడ్ రోల్ లో నటించిన ఈ సినిమా జూలై 24 న గ్రాండ్ గా రిలీజైంది. అభిమానుల కోసం విడుదలకు ముందురోజు రాత్రి పెయిడ్ ప్రీమియర్స్ కూడా పడ్డాయి. పవన్ కళ్యాణ్ సినిమా దాదాపు మూడేళ్ల తర్వాత రావడంతో ఫ్యాన్స్ పండగలా సెలబ్రేట్ చేసుకున్నారు. సినిమాకు ముందు ఆయనే స్వయంగా ప్రమోషన్స్ చేయడం, వరుస ఇంటర్వ్యూలు ఇవ్వడంతో ఒక్కసారిగా బజ్ పెరిగింది. అడ్వాన్స్ బుకింగ్స్ లోనూ జోరు కనిపించింది. ప్రీమియర్, ఓపెనింగ్ డే థియేటర్లు ఫుల్ ఆక్యుపెన్సీతో రన్ అయ్యాయి. ఇక ప్రీమియర్ షోలు, డే 1 కలిపి ఓపెనింగ్ కలెక్షన్ల లెక్కలు బయటకు వచ్చాయి. తొలి రోజు వసూళ్లలో పవన్ కళ్యాణ్ ట్రేడ్ మార్క్ కనిపించింది. ఫస్ట్ డే హరిహర మంచి వసూళ్లనే అందుకుంది. దీంతో ఆయన కెరీర్ లోనే హైయ్యెస్ట్ ఓపెనింగ్స్ సాధించిన మూవీగా హరిహర వీరమల్లు నిలిచింది. ఈ సినిమా వరల్డ్ వైడ్ గా మొత్తం రూ.70 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. దీంతో ఈ ఏడాది భారత్ లోనే అత్యధిక ఓపెనింగ్ గ్రాస్ వసూల్ చేసిన రెండో సినిమాగా నిలిచింది. మరి ఈ లిస్ట్ లో టాప్ లో ఏ సినిమా ఉంది. అలాగే టాప్ 10 జాబితాలో ఉన్న సినిమాలేంటో చూద్దాం.

2025లో డే 1 అత్యధిక గ్రాస్ కలెక్షన్లు వసూల్ చేసిన భారతీయ సినిమాలు గేమ్ ఛేంజర్ - రూ. 92.25 కోట్లు హరిహర వీరమల్లు - రూ. 70 కోట్లు ఎంపురాన్- రూ. 67.35 కోట్లు దాకు మహారాజ్- రూ. 51.85 కోట్లు గుడ్ బ్యాడ్ అగ్లీ- రూ. 51.50 కోట్లు ఛావా- 47.55 రూ. కోట్లు విదాముయార్చి- రూ. 48.45 కోట్లు సికిందర్- రూ. 41.60 కోట్లు హిట్ 3- రూ. 40.80 కోట్లు సంక్రాంతికి వస్తున్నాం- రూ. 40.05 కోట్లు కాగా, టాప్ 10లో ఐదు తెలుగు సినిమాలే ఉండడం విశేషం.




పీరియాడికల్ డ్రామాగా క్రిష్ జాగర్లమూడి సినిమా ప్రారంభించారు. ఆ తర్వాత పలు కారణాల వల్ల ఆయన ప్రాజెక్ట్ నుంచి తప్పుకోగా జ్యోతి కృష్ణ తెరకెక్కించారు. నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించారు. ఎమ్ ఎమ్ కీరవాణి మ్యూజిక్ అందించగా, ఏ ఎం రత్నం నిర్మించారు

# బన్నీ అట్లీ రూ.800కోట్లు.. ఎవరెవరికి ఎంతిచ్చారు?



పుష్ప సినిమాలతో దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించిన అల్లు అర్జున్ తదుపరి ప్రాజెక్ట్ కోసం కోలీవుడ్ స్టార్ అట్లీతో జత కట్టిన విషయం తెలిసిందే. ఏఏ22ఏ6 ప్రాజెక్ట్ టైటిల్ తో ఇది తెరకెక్కనుంది. గత ఏప్రిల్ లో బన్నీ పుట్టినరోజును పురస్కరించుకొని సినిమా కన్ఫార్మ్ చేస్తూ వీడియో రిలీజ్ చేశారు. త్వరలోనే ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది. అయితే ఈ సినిమాను ఇంటర్నేషనల్ లెవెల్ లో తెరక్కిస్తున్నట్లు వీడియో చూస్తేనే తెలుస్తోంది. ఈ గ్లింప్స్ ప్రాజెక్టు అంచనాలు అమానంతం పెంచేసింది. దర్శకుడు అట్లీ ఈ సినిమాలో గ్రాఫిక్స్, వీఎఫ్ ఎక్స్పైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. అటు అట్లీకి కూడా మేకర్స్ ఖర్చు విషయంలో ఫ్రీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అందుకే ఈ చిత్రానికి అంతర్జాతీయ వీఎఫ్ ఎక్స్ కంపెనీలు పని చేస్తున్నాయి. వివిధ ఇంటర్నేషనల్ స్టూడియోలు ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగం కానున్నట్లు తెలుస్తోంది. అటు అల్లు అర్జున్ లుక్ కూడా మునుపెన్నడూ లేని విధంగా ఉండనుంది. యానిమేటెడ్ వెర్షన్ లో బన్నీ పాత్ర ఉండనుంది. ఈ పాత్ర డిజైన్ కూడా భారీ రేంజ్ లో ఉండనుంది.



సన్ పిక్చర్స్ బ్యానర్ సంస్థపై కళానిధి మారన్ భారీ బడ్జెట్ తో తెరకెక్కిస్తున్నారు. ప్రేక్షకులకు క్వాలిటీ ఔట్ పుట్ ఇచ్చేందుకు మేకర్స్ ప్రయత్నిస్తున్నారు. అందుకే ఈ సినిమాకు రూ.750-800 కోట్ల ఖర్చు అవుతున్నట్లు ఇండస్ట్రీలో ప్రచారం నడుస్తోంది. ఇందులో నటించేందుకు బన్నీ భారీ మొత్తంలోనే పారితోషికం అందుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆయన రూ.150- 160 కోట్ల రెమ్యూనరేషన్ తోపాటు రూ.22-25 కోట్లు అదనంగా పర్సెంటేజీ డీల్స్ తో తీసుకోనున్నట్లు ప్రచారంలో ఉంది. డైరెక్టర్ అట్లీ రూ.100 కోట్లు అందుకోనున్నాడట. ఇక వీఎఫ్ ఎక్స్, గ్రాఫిక్స్ కు రూ.240-250కోట్లు ఖర్చు చేయనున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఇందులో బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె మెయిన్ లీడ్ లో ఎంపిక కాగా, మృణాల్ ఠాకూల్ కీలక పాత్రకు ఎంపిక చేశారట. ఈ ఇద్దరితోపాటు రష్మిక మంధన్నా కూడా నటించనున్నట్లు ప్రచారం సాగుతోంది. అలాగే రూ.200 కోట్లు ప్రొడక్షన్ ఖర్చు, ఇతరత్ర ఖర్చులు రూ.100 కోట్లా దాకా కావొచ్చని అంచనా. అలా అన్ని ఖర్చులు కలుపుకుంటే మొత్తం రూ.750- 800 కోట్ల బడ్జెట్ అవుతుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది.

# కింగ్‌డమ్ సెన్సార్.. విడి పవర్‌ఫుల్ రీటర్న్‌కి రెడీ!




విజయ్ దేవరకొండ హీరోగా, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందిన భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ కింగ్‌డమ్ జూలై 31న థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే పోస్టర్స్, టీజర్, సాంగ్స్‌తో సినిమా మీద యూత్ లో భారీగా హైప్ క్రియేట్ అయ్యింది. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఫుల్ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ మూవీ ట్రైలర్ కూడా త్వరలో విడుదల కాబోతోంది. సినిమాకు సంబంధించిన మరో ముఖ్యమైన అప్డేట్ బయటకు వచ్చింది. తాజా సమాచారం ప్రకారం, కింగ్‌డమ్ సినిమా సెన్సార్ పనులు పూర్తయ్యాయి. సెన్సార్ బోర్డు సినిమా చూసి యు/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. అంటే కుటుంబ సభ్యులతో కలిసి కూడా సినిమాను థియేటర్‌లో చూసేందుకు అవకాశం ఉంటుంది కానీ, ఇందులో కొన్ని యాక్షన్ సీన్స్, ఇన్‌టెన్స్ ఎలిమెంట్స్ ఉన్నాయని తెలుస్తోంది. యు/ఏ సర్టిఫికెట్ రావడం వల్ల సినిమాకు మాస్ ఆడియన్స్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ కూడా రాగలుగుతారు. యాక్షన్ ఎపిసోడ్స్ బోలెడంత ఉండే ఈ సినిమాకు మేకర్స్ నెమ్మదిగా ప్రమోషన్స్ పెంచుతున్నారు. సినిమా కోసం విజయ్ దేవరకొండ తన లుక్ ను పూర్తిగా మార్చుకుని, మాస్ షేడ్స్ లో కనిపించబోతున్నాడు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం, కమర్షియల్ ఎలిమెంట్స్ సినిమాకే ప్రత్యేక హైలైట్. ఈ సినిమాలో విజయ్ మాస్ యాక్షన్ పర్ఫామెన్స్‌తో పాటు, అతని పవర్‌ఫుల్ డైలాగ్స్ ఫ్యాన్స్‌కి కొత్తగా కనిపించనున్నాయి. కథన పరంగా కూడా డిఫరెంట్ ట్రాక్ తో రావడంతో యూత్ లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, సాంగ్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకోవడంతో సినిమా మీద పాజిటివ్ బజ్ నెలకొంది. కథలో ట్విస్ట్‌లు, ఎమోషనల్ బ్యాలెన్స్‌తో పాటు స్టైలిష్ మేకింగ్ సినిమాను మరో లెవల్‌కు తీసుకెళ్లనున్నాయి. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి సినిమా కోసం ఎంత కష్టపడ్డారో మేకింగ్ విధానం చూస్తేనే అర్థమవుతోంది. మొత్తానికి, "కింగ్‌డమ్" సినిమాకు పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అయ్యాయి. జూలై 31న కింగ్‌డమ్ థియేటర్లలో విడుదల కానుండటంతో, ఈసారి విజయ్‌కు ఖచ్చితంగా బిగ్ హిట్ పడేలా కనిపిస్తోంది. సినిమా ఎలా ఉందో తెలియాలంటే మాత్రం మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# నా కాళ్లను నాకు వదిలేయండి



సినీ ఇండస్ట్రీలో సినిమా హిట్టైతే ఆ క్రెడిట్ హీరోకి, ఫ్లాపైతే ఆ క్రెడిట్ ను హీరోయిన్ పై వేసేయడం చాలా కామన్ గా చూస్తుంటాం. తాజాగా ఈ విషయంపై శృతి హాసన్ మాట్లాడారు. లోక నాయకుడు కమల్ హాసన్ కూతురిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శృతి హాసన్ చాలా తక్కువ టైమ్ లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని సక్సెస్‌ఫుల్ హీరోయిన్ గా పేరు సంపాదించుకున్నారు. ప్రస్తుతం శృతి హాసన్ నటించిన కూలీ సినిమా రిలీజ్ కు రెడీ అవుతుంది. సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శృతి ఆమె కెరీర్ తొలినాళ్లను గుర్తు చేసుకున్నారు. కెరీర్ స్టార్టింగ్ లో రెండు సినిమాలు వరుసగా చేయడం, ఆ రెండూ ఫ్లాపవడంతో తనను ఐరెన్ లెగ్ అన్నారని గుర్తు చేసుకున్నారు.

ఆ రెండు సినిమాల్లో హీరో ఒకరే అయినప్పటికీ ఐరెన్ లెగ్ అనే ముద్ర తనకు మాత్రమే వేశారని, ఆ చిన్న లాజిక్ ఎందుకు మర్చిపోతారో తనకు తెలీదని శృతి అన్నారు. అయితే ఆ రెండు సినిమాలూ ఫ్లాపైనా తనకు పవన్ కళ్యాణ్ సినిమా గబ్బర్ సింగ్ సినిమాలో నటించే ఛాన్స్ వచ్చిందని, ఆ సినిమా బ్లాక్ బస్టర్ అయిందని అప్పుడు మళ్లీ గోల్డెన్ లెగ్ అనడం మొదలుపెట్టారని శృతి చెప్పారు. సినిమా విజయం ఆధారంగా అలాంటివి డిసైడ్ చేయొద్దని, ఐరెన్ లెగ్, గోల్డెన్ లెగ్ అనొద్దని, తన కాళ్లను తనకు వదిలేయమని శృతి అన్నారు. తనకు ప్రశంసలూ, విమర్శలూ ఏవీ అవసరం లేదని శృతి ముక్కుసూటిగా చెప్పారు. తన ఫ్లాపులను పట్టించుకోకుండా తనకు గబ్బర్ సింగ్ లో అవకాశమిచ్చినందుకు డైరెక్టర్ హరీష్ శంకర్ కు, హీరో పవన్ కళ్యాణ్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గబ్బర్ సింగ్ హిట్ తర్వాత తన కెరీర్ మారిపోయిందని శృతి తెలిపారు.

# కార్తి ఖైదీ 2.. టార్గెట్ ఫిక్స్..!




కోలీవుడ్ స్టార్ కార్తి ప్రస్తుతం సర్దార్ 2 పూర్తి చేసే పనుల్లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాను ఈ ఇయర్ దీపావళికి రిలీజ్ చేసే ప్లాన్ ఉంది. ఈ సినిమా తర్వాత లోకేష్ కనకరాజ్ తో ఖైదీ 2 ప్లాన్ చేస్తున్నాడు కార్తి. ఖైదీ సినిమాతోనే లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ మొదలైంది. ఈ సినిమా లో కార్తి రోల్.. అతని యాటిట్యూడ్.. అన్నీ కూడా లోకేష్ డైరెక్షన్ రేంజ్ ఏంటన్నది చూపించాయి. ఇక నెక్స్ట్ విక్రం, లియో త్వరలో కూలీ ఇలా లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగం అవుతున్నాయి. ఐతే ఖైదీ లో సూర్య రోలెక్స్ రోల్ ఉంటుందన్న టాక్ వినిపిస్తుంది. విక్రం సినిమా లో చివర్లో సూర్య రోలెక్స్ రోల్ అదరగొట్టాడు. సినిమా మొత్తం ఒక లెక్క చివర రోలెక్స్ రోల్ వచ్చి చేసిన హంగామా ఒక లెక్క అనిపించింది. కార్తి ఖైదీ 2 లో ఢిల్లీతో పాటు రోలెక్స్ పాత్ర కూడా ఉంటే మాత్రం సినిమా రేంజ్ వేరే లెవెల్ అని చెప్పొచ్చు. కార్తి ఖైదీ 2 కోసం రఫ్ లుక్ తో కనిపిస్తాడట. ఆగష్టులో కూలీ సినిమా రిలీజ్ అవ్వడమే ఆలస్యం. లోకేష్ ఖైదీ 2 ని సెట్స్ మీదకు తీసుకెళ్తాడని తెలుస్తుంది. ఖైదీ 2 ని పర్ఫెక్ట్ ప్లానింగ్ తో అంతా సెటప్ చేస్తున్నారట. సినిమాలో కార్తి క్యారెక్టరైజేషన్ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుందని టాక్. ఖైదీ 2 కథ కూడా బాగా వచ్చిందని తెలుస్తుంది. ఐతే అక్టోబర్ లో సెట్స్ మీదకు వెళ్లబోతున్న ఖైదీ 2ని నెక్స్ట్ ఇయర్ అంటే 2026 సెకండ్ హాఫ్ మళ్లీ దసరా, దీపావళికి రిలీజ్ చేసేలా ప్లానింగ్ ఉందట. తప్పకుండా ఖైదీ 2కి సౌత్ అంతటా సూపర్ బజ్ ఏర్పడుతుందని చెప్పొచ్చు. ఖైదీ 2 లో ఇంకా సర్ ప్రైజింగ్ రోల్స్ కూడా లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ క్రేజ్ ని మరింత పెంచే ప్రయత్నం చేస్తాయని అంటున్నారు. కార్తి మాత్రం ఎప్పుడెప్పుడు ఖైదీ 2 సెట్స్ లో జాయిన్ అవ్వాలా అన్న ఆసక్తితో ఉన్నాడు. కార్తి ఖైదీ 2 తప్పకుండా అంచనాలకు తగినట్టుగానే ఉండే ఛాన్స్ కనిపిస్తుంది. కార్తి సర్దార్ 2, వా వాతియా, మార్షల్ సినిమాలు లైన్ లో ఉన్నాయి. వీటితో పాటు తెలుగులో హిట్ 4 కి కూడా సైన్ చేశాడని తెలుస్తుంది. ఐతే వీటిలో ఖైదీ 2 మీద మాత్రం భారీ హైప్ ఉందని తెలిసిందే.



# మిరాయ్ వన్ మోర్ 'వైబ్'

హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా సూపర్ హిట్ అందుకున్న తేజ సజ్జ మరోసారి సూపర్ హీరోగా 'మిరాయ్'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ ఫాంటసీ యాక్షన్ డ్రామా సినిమా ఇప్పటికే టీజర్‌తో ప్రేక్షకుల్లో భారీ అంచనాలను క్రియేట్ చేసింది. తాజాగా, సినిమా నుంచి విడుదలైన తొలి సింగిల్ 'వైబ్ ఉంది' సాంగ్ ఇప్పుడే యూత్‌ను అలరిస్తోంది. ఈ 'వైబ్ ఉంది' సాంగ్‌కు గౌర హరి సంగీతమందించారు. కృష్ణకాంత్ రచించిన ఈ పాటను ప్రముఖ సింగర్ అర్మాన్ మాలిక్ ఆలపించారు. ఫ్లూట్ మ్యూజిక్‌తో ప్రారంభమయ్యే ఈ పాట, మొదట విన్నపుడే నచ్చేలా, అందరినీ ఆకట్టుకునేలా ఉంది. రీథమ్‌లో, మాస్ బీట్‌లో హై ఎనర్జీతో దూసుకెళ్లే ఈ సాంగ్‌ను చాలా స్టైలిష్‌గా తీర్చిదిద్దారు. ప్రొడక్షన్ వాల్యూస్, సెట్ డిజైన్ చూస్తే హై రేంజ్‌లో ఉన్నట్లు భావన కలుగుతుంది. తేజ సజ్జ ఈ పాటలో ఒక కొత్త స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నారు. పోనీటెయిల్ హెయిర్, కూల్ మాస్ అవుట్‌ఫిట్‌లో యూత్‌ని మెస్మరైజ్ చేస్తున్నారు. తన డ్యాన్స్ మూమెంట్స్ కూడా బాగా క్లిక్కయ్యాయి. చివర్లో వచ్చిన మాస్




అవుట్‌ఫిట్‌లో తేజ స్టెప్పులు థియేటర్స్‌లో హై వోల్టేజ్ వైబ్ తీసుకు వచ్చేలా ఉన్నాయి. యూత్ అందరూ ఈ లుక్‌పై సోషల్ మీడియాలో పొగడ్తలు కురిపిస్తున్నారు. తేజ సజ్జ స్క్రీన్ ప్రెజెన్స్‌కి ఇప్పుడు ఫుల్ మార్క్స్ వస్తున్నాయి.పాటలో హీరోయిన్ రితికా నాయక్ గ్లామర్ అదనపు హైలైట్. ఆమె స్టైలిష్ లుక్స్, తేజతో కెమిస్ట్రీ సంగీత ప్రియులకు మరింత ఆనందాన్ని అందించాయి. ఈ జంట స్క్రీన్‌పై చాలా ఫ్రెష్‌గా కనిపిస్తోంది. విజువల్స్‌కి స్పెషల్ ఎఫెక్ట్స్, కలర్స్ యాడ్ కావడంతో పాట మ్యూజికల్ గా కాకుండా, విజువల్‌గా కూడా హిట్ అనిపించేలా ఉంది. మిరాయ్‌లో మానోజ్ మంచు విలన్ పాత్ర పోషిస్తున్నారు. శ్రీయ శరణ్, జయరామ్, జగపతి బాబు ఇతర ముఖ్యమైన పాత్రల్లో కనిపించనున్నారు. సెప్టెంబర్ 5న మిరాయ్ ఎనిమిది భాషల్లో విడుదల కాబోతుండటంతో, ఈ పాటతో సినిమా మీద అంచనాలు రెట్టింపు అయ్యాయి. సినిమా వీఎఫ్ఎక్స్, ఫాంటసీ యాక్షన్ సీక్వెన్సెస్ చూసి టీజర్ తోనే అందరూ ఆశ్చర్యపోయారు. ఈ పాట విడుదలతో మిరాయ్ సినిమాకి పాజిటివ్ బజ్ ఇంకో మెట్టు ఎక్కింది. థియేటర్లలో ఈ పాట వస్తే పక్కా జోష్ ఫీల్ కలిగించనుంది. ఇక టీజర్, పాటతో ప్రమోషన్లు ఊపందుకోవడంతో, సెప్టెంబర్ 5న థియేటర్లలో మిరాయ్ ఎంత వసూళ్లు రాబడుతుందో చూడాలి.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy st.Telangana tate and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499